# ఈనాడు

కరీంనగర్ 23-8-2019 శుక్రవారం సిటీ సంపుటి 46 సంచిక 14

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi






Presenting the all-new Kia Seltos. It's an incredible blend of aggressive looks and opulent interiors, category-first technology and class-leading features. With good looks and great attitude, the Kia Seltos is inspired by the badass in you.



**1.4 Turbo GDi with 7 DCT** — **First-in-segment** Smartstream 1.4 Turbo GDi engine with 7 DCT for a power packed performance.

**Smart Head-up Display** — **First-in-segment** Smart 20.32 cm (8.0") Head-up Display makes driving safer.

**HD Touchscreen Navigation** — **Best-in-segment** 26.03 cm (10.25") HD Touchscreen Navigation reduces distraction while driving.

**BOSE Premium Sound System** — **Best-in-segment** BOSE Premium Sound System with 8-speakers will be a treat to your ears.

**Smart Pure Air Purifier** — **First-in-world** Smart Pure Air Purifier with UVO Controls cleans the air inside the vehicle.

**UVO Connect** — **Best-in-segment** Remote start and voice recognition with 37 smart connectivity features.

## Close to you, no matter where you are

Kia presents a nation-wide network of dealerships and service centres to ensure ready spare parts and service availability.

**160** City Coverage **265** Consumer Touchpoints **206** Sales Points **192** Service Points

INNOCEAN-103/19

KIA | Service Promise to Care
Connected • Adaptive • Responsive • Engage

Nationwide Kia Care network with easy availability of Genuine Spare Parts | 3 Years Warranty for Unlimited Kms & up to 5th Year optional Extended Warranty* | 3 Years 24/7 Roadside Assistance | Kia Link service support app & IoT based workshops for digital experience | Scratch Care program for one time free repair* | My Convenience, the most unique customised maintenance program*

**For more information contact - 1800 108 5000**

Visit www.kia.com/in | Book Kia Seltos | @KiaMotorsIN @KiaMotorsIN Kia Motors India @KiaMotorsIN

*T&C Apply. #Ex-showroom all India (except Kerala). Visit your nearest Kia dealership for more details. The product shown is for representation purpose only, actual features, colours and specifications as shown may not be part of standard fitment and may vary. Segment is defined as Mid SUV whose length lies between 4260-4390mm and width between 1775-1825mm. Kia Motors India Pvt. Ltd. reserves the right to make any changes with respect to the trims, colors, specifications and other details of any model as mentioned or to discontinue any model without prior notice. Kia urges you to follow traffic rules, these are meant to keep you safe on roads.

KIA
The Power to Surprise

**FOR INFORMATION CONTACT: HYDERABAD: CAR KIA,** JUBILEE HILLS, PH: 7997720333, **AUTOMOTIVE,** KONDAPUR, PH: 6309908117, **AUTOMOTIVE,** LB NAGAR, NAGOLE, PH: 6309908118, **VIHAAN AUTO,** SECUNDERABAD, PH: 9738312345, **VIHAAN AUTO,** KUKATPALLY, PH: 9394812345

**OPENING SHORTLY AT KHAMMAM, NALGONDA**



సిద్దిపేటలో రూపుదిద్దుకుంటున్న మట్టి గణపతి విగ్రహం

# ఏకదంతుడు.. ఊరికి ఒక్కడు!

**అదీ మట్టి గణనాథుడికే పూజలు చేస్తామని**

**సిద్దిపేట జిల్లాలో పలు గ్రామాల తీర్మానాలు**

కొన్నేళ్ల కిందట గ్రామాల్లో ఒక వినాయక విగ్రహాన్ని మాత్రమే ప్రతిష్ఠించే వారు. అక్కడే గ్రామస్థులంతా ఐక్యంగా ఉండి పండగను నిర్వహించే వారు. క్రమంగా వీధికొక గణపతి మండపం ఏర్పాటు చేసి ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన విగ్రహాలను ప్రతిష్ఠించడం ఆరంభమైంది. ఆ మండపాల్లో ఏర్పాటు చేసే మైకులతో ధ్వని కాలుష్యం ఏర్పడింది. నిమజ్జనం తర్వాత నీటి వనరులను పరిశీలిస్తే చెత్తాచెదారంతో నిండిపోయి రసాయనాల కారణంగా నీళ్ల రంగు మారడం సర్వసాధారణ అంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ సారి మార్పు చూపుతామని సిద్దిపేట జిల్లాల్లోని కొన్ని గ్రామాల వాసులు ముందుకొచ్చారు. పర్యావరణహితమే కాకుండా ఉమ్మడితత్వానికి నిదర్శనంగా పండగను నిర్వహించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు తీర్మానాలూ చేస్తున్నారు. ఈ ఒరవడి సిద్దిపేట నియోజకవర్గంలోని మిట్టపల్లి గ్రామంలో ఆరంభమవగా గురువారం నాటికి సిద్దిపేట జిల్లాలో 9 గ్రామాలకు చేరుకుంది. గ్రామంలో మట్టితో చేసిన వినాయకుడిని, అది కూడా ఒకే చోట ప్రతిష్ఠిస్తామని తీర్మానం చేస్తున్నారు.

**-ఈనాడు, సిద్దిపేట**



# చెరువు నిండింది... అభిమానం పొంగింది..!

పదిహేనేళ్లుగా నీటిజాడలేని చెరువు ఒక్కసారిగా జలకళ సంతరించుకోవడం ఆ ఊరివారిని పరవశింపజేసింది. తమ ఆనందాన్ని వారు వినూత్నంగా ప్రదర్శించడమే కాకుండా ఆ నీరు రావడానికి కారకుడైన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అభిమానాన్ని ఘనంగా చాటుకున్నారు. వరద కాల్వకు ఏర్పాటు చేసిన తూముల నుంచి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామంలోని కొచ్చెరువులోకి ఈ నెల 16న కాళేశ్వరం నీటిని విడుదల చేశారు. దిగువనున్న గొలుసుకట్టు చెరువుల్లోకి నీటి ప్రవాహం సాఫీగా వెళ్లేలా చూసేందుకు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, తెరాస నాయకులు చెరువుగట్టుపై వరుసగా ముఖ్యమంత్రి కేసీఆర్ కటౌట్లను ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**-న్యూస్‌టుడే, కొత్తపల్లి**

# భూ వ్యవహారాలన్నీ ఆన్‌లైన్‌లోనే

- **రెవెన్యూ పునర్‌వ్యవస్థీకరణతో అనేక మార్పులు**
- **భవిష్యత్తు అవసరాల ప్రాతిపదికన విధానాలు**
- **ముసాయిదా రూపకల్పనకు సిద్ధమవుతున్న రెవెన్యూశాఖ**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టానికి శ్రీకారం చుట్టేందుకు సమాయత్తమవుతున్న ప్రభుత్వం అదే తడవుగా భూ సంబంధిత వ్యవహారాలన్నీ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే పూర్తయ్యే విధానాలు తీసుకురావాలని నిర్ణయించింది. రెండేళ్ల క్రితమే రెవెన్యూ శాఖలో ప్రభుత్వం సంస్కరణలు ప్రారంభించింది. దిద్దుబాట్లు, పెన్ను గీతలు పడని తీరులో పూర్తిస్థాయిలో డిజిటల్ పాసుపుస్తకాలను ప్రవేశపెట్టింది. భూముల రిజిస్ట్రేషన్లు, భూ యాజమాన్య హక్కు బదిలీ (మ్యుటేషన్లు) ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా పూర్తయ్యేలా చర్యలు ప్రారంభించింది. రెవెన్యూశాఖ ద్వారా ప్రజలకు అందే ఏ సేవ అయినా పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే అందించేలా ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది.

### రిజిస్ట్రేషన్ సమయంలోనే వివరాలు

రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ విధానాన్ని సమూలంగా మార్చనున్నారు. రాష్ట్రంలో 443 తహసీల్దారు కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ల సేవలు ప్రారంభించేందుకు ప్రభుత్వం గతేడాదే నిర్ణయించింది. కొన్ని కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇక ముందు రిజిస్ట్రేషన్ సమయంలోనే భూమికి సంబంధించిన డిజిటల్ పటాన్ని (సర్వే) సమర్పించేలా విధానాలు తీసుకురానున్నారు. భూమికి సంబంధించిన పాసు పుస్తకంతో పాటు సర్వే నంబర్లు, నక్షను చూపే డిజిటల్ పటం సమర్పిస్తే వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా సాంకేతికతను అభివృద్ధి చేయనున్నారు. డిజిటల్ పటం ఆధారంగానే క్షేత్రస్థాయిలో భూమి సరిహద్దులను బేరీజు వేసుకుని వెంటనే తహసీల్దారు లేదా ఆర్డీవో మ్యుటేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటారు. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన జియో ట్యాగింగ్ విధానాన్ని భూ సర్వేకు జోడించాలని భావిస్తున్నారు. భవిష్యత్తులో భూముల వివరాలు, హద్దులు ఇష్టారీతిన మార్చడానికి అవకాశం లేకుండా చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమని సీనియర్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### పాసుపుస్తకాల జారీలో వేగం

భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం (ఎల్ఆర్‌యూపీ) అనంతరం ప్రభుత్వం గతేడాది కొత్త పాసుపుస్తకాల జారీని ప్రారంభించింది. మొత్తం 72 లక్షల వ్యవసాయ ఖాతాల్లో 61.13 లక్షల ఖాతాలకు సంబంధించి పుస్తకాలు జారీ చేసేందుకు నిర్ణయించగా ఇప్పటి వరకు 58 లక్షల పుస్తకాలను పంపిణీ చేశారు. వివాదాస్పద భూముల జాబితాలో ఉన్న ఖాతాలను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని తాజాగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం జిల్లాల యంత్రాంగానికి సూచించింది. కొత్త రెవెన్యూ చట్టం అమలులోకి వచ్చే నాటికి ఆన్‌లైన్‌లో భూ దస్త్రాల సమాచారం స్పష్టంగా, సమగ్రంగా అందుబాటులో ఉంచాలని భావిస్తున్నారు. కొత్త రెవెన్యూ చట్టంపై కలెక్టర్లతో ప్రభుత్వం రెండు రోజుల పాటు కార్యశాలను నిర్వహించి అభిప్రాయాలను సేకరించింది. వారు ఇచ్చిన సూచనలను క్రోడీకరించి వాటి ఆధారంగా రెండు మూడు రోజుల్లో విధివిధానాల రూపకల్పన ప్రక్రియను ప్రారంభించనున్నట్లు సమాచారం.



జనగామ జిల్లా చిన్నమడూరులో మొక్కనాటి మట్టి పోస్తున్న మంత్రి దయాకర్‌రావు

## మొక్కలు నాటితేనే రేషన్

**ఇంటి ముందు విధిగా 6 మొక్కలు నాటి చక్కగా పెంచాలి; మంత్రి ఎర్రబెల్లి**

దేవరుప్పుల, న్యూస్‌టుడే: ఇంటి ముందు విధిగా ఆరు మొక్కలు నాటి సంరక్షించే వారికే రేషన్, కల్యాణలక్ష్మి వంటి ప్రభుత్వ పథకాలు సమర్థంగా అందుతాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. జనగామ జిల్లా దేవరుప్పులలో ఏర్పాటు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నీటిని వృథా చేసే వారికి, ఇంటి ముందు చెత్త వేసే వారికి ఇక నుంచి జరిమానా విధిస్తామన్నారు. పరిశుభ్రతను పాటించే గ్రామాలను గుర్తించి రూ.కోటి నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని చిన్నమడూరులో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు పాల్గొని మొక్కలు నాటారు.

## పెద్దపల్లి కలెక్టర్‌కు అరుదైన అవకాశం

**ప్రపంచ నీటి వారోత్సవ సదస్సుకు ఆహ్వానం**



**కలెక్టర్ శ్రీదేవసేన**

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీదేవసేనకు అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 25 నుంచి 30 వరకు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో జరిగే ప్రపంచ నీటి పొదుపు వారోత్సవాల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్యశాఖ కార్యదర్శి పరమేశ్వర్ అయ్యర్ నేతృత్వంలో వెళ్తున్న ఐదుగురు సభ్యుల మన దేశ బృందంలో ఆమెకు చోటు దక్కింది. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా పల్లెల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం, భూగర్భ జలాలు పెంపొందించే చర్యలు చేపట్టి శ్రీదేవసేన జాతీయస్థాయిలో రెండుసార్లు పురస్కారం అందుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో వెయ్యి కిలోమీటర్ల కందకాలు, ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత, సామూహిక మూత్రశాలలు, బహిరంగ మురుగు కాలువ రహిత గ్రామాలు, మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయటంతో ఆమె చొరవ తీసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్, స్వచ్ఛతాదర్పణ్, స్వచ్ఛ శౌచాలయ కార్యక్రమాల నిర్వహణలో జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. భూగర్భజలాల వినియోగం, పొదుపు, సంరక్షణ, చైతన్యం నింపే అంశాలపై ఈ సదస్సులో ప్రస్తావించనున్నట్లు కలెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి సదస్సులో ప్రధానంగా తెలియజేస్తానని పేర్కొన్నారు.

## 'సెప్టెంబరు 1న పింఛను విద్రోహ దినం'

హైదరాబాద్, న్యూస్‌టుడే: భాగస్వామ్య పింఛను పథకాన్ని(సీపీఎస్) రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న పింఛను విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నిర్ణయించింది. ఆరోజు అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సమావేశం గురువారం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.రాములు అధ్యక్షతన టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 49 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

### 27, 28 తేదీల్లో వ్యవసాయ పీజీ కౌన్సెలింగ్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: వ్యవసాయ పీహెచ్‌డీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 27, 28 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్ తెలిపారు. 27న పీహెచ్‌డీ, 28న పీజీ కోర్సులకు వర్సిటీ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. మెరిట్‌లిస్టును www.pjtsau.ac.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు.

## జలాశయాలకు స్వల్పంగా ప్రవాహాలు

ఈనాడు, హైదరాబాద్: కృష్ణా గోదావరి నదులపై ఉన్న జలాశయాల్లోకి నీటి ప్రవాహం కనిష్ఠ స్థాయికి చేరుకుంది. జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, సాగర్, పులిచింతల ప్రాజెక్టులకు వేల క్యూసెక్కుల్లో మాత్రమే వరద వస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్-2 ఎత్తిపోతల్లో కొనసాగుతున్న నీటి తరలింపు వల్ల మధ్యమానేరు ప్రాజెక్టులో స్వల్పంగా మట్టం పెరుగుతోంది.

**కృష్ణా గోదావరి బేసిన్లలోని ప్రాజెక్టుల్లో గురువారం నాటి నీటి నిల్వలు, ప్రవాహాల వివరాలు..**

| ప్రాజెక్టు పేరు | పూర్తిస్థాయి నీటినిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నీటినిల్వ (టీఎంసీల్లో) | వస్తున్న ప్రవాహం (క్యూసెక్కుల్లో) | దిగువకు విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 126.92 | 00 | 991 |
| నారాయణపూర్ | 37.64 | 34.65 | 00 | 11,390 |
| జూరాల | 9.66 | 9.65 | 24,000 | 20,621 |
| తుంగభద్ర | 100.86 | 100.86 | 28,841 | 26,885 |
| శ్రీశైలం | 215.81 | 211.48 | 44,336 | 91,436 |
| నాగార్జున సాగర్ | 312.05 | 311.15 | 1,27,234 | 44,234 |
| పులిచింతల | 45.77 | 39.69 | 36,535 | 10,054 |
| ప్రకాశం బ్యారేజీ | 3.07 | 2.91 | 21,960 | 21,960 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| సింగూరు | 29.91 | 0.44 | 00 | 20 |
| నిజాంసాగర్ | 17.80 | 0.14 | -- | 10 |
| శ్రీరామసాగర్ | 90.31 | 17.46 | 1006 | 400 |
| మధ్య మానేరు | 25.87 | 7.49 | 9016 | 83 |
| దిగువ మానేరు | 24.07 | 3.54 | 00 | 206 |
| కడెం | 7.60 | 6.82 | 620 | 315 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.01 | 00 | 00 |
| ధవళేశ్వరం బ్యారేజీ | 2.93 | 2.98 | 3,04,579 | 2,96,074 |

## లంచం తిరిగి ఇచ్చి.. అనిశాకు చిక్కి

- **పట్టుబడిన బాచుపల్లి తహసీల్దారు యాదగిరి**
- **డ్రైవర్ సహా అరెస్టు**



**తహసీల్దారు యాదగిరి ★ డ్రైవర్ అబ్దుల్ సయ్యద్**

నిజాంపేట, సిద్దిపేట, సిద్దిపేట టౌన్, దుబ్బాక, న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ కేసుల్లో ఇది కొంచెం భిన్నం. ఒక పని కోసం డబ్బు తీసుకొని తర్వాత ఆ పని కాలేదని కొంత సొమ్ము తిరిగి ఇవ్వడం ఇక్కడ కనిపించిన కొత్త రీతి. తక్కిన సొమ్ము ఖర్చులకు సరిపెట్టుకున్నా పో.. అనడంతో అవతల వ్యక్తికి కోపం నషాళానికి అంటి అనిశాని ఆశ్రయించి అరెస్టు చేయించారు. బాచుపల్లి తహసీల్దారు నిమ్మ యాదగిరి లంచోదంతం ఇది. నిజాంపేట పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టడానికి రెవెన్యూ స్కెచ్ ఇచ్చేందుకు ఓ బిల్డర్ నుంచి లంచం తీసుకున్న కేసులో ఈ తహసీల్దారును, డ్రైవర్‌ను గురువారం అనిశా అధికారులు అరెస్ట్ చేశారు. బిల్డర్ బి.శ్రీనివాసరావు గత నెల 31న ఓ సర్వేయర్ ద్వారా స్కెచ్ కోసం తహసీల్దారు యాదగిరిని ఆశ్రయించారు. రూ.లక్ష లంచం ఇవ్వాలన్నది తహసీల్దారు డిమాండ్. మొదటి విడతగా శ్రీనివాసరావు రూ.50 వేలు అందజేశారు. విచారణ అనంతరం ఆ పని కావడంలేదని సమాధానమివ్వడంతో.. తాను ఇచ్చిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని బాధితుడు డిమాండ్ చేశారు. ఈ నెల 14న తహసీల్దార్ తన వ్యక్తిగత డ్రైవర్ మహ్మద్ అబ్దుల్ సయ్యద్ ద్వారా రూ.40 వేలను తిరిగి పంపారు. మిగతా రూ.10 వేలు ఖర్చుల కింద తీసుకున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో బాధితుడు శ్రీనివాసరావు తగిన ఆధారాలతో అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడినందుకు తహసీల్దారు యాదగిరితో పాటు అతని వ్యక్తిగత డ్రైవర్ అబ్దుల్ సయ్యద్‌ను అనిశా అధికారులు అరెస్ట్ చేశారు. అనిశా డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలోని సిబ్బంది గురువారం మధ్యాహ్నం తహసీల్దారు కార్యాలయానికి వచ్చి రాత్రి 7.30 గంటల వరకు సోదాలు నిర్వహించారు. యాదగిరి స్వస్థలం సిద్దిపేట జిల్లా దుబ్బాక. అక్కడ ఆయన సోదరి ఇంట్లో సైతం అనిశా సీఐ భరత్‌కుమార్ నేతృత్వంలో తనిఖీలు చేశారు. తల్లి కమలమ్మతో మాట్లాడారు. తొలుత యాదగిరి సొంత ఇల్లుగా భావించిన అధికారులు తనిఖీల్లో సోదరి పేరిట ఉన్నట్లు గుర్తించారు. గతంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఏవోగా; తహసీల్దారుగా సదాశివపేట, పటాన్‌చెరులలో పని చేశారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా 2018లో పటాన్‌చెరు నుంచి బాచుపల్లికి బదిలీ అయ్యారు. గతంలో ఆయన గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాలలో పలుమార్లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

## నేడు కొన్ని ప్రాంతాలకు వర్ష సూచన

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఒకటి రెండు చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని సూచించింది. ఈశాన్య మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్ ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని పేర్కొంది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు వెల్లడించింది. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు రాష్ట్రంలో పలు జిల్లాల్లో వానలు కురిశాయి. వికారాబాద్ జిల్లా దోమలో 7 సెంటీమీటర్లు, నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో 6, ఇదే జిల్లా బాల్కొండ, భీంగల్, మోర్తాడ్, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు నమోదయ్యాయి.



నంది పంప్‌హౌస్ మోటార్ల నుంచి డెలివరీ ఛానళ్ల ద్వారా బయటకు వస్తున్న జలాలు

## నంది పంపుహౌస్ అయిదు మోటార్లతో నీటి ఎత్తిపోత

ధర్మారం, న్యూస్‌టుడే: కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఆరో ప్యాకేజీలోని పెద్దపల్లి జిల్లా నందిమేడారం నంది పంపుహౌస్‌లో గురువారం అయిదు మోటార్లతో విజయవంతంగా ఎత్తిపోతలు చేపట్టారు. దీంతో రోజుకు ఒక టిన్నర టీఎంసీల చొప్పున నీటిని ఎత్తిపోసేందుకు మార్గం సుగమమైంది. నంది పంపుహౌస్‌లో ఒక్కోటి 127.600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఏడు మోటార్లున్నాయి. ఇందులో అయిదింటిని సిద్ధం చేశారు. ఇప్పటివరకు వీటిని ఏకకాలంలో నడిపించలేదు. ఎల్లంపల్లి జలాలను రెండు మోటార్లతో నందిమేడారం రిజర్వాయరులోకి ఎత్తిపోసిన అధికారులు, మంగళవారం నుంచి మూడో మోటారును ప్రారంభించారు. బుధవారం నాలుగో మోటారును కాసేపు నడిపించి నిలిపివేశారు. గురువారం సాయంత్రం ఒకేసారి అయిదు మోటార్లతో ఎత్తిపోతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రి పంప్‌హౌస్ నుంచి మూడు మోటార్ల ద్వారా ఎస్సారెస్పీ వరదకాలువలోకి ఎత్తిపోస్తుండగా, మరో రెండు మోటార్లు వెట్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయి. నందిమేడారంలోని నంది పంప్‌హౌస్‌లో అయిదు మోటార్ల ద్వారా ఎత్తిపోతలు చేపడితేనే గాయత్రి పంప్‌హౌస్‌లో 5 మోటార్లను నడిపించేందుకు వీలుంటుంది. నంది పంపుహౌస్‌లో 5 మోటార్లతో ఎత్తిపోతలు ప్రారంభించడంతో 15,750 క్యూసెక్కుల నీరు నంది రిజర్వాయరులోకి చేరుతోంది. అక్కడి నుంచి గాయత్రి పంప్‌హౌస్‌కు 9,450 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల కొనసాగుతోంది. నంది రిజర్వాయరులో 230 మీటర్ల మట్టానికి నీరు చేరిన తర్వాత రెండు మోటార్లను నిలిపివేసి, మూడింటిని నడిపించనున్నారు. మోటార్ల పనితీరును కాళేశ్వరం పథకం ఈఎన్‌సీ నల్ల వెంకటేశ్వర్లు, ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి, ఈఈ నూనె శ్రీధర్, నవయుగ ఏజీఎం శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## బయో వ్యర్థాలతో 'జన్యు' సేకరణ కేంద్రం

- **దేశంలోనే తొలిగా మౌలాలిలో ఏర్పాటు**

మౌలాలి, న్యూస్‌టుడే: వైద్యశాలల నుంచి వెలువడే బయో వ్యర్థాల నుంచి జన్యుపదార్థాన్ని వేరు చేసే కేంద్రం దేశంలో మొదటిసారిగా మౌలాలి వద్ద ఏర్పాటైంది. ఈ సమాచారాన్ని బయో సర్వ్ బయో టెక్నాలజీస్ సీఈవో రాము తెలిపారు. ఫాక్స్ చాస్ క్యాన్సర్ సెంటర్ (అమెరికా), రిప్రో సెల్ కంపెనీలతో కలిసి కామినేని లైఫ్ సైన్సెస్ గ్రూప్ ఏర్పాటుచేసిన జీవ వ్యర్థాల సేకరణ సెంటర్ (ప్రయోగశాల)ను గురువారం పారిశ్రామికవాడలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రూప్ వ్యవస్థాపకుడు సూర్యనారాయణ హాజరయ్యారు. సమావేశంలో సీఈవో మాట్లాడుతూ, ఆహారపు అలవాట్లతో పాటు జన్యుపరమైన తేడాలతో పలువురు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఆస్పత్రుల్లో పరీక్షల అనంతరం వదిలివేసే వ్యర్థాలను సమీకరించి, వాటి నుంచి జన్యుపదార్థాలను (డీఎన్ఏ, ఆర్ఎన్ఏ) వేరు చేయడం ఈ కేంద్రం లక్ష్యమన్నారు. ఆయా పదార్థాలను పరిశోధన సంస్థలకు అందించడం వల్ల సరికొత్త ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. కొంతమంది క్యాన్సర్ రోగులకు కీమో థెరపీ చేయించినా వ్యాధి తగ్గడం లేదని చెబుతుంటారు. జన్యుపదార్థం అంటూ ఉంటే మరిన్ని వివరాలు పరిశోధనల ద్వారా వెల్లడవుతాయన్నారు. కార్యక్రమంలో రిప్రో సెల్, కామినేని సంస్థల సీఈవోలు చిక్కా పూమి, రమేష్ పాల్గొన్నారు.



ప్రయోగశాలను ప్రారంభిస్తున్న కామినేని లైఫ్ సంస్థల వ్యవస్థాపకుడు సూర్యనారాయణ

### భద్రాద్రిలో ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశాలు ప్రారంభం

**నడుస్తుండగా మందకృష్ణ కాలికి గాయం**

భద్రాచలం, న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) జాతీయ కార్యవర్గ సమావేశాలు గురువారం భద్రాచలంలో ప్రారంభమయ్యాయి. జిల్లా నేతలు తమ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ ప్రగతి గురించి వివరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఒకరోజు ముందుగానే భద్రాచలం చేరుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కాలికి గాయమైంది. ఉదయం నడుస్తుండగా కాలికి గాయం కావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. సాయంత్రం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడతారని భావించినప్పటికీ కాలి నొప్పి ఎక్కువ కావడంతో విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసే అవకాశం ఉంది.

# 105 రోజుల్లో పర్యావరణ అనుమతులు

- **ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో చేపట్టాలి**
- **రాష్ట్రాలకు కేంద్ర పర్యావరణశాఖ స్పష్టీకరణ**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రస్థాయిలో ఇచ్చే పర్యావరణ అనుమతుల ప్రక్రియ సులభతరం కానుంది. 105 రోజుల్లోనే అనుమతులు జారీకానున్నాయి. కేంద్ర పర్యావరణ శాఖ ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఇకపై దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అనుమతుల ప్రక్రియ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే చేపట్టాలని పేర్కొంది. సుమారు 38 రకాల ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో ఏ కేటగిరి ప్రాజెక్టులకు కేంద్ర పర్యావరణ శాఖ, బి కేటగిరి వాటికి రాష్ట్ర పర్యావరణ శాఖ అనుమతులు ఇస్తాయి. 5 హెక్టార్లకు పైగా విస్తీర్ణం ఉన్న క్వారీలు, గ్రానైట్ సహా అన్ని రకాల మైనింగ్ ప్రాజెక్టులు, 20 వేల చదరపు మీటర్లను మించిన నిర్మాణ పనులు, పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ వంటివి బి జాబితాలోకి వస్తాయి. వివిధ కారణాలతో ప్రస్తుతం రాష్ట్రస్థాయి అనుమతులకు అనేక నెలల సమయం పడుతుంది. వందల సంఖ్యలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉంటున్నాయి.

### పెండింగ్‌లో ఉంచితే ఆమోదించినట్లే!

కేంద్ర పర్యావరణ శాఖ బుధవారం అన్ని రాష్ట్రాలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించింది. తెలంగాణ నుంచి రాష్ట్ర పర్యావరణ శాఖ ప్రత్యేక కార్యదర్శి స్వర్గం శ్రీనివాస్, రాష్ట్ర పర్యావరణ ప్రభావ ప్రాధికార మదింపు సంస్థ (ఎస్ఈఐఏఏ) ఛైర్మన్ ఆనంద్‌రావు, నిపుణుల కమిటీ (ఎస్ఈఏసీ) ఛైర్మన్ కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పర్యావరణ అనుమతుల దరఖాస్తుల పరిశీలన 105 రోజుల్లో పూర్తిచేయాలని ఈ సందర్భంగా కేంద్రం స్పష్టం చేసింది. అన్నీ సవ్యంగా ఉంటే వెంటనే అనుమతి జారీ చేయాలని.. తిరస్కరిస్తే ఆ విషయం దరఖాస్తుదారుకు స్పష్టం చేయాలని పేర్కొంది. ఏ నిర్ణయమూ తీసుకోని పక్షంలో దరఖాస్తును ఆమోదించినట్లేనని పేర్కొన్నట్లు సమాచారం. పర్యావరణ అనుమతుల దరఖాస్తుల్లో ఇప్పటివరకు ఆన్‌లైన్ విధానం పాక్షికంగానే ఉంది. ఇకపై అంతా ఆన్‌లైన్‌లో చేపట్టనున్నారు. పేపర్ వాడకాన్ని పూర్తిగా పక్కనపెట్టాలని కేంద్రం స్పష్టం చేసింది. కొత్త విధానం రాష్ట్రంలో అమల్లోకి రావడానికి దాదాపు 3 నెలల సమయం పట్టే అవకాశాలున్నట్లు సమాచారం.




# ఈనాడు





కరీంనగర్ 23-8-2019 శుక్రవారం సిటీ సంపుటి 46 సంచిక 14

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi


## నల్లమలలో క్వార్ట్జ్ తవ్వకాలు!



- సర్వే చేసిన టీఎస్ఎండీసీ, అటవీశాఖ
- భారీగా క్వార్ట్జ్ ఖనిజం ఉన్నట్లు గుర్తింపు
- నమూనాలను సేకరించిన టీఎస్ఎండీసీ
- 195 హెక్టార్లలో తవ్వకాలకు ప్రణాళిక

### అనుమతుల కోసం ప్రభుత్వానికి లేఖ

సుతారపు సోమశేఖర్, ఈనాడు - హైదరాబాద్

జీవ వైవిధ్యానికి.. దట్టమైన అడవులకు నిలయం నల్లమల. ఓవైపు యురేనియం నిక్షేపాల కోసం అన్వేషణ, తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతుండగానే.. నల్లమల అడవుల్లో క్వార్ట్జ్ ఖనిజాన్ని వెలికి తీసేందుకూ రంగం సిద్ధమవుతోంది. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ) అటవీశాఖతో కలిసి ఇటీవల సర్వే చేసి.. భారీస్థాయిలో క్వార్ట్జ్‌తో పాటు ఫెల్డ్‌స్పార్ ఖనిజ నిక్షేపాలున్నాయని గుర్తించినట్లు సమాచారం. మార్కెట్లో వాటికి మంచి గిరాకీ ఉంది. దీంతో వీటి తవ్వకాలపై దృష్టిపెట్టిన టీఎస్ఎండీసీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల లేఖ రాసింది. తవ్వకాల కోసం నల్లమలలో తీసుకునే అటవీ ప్రాంతానికి ప్రత్యామ్నాయంగా మరో చోట భూమిని కేటాయించాలని కోరింది.



క్వార్ట్జ్ ఖనిజం తవ్వకాలు జరిపే ప్రాంతాలు..

| గ్రామం | విస్తీర్ణం (హెక్టార్లలో) |
|---|---|
| తిరుమలంపల్లి | 25.30 |
| మునినాచ్య 1, 2 బ్లాకులు | 89.54 |
| సిలార్‌పూర్ | 17.91 |
| ఆమన్‌గల్ | 37.08 |
| చిపునూతల | 6.78 |
| మురళీనగర్ | 18.67 |

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గుండ్య, ఇబ్రహీంబాద్, రామనూతల్, చెరుకూరు, పాదకల్, సంతెపూర్, ముదివేను అటవీప్రాంతాల్లో దాదాపు 2,500 ఎకరాల్లో క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ ఖనిజాలు ఉన్నట్లు టీఎస్ఎండీసీ గుర్తించింది. తవ్వకాలకు 14 ఏళ్ల క్రితమే దరఖాస్తు చేసినప్పటికీ ముందుకు వెళ్లలేదు. తాజాగా ఆ ప్రతిపాదనను మళ్లీ తెర పైకి తెచ్చింది. అటవీశాఖతో కలిసి జూన్, జులై నెలల్లో నల్లమల అడవుల్లో డీజీపీఎస్ సర్వే చేసింది. ఏడు ప్రాంతాల్లో 195 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ ఖనిజాలు పెద్దమొత్తంలో ఉన్నాయని.. ఇక్కడ తవ్వకాలు చేపట్టాలని నిర్ణయించింది.

భూమి ఉపరితలంపైనే కాకుండా లోపల పెద్ద మొత్తంలో క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ ఖనిజాలు ఉంటాయి. కోడిగుడ్డులో తెల్లసొన, పచ్చసొన మాదిరి క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ కలిసి ఉంటాయి. గాజు, సిరామిక్ పరిశ్రమల్లో వీటిని ఎక్కువగా వినియోగిస్తారు.

**తవ్వకాలు ఎప్పుడు?...** సర్వేలో భాగంగా అధికారులు ఈ ఖనిజాల నమూనాలు సేకరించారు. మేలి రకం, భారీ పరిమాణంలో వాటి నిల్వలు ఉన్నట్లు తేలడంతో తవ్వకాలకు సన్నద్ధమవుతున్నారు. అటవీ భూముల్ని బదలాయించేందుకు అనుమతులు తీసుకోవాల్సి ఉంది. ...మిగతా 2లో

## సీబీఐ కస్టడీకి చిదంబరం

### ప్రత్యేక న్యాయస్థానం ఆదేశం

### నాలుగు రోజుల విచారణకు అనుమతి

ఈనాడు, దిల్లీ

ఐఎన్ఎక్స్ మీడియా కేసులో అరెస్టయిన కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరాన్ని ఈనెల 26 వరకు సీబీఐ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. లోతైన దర్యాప్తు కోసం చిదంబరాన్ని అయిదు రోజుల కస్టడీకి అప్పగించాలని సీబీఐ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేయగా నాలుగురోజుల కస్టడీకి సమ్మతించింది. ఇక్కడి రౌస్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక జడ్జి అజయ్‌కుమార్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఈ కేసులో 2007-08, 2008-09 మధ్య చిదంబరానికి చెల్లింపులు చేశారన్న ఆరోపణలు 'నిర్దిష్టంగా', 'స్పష్టంగా' ఉన్నాయని కోర్టు పేర్కొంది. ఆ సొమ్ము చేతులు మారిన తీరును నిర్ధరించాల్సి ఉందని తెలిపింది. ఇందులో ఇమిడి ఉన్న సొమ్ము పరిమాణం, పాత్ర ఉన్న నిందితుల స్థాయి దృష్ట్యా లోతైన దర్యాప్తు అవసరమని పేర్కొంది. ...మిగతా 2లో



దిల్లీలో గురువారం సీబీఐ కోర్టులో హాజరుపర్చిన అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరాన్ని తీసుకెళ్తున్న అధికారులు

**అధికారమిచ్చింది అణగదొక్కడానికా?**

మోదీ ప్రభుత్వంపై సోనియా పరోక్ష విమర్శలు 2లో



**జన్మతః పౌరసత్వం రద్దు చేస్తాం**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

లక్షల కుటుంబాల్లో ఆందోళన 11లో

**పింఛను కమ్యుటేషన్ సౌకర్యం పునరుద్ధరణ**



భవిష్య నిధి సంస్థ నిర్ణయం 2లో

6.30 లక్షల మందికి లబ్ధి



### సాంకేతిక విజయాలు

**రోదసిలో యంత్రుడు**



అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములకు భలే తోడు దొరికింది. అచ్చం మనిషంత సైజులో ఉన్న ఓ యంత్రుడిని.. అదే 'హ్యూమనాయిడ్ రోబో'ను గురువారం రష్యా రోదసిలోకి పంపింది. ప్రయాణానికి వ్యోమనౌకలో కూర్చుంటూనే 'లెట్స్ గో.. లెట్స్ గో..' అంటూ మహా ముచ్చటపడిపోయిందీ రోబో!

**మనిషీ మారొచ్చు ఊసరవెల్లిలా!**



రంగులు మార్చే విద్య ఊసరవెల్లి సొంతం. ఇప్పుడా నైపుణ్యాన్ని మనిషి కూడా సాధించే రోజు త్వరలోనే రానుంది. కేంబ్రిడ్జి పరిశోధకులు సృష్టించిన కృత్రిమ చర్మం ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేయనుంది. ఇందుకోసం శాస్త్రవేత్తలు రూపొందించిన సరికొత్త పదార్థం కావల్సిన రంగును అందిస్తుంది.

**మనిషి అక్కర్లేని యుద్ధనౌక**



యుద్ధతంత్రం మారుతోంది. రేపటి యుద్ధక్షేత్రంలో మనుషుల ప్రమేయం లేని సాంకేతిక పరిజ్ఞానానిదే పైచేయి కానుంది. ఈ దిశగా చైనా భారీ ముందడుగు వేసింది. మనుషుల అవసరం లేని యుద్ధనౌకను తయారు చేసింది. 'జరీ'గా పిలిచే ఈ యుద్ధనౌక కృత్రిమమేధతో స్వయంగా నిర్ణయాలు తీసుకొంటూ సాగిపోతుంది. రిమోట్‌తోనూ నియంత్రించవచ్చు.

...పూర్తి వివరాలు 11లో

## నవయుగతో ఒప్పందం రద్దు చెల్లదు

ఏపీజెన్‌కో ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర ఆదేశాలు



- పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్టు రీటెండరింగ్‌పై ముందుకెళ్లొద్దని సూచన
- ఇతరులకు పనులు అప్పగించొద్దు
- రాష్ట్ర ప్రభుత్వానికి పాత్ర లేదన్న న్యాయమూర్తి

ఈనాడు, అమరావతి: పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్టు (పీహెచ్ఈపీ)పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం కీలక ఉత్తర్వులిచ్చింది. నవయుగ ఇంజినీరింగ్ సంస్థతో కుదిరిన ఒప్పందాన్ని రద్దుచేసుకుంటూ ఏపీజెన్‌కో ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. జలవిద్యుత్ ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే పిలిచిన రీటెండరింగ్ ప్రక్రియ ప్రకారం ముందుకు వెళ్లొద్దని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జెన్‌కోకు తేల్చిచెప్పింది. ఆ ప్రాజెక్ట్ పనులను ఇతరులకు అప్పగించొద్దని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు గురువారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిస్తూ తీర్పు ఇచ్చారు. "నవయుగతో ఒప్పందం రద్దు నిర్ణయం సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా లేదు.. అలాగే కాంట్రాక్టు నిబంధనల మేరకు ఏపీజెన్‌కో వ్యవహరించలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

**ఆ అధికారం ప్రభుత్వానికి లేదు**

నవయుగ సంస్థ, ఏపీజెన్‌కోల మధ్య ఒప్పందంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర లేదని హైకోర్టు అభిప్రాయపడింది. "ఏపీ జెన్‌కో రాష్ట్ర ప్రభుత్వ శాఖనే అయినా, ప్రైవేటు సంస్థతో ఓ సారి ఒప్పందం కుదుర్చుకున్నాక ఆ ఒప్పందమే చెల్లుబాటు అవుతుంది. కమర్షియల్ కాంట్రాక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమీక్ష చేసే హక్కు లేదు. ...మిగతా 2లో

**అమరావతిపై మాటల యుద్ధం**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వ్యవహారం క్రమంగా వేడెక్కుతోంది. అమరావతి అంతా పల్లపు ప్రాంతం కావటంతో అక్కడ నిర్మాణాలకు లక్షకు లక్ష అదనంగా ఖర్చవుతోంది, పైగా అది సురక్షిత ప్రాంతం కాదని కమిటీ ఎప్పుడో చెప్పింది కాబట్టి దీనిపై అన్నీ ఆలోచించే తుది నిర్ణయం తీసుకుంటామంటూ సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. ...మిగతా 9లో

**జనవరిలో జేఈఈ మెయిన్స్**

మే లో యూజీ నీట్ పరీక్ష

పరీక్షల తేదీలు ప్రకటించిన ఎన్‌టీఏ 9లో

**ఇదీ సంగతి!**




## విపక్షాలది అసహనం

- తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం విపక్షాలపై విరుచుకుపడ్డారు. అవి చాలా అసహనంతో ఉన్నాయన్నారు. ప్రజాబలం లేక నిందారోపణలతో కాలం వెళ్లబుచ్చుతున్నాయని ధ్వజమెత్తారు. అలాంటివాటికి గట్టిగా జవాబివ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదులో కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్ 90,575 సభ్యత్వాలతో అగ్రభాగాన ఉన్నట్టు ప్రకటించారు. 9లో

**విద్యుత్తు కొనుగోళ్లలో కుంభకోణం: లక్ష్మణ్**

కేంద్ర ప్రభుత్వం జాతీయ సోలార్ విధానంలో యూనిట్ విద్యుత్తు రూ.4.30కి ఇస్తామంటే.. కమీషన్లు రావని రాష్ట్రప్రభుత్వం రూ.5.50 చొప్పున ప్రయివేటు కంపెనీ వద్ద కొనుగోలు చేస్తోంది. ఇదో భారీ కుంభకోణం.

-భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

3లో





హైదరాబాద్ [ సోమాజిగూడ | కె.పి.హెచ్.బి కాలనీ | దిల్‌సుఖ్‌నగర్ | ఎ.ఎస్.రావు నగర్ | మెహిదీపట్నం | చందానగర్ హిమాయత్ నగర్ | కొండాపూర్ ] వరంగల్ | కరీంనగర్ | విశాఖపట్నం | తిరుపతి | కర్నూలు | విజయవాడ | కాకినాడ రాజమండ్రి | గుంటూరు | భీమవరం | కడప | నెల్లూరు | అనంతపురం | Call : 040 - 68138916

250 కి పైగా షోరూమ్‌లు 10 దేశాలలో

Buy online at malabargoldanddiamonds.com

# సీబీఐ కస్టడీకి చిదంబరం

(మొదటి పేజీ తరువాయి)

చాలావరకూ ఇది లిఖితపూర్వక ఆధారాలకు సంబంధించిన కేసని, సదరు పత్రాలను వెలికి తీయాల్సి ఉందని తెలిపింది. "దర్యాప్తునకు తార్కిక ముగింపు ఇవ్వాల్సి ఉంది. అందుకోసం నిందితుడిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం కొన్నిసార్లు ఉపకరిస్తుంది. తనకు వ్యతిరేకంగా బలవంతపు చర్యలు తీసుకుంటారని నిందితుడు భయాందోళనలు వ్యక్తంచేశారు. దేశ పౌరుడిగా తన హక్కులను కాపాడుకునేందుకు ఆయన కోర్టును ఆశ్రయించవచ్చు" అని స్పష్టంచేసింది. ప్రతిరోజూ అరగంట పాటు న్యాయవాదులు, కుటుంబ సభ్యులను కలవడానికి చిదంబరానికి కోర్టు అనుమతిచ్చింది. 48 గంటలకోసారి ఆయనకు వైద్యపరీక్షలు జరపాలంది. ఆయన మర్యాదకు భంగం కలిగించకూడదని స్పష్టంచేసింది. విచారణ సమయంలో చిదంబరం భార్య నళిని, ఆయన కుమారుడు కార్తిలు కూడా కోర్టులో ఉన్నారు.

చిదంబరాన్ని బుధవారం రాత్రి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కట్టుదిట్టమైన భద్రత నడుమ గురువారం సాయంత్రం 3.30 గంటలకు ఆయనను ప్రత్యేక న్యాయస్థానంలో సీబీఐ హాజరుపరిచింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, చిదంబరం పక్షాన సీనియర్ న్యాయవాదులు, కాంగ్రెస్ నేతలు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు వాదనలు వినిపించారు. ఈ కేసులో 45 లక్షల నుంచి 50 లక్షల డాలర్ల మేర ముడుపులు



చిదంబరం తరఫున వాదనలు వినిపించేందుకు దిల్లీలో సీబీఐ కోర్టుకు వచ్చిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్



దిల్లీలో విలేకర్లతో మాట్లాడుతున్న కార్తి చిదంబరం

చేతులు మారినట్లు ఆరోపణలున్నాయని తుషార్ మెహతా పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో చిదంబరం పాత్రపై స్పష్టమైన ఆధారాలున్నాయని, కానీ ఆయన సమాధానాలు దాటవేస్తున్నారని, విచారణకు సహకరించడంలేదని చెప్పారు. ఆయనను రిమాండ్‌కు అప్పగిస్తే తప్ప ఈ భారీ ఆర్థికనేరాన్ని నిరూపించలేమన్నారు.

ఈ వాదనలను చిదంబరం తరఫు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఈ కేసులో ఆరుగురు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు ఇచ్చిన విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎఫ్ఐపీబీ) అనుమతులను అంగీకరించడానికే చిదంబరం పరిమితమైనట్లు పేర్కొన్నారు. ఆ అనుమతులిచ్చిన కార్యదర్శులెవ్వరినీ అరెస్టు చేయలేదని, పైగా అందులో ఒకరు రిజర్వు బ్యాంకు గవర్నర్ కూడా అయ్యారని చెప్పారు. పిలిచిన ప్రతిసారీ విచారణకు హాజరై, ప్రశ్నలన్నింటికీ సమాధానమిచ్చిన చిదంబరాన్ని కస్టడీకి అప్పగించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులైన కార్తీ చిదంబరం, భాస్కర్ రామన్ (కార్తికి చార్టెర్డ్ అకౌంటెంట్), పీటర్, ఇంద్రాణి ముఖర్జీ కూడా బెయిల్‌పై ఉన్నారని గుర్తు చేశారు. ఇక్కడ కొత్తగా సేకరించే ఆధారాలేమీ లేవని, అంతకు మించిన కారణాలేవో ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. తాజా విచారణలో సీబీఐ అధికారులు 12 ప్రశ్నలు అడిగారని, అందులో ఆరు ప్రశ్నలు పాతవేనని స్పష్టం చేశారు. అన్నింటికీ సమాధానమిచ్చినా.. దాటవేస్తున్నారని సీబీఐ చెబుతోందని, దర్యాప్తు అధికారుల ప్రశ్నలకు 'ఊ' కొట్టనంత మాత్రాన తప్పించుకుంటున్నారనో, విచారణకు సహకరించడంలేదనో చెప్పడానికి వీల్లేదని అన్నారు. ఇంద్రాణి ముఖర్జీ ఇచ్చిన సాక్ష్యం, కేసు డైరీ మీద సీబీఐ ఆధారపడిందని, 2018లో ఇంద్రాణి వాంగ్మూలం నమోదుచేసిన 4నెలలకు చిదంబరాన్ని ప్రశ్నించారని, గత 11-12 నెలలుగా ఎలాంటి విచారణ జరపలేదని గుర్తు చేశారు. చిదంబరం అరెస్టుకు ప్రాతిపదిక సృష్టించడం కోసం సీబీఐ ఇప్పుడు ఇంద్రాణి అప్రూవర్‌గా మారినట్లు చెబుతోందన్నారు. 2018లో ఇచ్చిన పాత వాంగ్మూలం ఆధారంగానే ఆమె 2019లో అప్రూవర్‌గా మారారని చెప్పారు.

## చిదంబరానికి మాట్లాడే అవకాశం ఇచ్చిన కోర్టు

తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఒక దశలో చిదంబరం కోర్టును అభ్యర్థించారు. అందుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యంతరం తెలిపారు. ఆయన్ను అడగబోయే ప్రశ్నలు వెల్లడించబోమని స్పష్టం చేశారు. ఈ దశలో కోర్టు చిదంబరం విజ్ఞప్తిని మన్నించింది. దీంతో చిదంబరం మాట్లాడుతూ తాను ఇంతకుముందే సీబీఐ ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చానని చెప్పారు.

**చిదంబరం:** నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి.

**తుషార్ మెహతా:** దీనిపై మాకు అభ్యంతరం ఉంది.

**అభిషేక్ సింఘ్వీ:** తన వాదన వినిపించుకునే అవకాశం నిందితుడికి ఇవ్వాలని ఇదివరకు దిల్లీ హైకోర్టు చెప్పింది.

**తుషార్:** ఇక్కడ నిందితుడు ఏమీ తెలియని నిరక్షరాస్యుడు కాదు. విచారణకు సహకరించకుండా తప్పించుకుంటున్న తెలివైన వ్యక్తి. నిందితుడి విచారించడం మా విధి. ఏమేం ప్రశ్నలు అడగాలనుకుంటున్నదీ చెప్పబోం. మేం అడిగిన ప్రశ్నలన్నింటినీ రికార్డు చేస్తాం. మూలాలకు వెళ్లి శోధించకుంటే విధి నిర్వహణలో మేం విఫలం అవుతాం.

(ఈ దశలో చిదంబరానికి తన వాదనను వినిపించుకునే అవకాశాన్ని కోర్టు కల్పించింది)

**చిదంబరం:** 2018 జూన్ 6 నాటి విచారణ ప్రతిని చూడండి. వారు అడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానం ఇచ్చిన విషయం మీకు తెలుస్తుంది. 50లక్షల డాలర్లకు సంబంధించిన ఆరోపణను నావద్ద ప్రస్తావించలేదు. వాళ్లు కేవలం నాకు విదేశీ ఖాతా ఉందా? అని అడిగితే లేదని చెప్పాను. మీ కుమారుడికి ఉందా? అని అడిగితే.. ఉందని చెప్పాను.

## నాడు మంత్రిగా.. నేడు నిందితుడిగా..

దిల్లీ: పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. బండ్లు ఓడలవుతాయి. ఓడలు బండ్లవుతాయి. చిదంబరం కేసే ఇందుకు ఉదాహరణ.

**2011 ఏప్రిల్ 30**

దిల్లీలో అధునాతన హంగులతో నిర్మించిన సీబీఐ ప్రధాన కార్యాలయాన్ని అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ప్రారంభిస్తే..ఆయన మంత్రివర్గంలో హోంమంత్రిగా ఉన్న చిదంబరం ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్పటి సీబీఐ డైరెక్టర్ సింగ్ వీరిని సాదరంగా తీసుకువెళ్లి కార్యాలయం మొత్తం చూపించారు.

**2019 ఆగస్టు 21**

దాదాపు ఎనిమిది సంవత్సరాల తరవాత పరిస్థితులు మారి పోయాయి. ఐఎన్ఎక్స్ కేసులో లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు ఎదుర్కొంటూ బుధవారం అరెస్టు అయిన చిదంబరాన్ని ఇదే కార్యాలయంలో రాత్రంతా ఉంచారు.

**కొసమెరుపు:** ఈ కార్యాలయం ప్రారంభించిన పుటి నుంచి ఇందులో పని చేసిన ఉన్నతాధికారులు వివాదాల్లో చిక్కుకుంటూనే ఉన్నారు. సీబీఐ అధికారిగా విధులు నిర్వహించిన సింగ్, ఆయన తరవాత బాధ్యతలు స్వీకరించిన రంజిత్ సిన్హాలపైనా అవినీతి కేసులు నమోదయ్యాయి.

# అధికారమిచ్చింది అణగదొక్కడానికా?

- మోదీ ప్రభుత్వంపై

**సోనియా పరోక్ష విమర్శలు**



దిల్లీ: ప్రజలిచ్చిన అఖండ మెజార్టీ భయానక వాతావరణం సృష్టించడానికో, వ్యవస్థలను విధ్వంసం చేయడానికో కాదని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. పేరు పెట్టకుండానే మోదీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. రాజీవ్ గాంధీ ఎన్నికల్లో పూర్తి ఆధిక్యత సంపాదించినా ఎన్నడూ ఇలాంటి పనులకు పాల్పడలేదని గుర్తుచేస్తూ ప్రభుత్వంపై పరోక్ష విమర్శలు చేశారు. గురువారం రాజీవ్ గాంధీ 75వ జయంతి సందర్భంగా ఇక్కడి కె.డి.జాదవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. '1984 ఎన్నికల్లో రాజీవ్ గాంధీ అపూర్వ మెజార్టీని సంపాదించారు. భయానక వాతావరణం సృష్టించడానికో, బెదిరించడానికో, ఆందోళన కలిగించడానికో ప్రభుత్వాన్ని వాడుకోలేదు. వ్యవస్థలను ధ్వంసం చేయడానికి అధికారాన్ని ఉపయోగించలేదు. భిన్నాభిప్రాయాలను అణచివేసి ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాలరాయలేదు. బహుళత్వాన్ని గౌరవించడం ద్వారానే భారత్ ఐకమత్యంగా ఉంటుందన్న సందేశాన్ని ఇచ్చారు" అని అన్నారు. "భారత్‌కు ఉన్న అర్థాన్ని, సమాజ స్వరూపాన్ని, రాజ్యాంగ విలువలను విధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్న విభజన శక్తులపై సైద్ధాంతిక పోరాటాన్ని కొనసాగించడమే రాజీవ్‌కు ఇచ్చే నివాళి" అని ఉద్వేగంగా చెప్పారు.

# అరెస్టు తీరు అప్రజాస్వామికం

- మండిపడ్డ విపక్షాలు

దిల్లీ: కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరాన్ని అవమానకర రీతిలో అరెస్టు చేశారని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీలను వ్యక్తిగత కక్షలు తీర్చుకునే విభాగాలుగా మార్చిందని ఆరోపించాయి. అరెస్టుకు నిరసనగా పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్‌ల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు జరిపారు.

### ప్రజాస్వామ్యం విలపిస్తోంది

నేను కేసులోని చట్టపరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. అరెస్టు చేసిన తీరు సరికాదు. దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం కనిపించకుండా పోయింది. అది ఇప్పుడు విలపిస్తోంది. న్యాయవ్యవస్థ దాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం లేదు. మీడియా భాజపా అధికార ప్రతినిధిగా మారింది.

*- మమతా బెనర్జీ*

### దేశానికి అవమానకరం

ఇది రాజకీయ కక్షసాధింపే. సీబీఐ అధికారులు గోడలు ఎక్కి చిదంబరం ఇంట్లోకి వెళ్లడం ఏమిటి? ఇది దేశానికి అవమానకరం.

*-స్టాలిన్, డీఎంకే అధిపతి*

### వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికే..

వ్యక్తిగత, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికే చిదంబరాన్ని పీడించి, విచారణ జరుపుతున్నారు. సీబీఐ, ఈడీలను వ్యక్తిగత కక్షలు తీర్చుకొనే విభాగాలుగా మార్చారు.

*-రణదీప్ సుర్జేవాలా, కాంగ్రెస్ ప్రధాన అధికార ప్రతినిధి*

### ఇంత హైడ్రామా అవసరమా?

చట్టం తనంతట తానుగా పనిచేసుకుంటూ పోవాలి. అరెస్టు చేయడానికి ఇంత హైడ్రామా నడపడం పూర్తిగా అభ్యంతరకరం.

*-సీతారాం ఏచూరి, సీపీఎం ప్రధాన కార్యదర్శి*

### అవినీతికి కాంగ్రెస్ మద్దతు

చిదంబరాన్ని వెనకేసుకురావడం ద్వారా కాంగ్రెస్ పార్టీ అవినీతికి మద్దతు ఇచ్చినట్టయింది. దేశాన్ని దోచుకోవడమే ఆ పార్టీ విధానం. దర్యాప్తు సంస్థల వ్యవహారాల్లో మేం జోక్యం చేసుకోం.

*- ప్రకాశ్ జావ్‌డేకర్, కేంద్రప్రసార, సమాచార శాఖ మంత్రి*

### దర్యాప్తు సంస్థలకు సహకరించనందుకే అరెస్టు

హైదరాబాద్: దర్యాప్తు సంస్థలకు సహకరించకపోవడం వల్లనే చిదంబరాన్ని అరెస్టు చేయాల్సి వచ్చింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో చిదంబరం ఎవరి నుంచి, ఏ బ్యాంకు ద్వారా లంచం తీసుకున్నారన్నది నిర్ధారించే సాక్ష్యాధారాలు అన్నీ ఉన్నాయి.

*- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి*

**ఖైదీలైన కీలక నేతలు ఈనాడు.నెట్‌లో**



**శాశ్వతం కానేకాదు!**

మనిషికీ మనిషికీ మధ్య శాశ్వత శత్రుత్వం ఉంటుందన్న మాటను నేనెప్పటికీ నమ్మను! ఏ మనిషైనా ముందు తనకు తాను శత్రువుగా మారితే తప్పించి మరో మనిషిని తన శత్రువుగా భావించ లేడు.

– మహాత్మా గాంధీ

## గ్రహం అనుగ్రహం

**23-8-2019 శుక్రవారం**

శ్రీ వికారి నామ సం॥రం॥ దక్షిణాయనం
వర్ష రుతువు; శ్రావణ మాసం; బహుళ పక్షం
అష్టమి: తె.3-18 తదుపరి నవమి
కృత్తిక నక్షత్రం: రా.12-04 తదుపరి రోహిణి
అమృత ఘడియలు: రా.9-34 నుంచి 11-14 వరకు
వర్జ్యం: మ.11-38 నుంచి 1-07 వరకు
దుర్ముహూర్తం: ఉ.8-17 నుంచి 9-07 వరకు
తిరిగి మ.12-28 నుంచి 1-18 వరకు
రాహుకాలం: ఉ.10-30 నుంచి 12-00 వరకు
సూర్యోదయం: ఉ.5-47; సూర్యాస్తమయం: సా.6.19

## వాతావరణం

| ప్రాంతం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| శ్రీకాకుళం | 37.0 | 27.0 |
| గుంటూరు | 35.7 | 26.7 |
| విశాఖపట్నం | 34.2 | 23.4 |
| సూర్యాపేట | 34.0 | 27.0 |
| విజయవాడ | 34.0 | 24.6 |
| హన్మకొండ | 33.9 | 25.2 |
| హైదరాబాద్ | 33.4 | 24.0 |
| కరీంనగర్ | 32.5 | 25.0 |
| ఆదిలాబాద్ | 32.3 | 24.5 |
| తిరుపతి | 31.7 | 22.7 |
| రామగుండం | 31.0 | 25.2 |
| మెదక్ | 30.4 | 22.0 |
| నల్గొండ | 30.0 | 24.6 |
| మహబూబ్‌నగర్ | 30.0 | 22.5 |
| ఖమ్మం | 27.0 | 25.0 |

## 'చెక్ పవర్' ఉమ్మడిగా వద్దు: సర్పంచుల సంఘం

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: పంచాయతీల్లో సర్పంచి, ఉపసర్పంచికి కలిపి ఉమ్మడి చెక్ పవర్ ఇవ్వడం సరికాదని, దీన్ని తక్షణమే రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలివ్వాలని సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది. లేదంటే వచ్చే నెలలో 'చలో అసెంబ్లీ' పేరిట ఆందోళన చేపడతామని ప్రకటించింది. సంఘం నూతన రాష్ట్ర కమిటీ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించారు.

## పొగాకు దుష్ఫలితాలపై సెప్టెంబరు 1 నుంచి సరికొత్త ప్రచారాలు

ఈనాడు, హైదరాబాద్: పొగాకు ఉత్పత్తుల వాడకం కలిగించే మరణాలపై విస్తృత ప్రచారం కొత్త ఫొటోతో సహా వచ్చే నెల 1 నుంచి మొదలవుతుంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి చిత్రం వాడాలన్నదానిపై ఇప్పటికే పొగాకు ఉత్పత్తి సంస్థలతో పాటు పంపిణీదారులకు, చిల్లర వర్తకులకు, దిగుమతిదారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందజేసింది. పొగాకు ఉత్పత్తి పదార్థం పైపొర(కవర్)పై ఇక నుంచి కనీసం 85 శాతం 'హెచ్చరిక ఫొటో', ఇతర అంశాలను ముద్రించాలని ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులిచ్చింది.



## సేవా 'భాగ్య'ం

నల్గొండ జిల్లాకేంద్రానికి చెందిన గంజి భాగ్యలక్ష్మి..దిల్లీలో గురువారం జాతీయ విద్యా, వాణిజ్య సదస్సు వేదికపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్, ఎంపీ హన్స్‌రాజ్‌సింగ్ నుంచి నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ పురస్కారం అందుకున్నారు. ప్రస్తుతం ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో సహాయ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈమె.. విద్యార్థులకు పాఠాలతో పాటు సమాజంలో లక్ష్యసిద్ధికి తగినంత మానసిక సామర్థ్యం పెంపొందేలా కృషిచేస్తున్నారు.

– మోత్కూరు, న్యూస్‌టుడే

## జడ్పీపీ, ఎంపీపీ కార్యాలయాల్లో 311 ఉద్యోగాల సృష్టి

ఈనాడు, హైదరాబాద్: పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 311 కొత్త ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం సృష్టించింది. ఈ మేరకు గురువారం ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ప్రజాపరిషత్, జిల్లా పంచాయతీ అధికారులు, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల పరిధిలో పోస్టులను మంజూరు చేయాలంటూ పంచాయతీ రాజ్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. పంచాయతీ రాజ్‌శాఖ విస్తరణాధికారి (ఎక్స్‌టెన్షన్ అధికారి) పోస్టును మండల పంచాయతీ అధికారిగా మార్పు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదనలను ఆమోదిస్తూ 311 కొత్త పోస్టులను ప్రభుత్వం సృష్టించింది.

**ఇవీ పోస్టుల వివరాలు...**

| | |
|---|---|
| చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి | - 23 |
| డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి | - 23 |
| జిల్లా పంచాయతీ అధికారి | - 23 |
| డివిజనల్ పంచాయతీ అధికారి | - 40 |
| మండల పరిషత్ అభివృద్ధి అధికారి | - 101 |
| మండల పరిషత్ అధికారి | - 101 |

## ప్రత్యేక రైళ్లు మరో 2 నెలలు పొడిగింపు

అదనపు ఛార్జీలతో సికింద్రాబాద్-గువాహటి మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్ల(నంబర్లు 02513/02514)ను మరో రెండు నెలలు పొడిగించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వరంగల్, ఖమ్మం, రాయనపాడు, విశాఖపట్నం, భువనేశ్వర్, న్యూజల్పాయ్‌గుడి మీదుగా కమాఖ్య వరకు ఈ బండ్లు రాకపోకలు సాగిస్తాయి.

**ఆలేరులో ఆగనున్న బండ్లు:** ప్రయాణికుల అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కాకినాడ, సికింద్రాబాద్-తిరుపతి జనసాధారణ్ ప్రత్యేక రైళ్లను ఆలేరు స్టేషన్‌లో నిమిషంపాటు ఆపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది.

# నవయుగతో ఒప్పందం రద్దు చెల్లదు

(మొదటి పేజీ తరువాయి)

టెండర్‌ను రద్దు చేయాలని ఏపీ జెన్‌కోను ఆదేశించే అధికారం ప్రభుత్వానికి ఉండదు. మరీ ముఖ్యంగా కమర్షియల్ కాంట్రాక్ట్ విషయంలో రివర్స్ టెండర్ ప్రక్రియకు ఆదేశాలు ఇవ్వజాలదని" పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా, ఒప్పందాన్ని.. అందులోని నిబంధనలను ఏపీ జెన్‌కో విస్మరించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. చట్టం, కాంట్రాక్టు నిబంధనలు అటువంటి ఉత్తర్వులు జారీచేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం లేదని పునరుద్ఘాటించింది.

### నవయుగ విఫలమైందన్న నిర్ణయానికి రాలేం

" టెండర్ రద్దు చేయాలని 2019 జులై 1న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిస్తే.. జెన్‌కో చీఫ్ ఇంజినీర్ జులై 19న లేఖ రాస్తూ అన్నిపనుల్ని నిలిపేయాలని నవయుగను ఆదేశించారు. ఆ లేఖకు నవయుగ సమగ్ర వివరాలతో తిరుగు సమాధానం ఇచ్చింది. ఆ లేఖ ద్వారా పనుల నిర్వహణలో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని అర్థమవుతోంది. ఇంజినీరింగ్ పనుల్లో 98 శాతం, సివిల్ పనుల్లో 75 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రధానమైన యంత్ర సామగ్రి సరఫరా చేసేందుకు ఉపవిక్రేత అనుమతులు పొందారు. నిర్మాణం విషయంలోనూ పురోగతి ఉంది. నవయుగ ఇచ్చిన లేఖ పైనే ఆధారపడి అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో ఆ లేఖనే తాము పరిగణనలోకి తీసుకున్నాం. దాని ప్రకారం జల విద్యుత్ ప్రాజెక్ట్ నిర్వహణ పనుల్లో నవయుగ సంస్థ విఫలమైందనే నిర్ణయానికి రాలేం. మరోవైపు ఒప్పందాన్ని రద్దు చేస్తూ ఏపీ జెన్‌కో ఆగస్టు 18న రాసిన లేఖలో కూడా పనుల నిర్వహణలో విఫలమయ్యారనే ఆరోపణలు లేవు" అని హైకోర్టు అభిప్రాయపడింది.

### ఏజీ వాదనతో ఏకీభవించలేం

నవయుగ సంస్థ బ్యాంకు పూచీకత్తులను నగదుగా మార్చుకోకుండా జెన్‌కోను నిలువరించాలని కోరుతూ విజయవాడ కోర్టును ఆశ్రయించిందని, అదే కేసుతో ముడిపడి ఉన్న అంశంపై హైకోర్టును ఆశ్రయించటం సరికాదని ఏజీ చేసిన వాదనతో తాము ఏకీభవించటం లేదని కోర్టు పేర్కొంది.

### ఒప్పందం రద్దుకు విధానాన్ని అనుసరించలేదు

వాస్తవానికి ఒప్పందంలోని క్లాజ్ 13.1 ప్రకారం ఒప్పందం రద్దుకు నిర్దిష్ట విధానం ఉందని, ఆ విధానాన్ని జెన్‌కో అనుసరించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. "పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు ముగింపుదశకు తీసుకురావడంలో పిటిషనర్ సంస్థ విఫలమైనట్లు ఏపీ జెన్‌కో రాసిన లేఖ సారాంశంగా ఉంది. రాతి తవ్వకం చేపట్టడంలో నవయుగ ఉల్లంఘనలకు పాల్పడిందని జెన్‌కో భావించింది. దీని ప్రకారం ఒప్పందం రద్దు సరైనదిగా భావించింది. ఈ వాదన ఆకర్షణీయంగా కనిపిస్తున్నా, తగిన విధానాన్ని అనుసరించలేదు. ఏపీజెన్‌కో తీసుకున్న చర్యలు ఒప్పంద నిబంధనలకు అనుగుణంగా లేవు. ఈ నిర్ణయం పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్ట్(పీఈహెచ్‌పీ) ఒప్పందం రద్దుకు దారితీయడానికి వీల్లేదు"అని హైకోర్టు అభిప్రాయపడింది.

### తదుపరి ఆదేశాలిచ్చే వరకూ జెన్‌కో ఉత్తర్వుల సస్పెన్షన్

ప్రభుత్వ ఉత్తర్వులు... నవయుగ, జెన్‌కోల కాంట్రాక్టు నిబంధనల్ని అధిగమించేవి కాకూడదు. జలవిద్యుత్ ప్రాజెక్ట్ పనులను రీటెండర్ ప్రకటన ద్వారా ఇతరులకు అప్పగించే ప్రక్రియను నిలువరిస్తూ ఆదేశిస్తున్నాం. గతంలో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేస్తూ ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ ఆగస్టు 14న జారీచేసిన లేఖను తదుపరి ఉత్తర్వులిచ్చేంత వరకు సస్పెండ్ చేస్తున్నాం' అని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

80 మెగావాట్ల సామర్థ్యంతో 12 జలవిద్యుత్ స్టేషన్ల ఏర్పాటు కోసం ఏపీ జెన్‌కోతో 2017 డిసెంబర్ 20న తాము చేసుకున్న ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేశారని పేర్కొంటూ నవయుగ సంస్థ డైరెక్టర్ వై.రమేశ్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై మంగళవారం విచారణ చేపట్టిన న్యాయమూర్తి గురువారం మధ్యంతర ఉత్తర్వులిచ్చారు.

# పింఛను కమ్యుటేషన్ సౌకర్యం పునరుద్ధరణ

దిల్లీ: పింఛనుదార్లకు ఊరట కలిగించేలా ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కీలక నిర్ణయం తీసుకొంది. పింఛను కమ్యుటేషన్ (కొంత మొత్తాన్ని ముందుగానే తీసుకునే) సౌకర్యాన్ని పునరుద్ధరించనుంది. గతంలో ఉన్న ఈ సౌకర్యాన్ని 2009లో రద్దు చేయగా, దానిని తిరిగి అమల్లోకి తీసుకురానుంది. 2009 ముందు పదవీ విరమణ చేసి, ఒకేసారి ఏకమొత్తంలో పింఛను తీసుకోవడానికి ఐచ్ఛికాన్ని ఇచ్చిన పింఛనుదార్లకు ఈ నిర్ణయం ఉపకరిస్తుంది. కమ్యుటేషన్ అంటే... 15 ఏళ్ల పింఛనులో మూడో వంతును ఒకేసారి చెల్లిస్తారు. మిగిలిన సొమ్మే నెలవారీ పింఛనుగా వస్తుంది. 15 ఏళ్ల తరువాత మళ్లీ పూర్తిస్థాయిలో పింఛను అందుతుంది. ఈ విధానాన్ని పునరుద్ధరించడం ద్వారా దేశంలో 6.30 లక్షల మంది పింఛనుదార్లకు లబ్ధి కలుగుతుంది. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కేంద్ర ధర్మకర్తల మండలి సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి వ్రజేశ్ ఉపాధ్యాయ తెలిపారు. గతంలో ఈపీఎస్-95 పథకం కింద ప్రభుత్వ ఉద్యోగులు పదేళ్ల పింఛను మొత్తంలో మూడో వంతును పీఎఫ్ సంస్థకు అమ్ముకునే వీలుండేది. మిగిలిన మొత్తమే పింఛనుగా వచ్చేది. 15 ఏళ్ల అనంతరం మళ్లీ పూర్తిస్థాయి పింఛను లభించేది. దీనిలో మార్పులు చేయాలని విజ్ఞప్తులు రావడంతో తగిన నిర్ణయాలు తీసుకున్నట్టు వివరించారు. పీఎఫ్ నిధులను స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడంపైనా చర్చలు జరిగాయి. గుజరాత్ రాష్ట్ర పెట్రోలియం కార్పొరేషన్‌లో రూ.2,300 కోట్లను నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల రూపంలో పెట్టుబడి పెట్టడానికి కూడా అంగీకారం లభించింది.

# నల్లమలలో..

(మొదటి పేజీ తరువాయి)

దీంతోపాటు కోల్పోయే అటవీప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములను కేటాయించి, పరిహారం చెల్లించాల్సి ఉంది. అయితే 2015లోనే దరఖాస్తు చేసిన నేపథ్యంలో అటవీ అనుమతులు త్వరగానే వచ్చే అవకాశాలున్నట్లు సమాచారం.

### నల్లమలపై ప్రభావం!

ఈ ఖనిజాల తవ్వకాలు చేపడితే నల్లమల అటవీప్రాంతంపైనా, అక్కడి పర్యావరణంపైనా ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. దట్టమైన అటవీప్రాంతంతో పాటు వన్యప్రాణులకు నిలయం నల్లమల. యురేనియం అన్వేషణపై స్థానికులు, పర్యావరణవేత్తలు, రాజకీయ నేతలు ఇప్పటికే అభ్యంతరం చెబుతున్నారు. ఇప్పుడు క్వార్ట్జ్ వెలికితీతకు కూడా ప్రయత్నాలు జరుగుతుండటం వారికి ఆందోళన కలిగిస్తోంది.

### అవి దట్టమైన అడవులు కావు

క్వార్ట్జ్ కోసం ఎంపిక చేసిన ప్రాంతాలు దట్టమైన అడవులు కావని.. క్షీణించిన అటవీప్రాంతాలని.. టైగర్ రిజర్వుకు వెలుపలే ఉన్నాయని టీఎస్ఎండీసీ వర్గాలు చెబుతున్నాయి.






Popees WANTED

Popees Baby Care Products Pvt. Ltd, one of the leading infant dress manufactures in India is looking for Dynamic & Energetic candidates for the below mentioned post in Hyderabad & other Districts in Telangana State.

**AREA SALES MANAGER** – Candidates aged below 35 with minimum 4 years & above experience in the similar field with good market knowledge & ready to travel extensively with long term association can apply.

**SALES OFFICER**-Fresher or Experienced candidates aged below 30 with Good communication skill&Willingness to travel extensively with long term association can apply. Candidates Owning Four wheeler will be given Importance.

Salary & Allowances as per industry Standards. Please contact on below number & mail your resume

Ph: +91 7593939381, +91 7593939380
e-mail: hrhead@popees.com, warehousetirupur@popees.com

www.kimshospitals.com KIMS HOSPITALS

**NURSES WANTED**

KIMS Hospitals™ is the largest corporate healthcare group in Telangana & Andhra Pradesh, operating 9 multi-specialty hospitals. We are looking for the following positions at Secunderabad & Kondapur.

Fresher's / Experienced Nurses, No. of positions: 300
Qual: GNM & B.Sc (Nursing), Salary: Best in Industry.

Billing Executives: (B.Com / any other Graduates).
No. of positions: 100
Also looking for Security, F & B and Ward Boys

Walk in between 10am to 5pm at HR Dept.

Contact: 86884 39075 / 040 71226489
mail: careers@kimshospitals.co.in

Krishna Institute of Medical Sciences Ltd.
Minister Road, Secunderabad, Telangana.





ప్రత్యేక ధరకే 'ఈనాడు'లో ఉద్యోగ ప్రకటనలు

ఈనాడు
అలుగునూర్, కరీంనగర్
Cell: 90001 80623




## చందమామ అందం చూడు!

చంద్రయాన్‌-2 కెమెరాలో తీసిన చంద్రుడి తొలి చిత్రం ఇది. చంద్రుడి కక్ష్యలో ప్రతిదశనూ విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న చంద్రయాన్‌-2 మరో కీలక విన్యాసాన్ని చేపట్టింది. బుధవారం చంద్రుడి కక్ష్యలో రెండోదశకు చేరిన చంద్రయాన్‌-2లోని ఎల్‌-14 కెమెరా తొలి ఛాయాచిత్రాన్ని తీసింది. చంద్రుడి ఉపరితలానికి 2,650 కిలోమీటర్ల దూరం నుంచి తీసిన ఈ ఛాయాచిత్రంలో ఉల్కలకు సంబంధించిన శకలాలు (మేర్‌ ఓరియెంటల్‌ బేసిన్‌), నీరున్న బిలాల ముద్రలు కనిపించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు గురువారం ప్రకటించారు.

- ఈనాడు డిజిటల్‌, బెంగళూరు, శ్రీహరికోట, న్యూస్‌టుడే

# మూడు కొలువుల రేడు

- వరుసగా ప్రభుత్వ ఉద్యోగాల సాధన
- తాజాగా గురుకుల జేఎల్‌ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు
- సత్తా చాటుతున్న సిద్దిపేట జిల్లా యువకుడు

సిద్దిపేట, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో ఏదో ఒక్క కొలువు దక్కితే చాలనుకునే నిరుద్యోగులు ఎందరో. అలాంటిది వరుసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైతే ఎలా ఉంటుంది? దీనిని నిరూపిస్తున్నారు ఓ పేదింటి యువకుడు. పేదరికం ప్రతిభాపాటవాలకు అడ్డురాదని రుజువు చేస్తున్నారు సిద్దిపేట జిల్లాకు చెందిన బామండ్ల రాజు. జేఎన్టీయూ హైదరాబాద్‌ నిర్వహించిన గురుకుల జూనియర్‌ అధ్యాపక నియామక పరీక్ష (తెలుగు సబ్జెక్టు)లో నారాయణరావుపేట మండలం గుర్రాలగొందికి చెందిన రాజు రాష్ట్ర స్థాయిలో మొదటిర్యాంకు సాధించి జయకేతనం ఎగురవేశారు. పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. తండ్రి మల్లయ్య కూలీ కాగా తల్లి లక్ష్మి బీడీ కార్మికురాలు. తల్లిదండ్రులిద్దరూ నిరక్షరాస్యులే. ప్రాథమిక దశ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే రాజు చదివారు. 2017లో


బామండ్ల రాజు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తయింది. 'నీల రాజయ్య కవిత్వం- సమగ్ర పరిశీలన' అనే అంశంపై పరిశోధన (పార్ట్‌టైం) చేస్తున్నారు. 2017లో యూజీసీ నిర్వహించిన జాతీయ అర్హత పరీక్ష తెలుగు సబ్జెక్టులో పదో ర్యాంకు సాధించి జూనియర్‌ రీసెర్చ్‌ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో వెలువడ్డ మైనార్టీ గురుకుల పీజీటీ పరీక్షలోనూ రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంకు సాధించి సిద్దిపేట మైనార్టీ గురుకుల పాఠశాలలో పీజీటీగా పని చేస్తున్నారు. అదే నెలలో వెలువడిన టీఆర్‌టీ (తెలుగు) ఫలితాల్లో ఉమ్మడి మెదక్‌ జిల్లాలో 12వ ర్యాంకు పొందారు. పేదరికం వెంటాడినా... తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా జీవితంలో ఏదైనా సాధించాలనే తపన ఈ యువకుడిని ముందుకు నడిపించింది. 'ఓయూ క్యాంపస్‌లో చేరాక నా జీవితంలో ఎంతగానో మార్పు వచ్చింది. అక్కడి వాతావరణంలో చదవడం వల్ల ఈ స్థాయి ఫలితాలు సాధిస్తున్నాను' అని రాజు చెప్పారు. అద్భుత విజయాలు సాధిస్తున్న ఈ యువకుడిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు.

# భూసేకరణలో పైసలిస్తేనే పరిహారం!

- మూడు రోజులుగా అధికారులను అడ్డుకొంటున్న రైతులు
- ఏడాదిగా కార్యరూపం దాల్చని మహబూబ్‌నగర్‌ ఐటీ కారిడార్‌

మహబూబ్‌నగర్‌, ఈనాడు డిజిటల్‌: మహబూబ్‌నగర్‌ శివారులో ఐటీ కారిడార్‌ పేరుతో చేపట్టిన భూసేకరణ, పరిహారం పంపిణీ వ్యవహారం విమర్శలకు దారి తీస్తోంది. పరిహారం అందించడంలో అవినీతి జరుగుతోందని, అధికారులు డబ్బులు అడుగుతున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. మూడు రోజులుగా ఐటీ పార్కు స్థలం హద్దులను గుర్తించడానికి వెళుతున్న రెవెన్యూ, టీఎస్‌ఐఐసీ అధికారులను పలువురు లబ్ధిదారులు అడ్డుకొంటున్నారు. పరిహారం పూర్తిగా అందించకుండా పనులు ఎలా చేపడతారంటూ ఆ స్థలంలోనే షామియానా వేసుకొని ఆందోళనకు దిగారు.

మహబూబ్‌నగర్‌ పట్టణ శివారు ప్రాంతమైన ఎదిరలో 556, 607 సర్వే నంబర్లలో ఐటీ పార్కు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి మార్చి14, 2018న ఆ రెండు సర్వే నంబర్లలో ఉన్న 371.34 ఎకరాల భూమికి సంబంధించి దినపత్రికల్లో భూసేకరణ ప్రకటన ఇచ్చింది. ఈ క్రమంలోనే గతేడాది జులై 7న అప్పటి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ ఐటీ కారిడార్‌ పైలాన్‌కు శంకుస్థాపన చేశారు. భూ సేకరణకు సంబంధించి రూ.43 కోట్లు రెవెన్యూశాఖకు జమ చేశామని టీఎస్‌ఐఐసీ చెబుతోంది. ఎకరాకు రూ.12 లక్షల చొప్పున 324 మందికి పరిహారం అందజేస్తున్నామని, ఇప్పటికే 300 ఎకరాలకు సంబంధించి పరిహారం అందించామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ పంపిణీలోనే పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుందని, డబ్బులు ఇస్తేనే పరిహారం అందిస్తామని కొందరు అధికారులు చెబుతున్నారని పలువురు లబ్ధిదారులు గురువారం 'ఈనాడు- ఈటీవీ తెలంగాణ' ఎదుట ఆరోపించారు. పట్టాలో ఉన్న భూమి కంటే తక్కువ చూపి పరిహారం ఇస్తున్నారని మరికొందరు తెలిపారు. ఈ వ్యవహారంలో కొందరు అధికారులతో పాటు నేతలు కీలక భూమిక పోషించినట్లు వారు ఆరోపిస్తున్నారు. దీనిపై మహబూబ్‌నగర్‌ ఇన్‌ఛార్జి జేసీ స్వర్ణలత మాట్లాడుతూ.. పరిహారం కోసం ఎవరైనా డబ్బులు అడిగితే జిల్లా కలెక్టరు ఏర్పాటు చేసిన 'మా భరోసా' టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యుత్తు కొనుగోళ్లలో కుంభకోణం

- న్యాయమూర్తితో విచారణ జరిపించాలి
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌ డిమాండ్‌

ఈనాడు, హైదరాబాద్‌: తెలంగాణ ప్రభుత్వం జరిపిన విద్యుత్తు కొనుగోళ్ల ఒప్పందంలో భారీ కుంభకోణం జరిగిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌ ఆరోపించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యుత్‌ స్కాం కంటే అతిపెద్దదని వ్యాఖ్యానించారు. వాస్తవాలు వెలుగులోకి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కప్పిపుచ్చుతున్నారని అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో లక్ష్మణ్‌ మాట్లాడుతూ.. తెరాస సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే దీనిపై న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్‌ చేశారు. విద్యుత్తు కోతలున్నాయంటూ దేశంలో సమగ్ర విద్యుత్తు విధానం రావాలన్న పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్‌ కొత్త నాటకానికి తెరలేపారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ సోలార్‌ విధానంలో యూనిట్‌ విద్యుత్తు రూ.4.30కి ఇస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచి పక్కన పెట్టిందని దీనికి కారణం ఆ టెండర్లలో కమీషన్లు రావనే అన్నారు. 2015లో ఇండియా బుల్స్‌తో యూనిట్‌కు రూ.5.50 చొప్పున రాత్రికిరాత్రి కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంపై ఆర్థికభారం వేసిందని దుయ్యబట్టారు. కాజీపేటలో పీరియాడికల్‌ ఓవర్‌హాలింగ్‌ వర్క్‌షాప్‌ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించడంలో మూడేళ్లుగా జాప్యం చేస్తోందని, దీంతో ఆ రైల్వే ప్రాజెక్టు ఇతర రాష్ట్రాలకు తరలిపోయే ప్రమాదం ఉందని లక్ష్మణ్‌ ఆందోళన వ్యక్తం చేశారు.


నందీశ్వర్‌గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌. పక్కన పేరాల శేఖర్‌రావు

### పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌

పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌.. లక్ష్మణ్‌ సమక్షంలో గురువారం భాజపాలో చేరారు. సదాశివపేట మున్సిపల్‌ మాజీ ఛైర్మన్‌ రామాగౌడ్‌, పటాన్‌చెరు, వికారాబాద్‌, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్‌, సిరిసిల్ల, మంచిర్యాల నియోజకవర్గాలకు చెందిన పలువురు కాంగ్రెస్‌, తెదేపా నేతలు కమలదళంలో చేరారు.

## పోలీసుల అదుపులో కలుషిత జలాల పార్శిల్‌ బాధ్యుడు!

రెజిమెంటల్‌బజార్‌, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్‌, డీజీపీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ కవిత, మాజీ మంత్రి హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు పలువురు మంత్రులు, ప్రముఖులకు కలుషిత జలాల నమూనాలను పార్శిల్‌ చేసిన వ్యవహారంలో ఎట్టకేలకు సంబంధిత వ్యక్తిని ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. పార్శిళ్లను ఎందుకు పంపాడనే కోణంలో దర్యాప్తు సాగుతున్నట్లు సమాచారం. ప్రముఖుల పేర్లతో పార్శిళ్లను పంపించడంతో ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టాస్క్‌ఫోర్స్‌ ప్రత్యేక బృందాలు సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టాయి. చివరకు టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.


ఎలుగుబంటిని తరలిస్తున్న అటవీశాఖ సిబ్బంది

### భయపెట్టిన భల్లూకం..

బల్లార్ష, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని చంద్రపూర్‌ జిల్లాలో బల్లార్‌పూర్‌లో గురువారం వేకువజామున ఎలుగుబంటి స్వైరవిహారం చేసింది. బల్లార్‌పూర్‌లోని గాంధీచౌక్‌లో ఎలుగుబంటి సంచరించడంతో కాలనీవాసులు భయాందోళనకు గురై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది ఎలుగుబంటిని పట్టుకొని వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి తరలించారు.

## పరిపాలనలో సమూల మార్పులకు జనతా జనార్దన్‌ యాప్‌ సీఎస్‌

ఈనాడు, హైదరాబాద్‌: పరిపాలనలో మార్పులు తీసుకొచ్చేలా జనతా జనార్దన్‌ పేరిట మొబైల్‌ అప్లికేషన్‌ రానుందని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి ట్విటర్‌లో తెలిపారు. పౌరులకు సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు మంచి ప్రణాళికలు రూపొందించి విధులు నిర్వర్తించేందుకు ఉపకరిస్తుందని వెల్లడించారు. ఇది కేంద్ర ప్రభుత్వ యాప్‌ అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## ఇస్రో ఛైర్మన్‌ శివన్‌కు కలాం అవార్డు

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు ప్రభుత్వం ప్రకటించిన అబ్దుల్‌ కలాం పురస్కారాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్‌ శివన్‌ గురువారం ముఖ్యమంత్రి పళనిస్వామి నుంచి స్వీకరించారు. అంతరిక్ష పరిశోధనల్లో ఉత్తమ సేవలకు ఈ పురస్కారాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చెన్నై సెయింట్‌ జార్జి కోటలో సీఎం పలువురికి పురస్కారాలను ప్రదానం చేశారు. శివన్‌ హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి పళనిస్వామి నుంచి శివన్‌ అందుకున్నారు.

# శిలీంధ్రాల వ్యాధి బాధితులకు ఉపశమనం

- నోటి మాత్రల ద్వారా ఔషధం తీసుకునే అవకాశం
- హైదరాబాద్‌ ఐఐటీ పరిశోధకుల ముందడుగు

ఈనాడు, సంగారెడ్డి: శిలీంధ్రాల వల్ల కలిగే వ్యాధులను సమర్థంగా ఎదుర్కొనేలా ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన పరిశోధకులు ముందడుగు వేశారు. నోటి మాత్రల రూపంలో తీసుకున్న ఔషధం కొద్ది కొద్దిగా శరీరంలోకి విడుదలయ్యే విధానాన్ని వీరు కనిపెట్టారు. దీనివల్ల ఔషధాన్ని పూర్తిస్థాయిలో సమర్థంగా వినియోగించుకునే అవకాశంతో బాధితులకు ఉపశమనం లభిస్తుంది. వీరి పరిశోధన ఫలితాలు 'నానో స్ట్రక్చర్స్‌, నానో ఆబ్జెక్ట్స్‌' జర్నల్‌లో ఇటీవల ప్రచురితమయ్యాయి. ఫంగల్‌ ఇన్ఫెక్షన్లతోపాటు కాలా అజార్‌(బ్లాక్‌ ఫీవర్‌) చికిత్స కోసం ఆంఫోటెరిసిన్‌ బి ఔషధాన్ని వాడుతుంటారు. ఇది ఖర్చుతో కూడుకున్నది కావడంతోపాటు శరీరానికి అందే శాతం చాలా తక్కువగా ఉంటుంది. దీంతో ఇంజక్షన్‌ రూపంలో తీసుకుంటే అది సమర్థంగా ఇన్ఫెక్షన్లను తగ్గించలేకపోతున్న పరిస్థితి. ఈ క్రమంలో నోటి మాత్రల రూపంలో తీసుకునే ఔషధం నియంత్రిత పద్ధతిలో కొద్ది కొద్దిగా విడుదలయ్యేలా ఐఐటీ హైదరాబాద్‌ కెమికల్‌ ఇంజినీరింగ్‌ విభాగానికి చెందిన ఆచార్యులు డాక్టర్‌ సప్తర్షి మజుందార్‌, డాక్టర్‌ చంద్రశేఖర్‌శర్మలు పరిశోధనలు సాగించారు. డాక్టర్‌ అనిందితా లాహా, పరిశోధక విద్యార్థిని మృణాళిని ఇందులో భాగస్వాములయ్యారు.



నానోఫైబర్‌ ఓరల్‌ ట్యాబెట్లు(ఏ) ఉంచిన చోట 7 రోజులైనా శిలీంధ్రాల పెరుగుదల లేదు(చిత్రంలో ఎడమవైపు)... దానిని ఉంచని మరో శాంపిల్‌(బీ)లో శిలీంధ్రాలు పెరిగినట్లు కనిపిస్తోంది ఇలా (చిత్రంలో కుడివైపు)

నానోఫైబర్‌ మాత్రల రూపకల్పనలో భాగస్వాములైన పరిశోధకులు


చంద్రశేఖర్‌శర్మ | సప్తర్షి మజుందార్‌ | మృణాళిని | అనిందితా లాహా

### జెలటిన్‌ పాలిమర్‌ను ఉపయోగించి...

ఆహార, ఔషధ రంగాల్లో విస్తృతంగా వినియోగిస్తున్న జెలటిన్‌ పాలిమర్‌ను వీరు ఎంచుకున్నారు. అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ ఈ పాలిమర్‌ను ఆమోదించింది. ఈ పాలిమర్‌లో ఆంఫోటెరిసిన్‌ బి ఔషధాన్ని ఉంచి ఎలక్ట్రోస్పిన్నింగ్‌ విధానం ద్వారా నానో ఫైబర్స్‌ను అభివృద్ధి చేశారు. వీటిని క్రాస్‌లింక్‌ చేసిన అనంతరం మాత్రలుగా తయారు చేశారు. ఇలా నానోఫైబర్స్‌ను క్రాస్‌లింక్‌ చేయడం వల్ల మాత్రలో ఉండే ఔషధం కొద్దికొద్దిగా పది రోజులు వరకు రక్తంలోకి విడుదలవుతూనే ఉంటుందని డాక్టర్‌ చంద్రశేఖర్‌ శర్మ వివరిస్తున్నారు. దీనివల్ల ఫంగల్‌ ఇన్ఫెక్షన్లను సమర్థంగా నివారించడానికి వీలవుతుంది. ఈ నానోఫైబర్‌ మాత్రలను శరీరంలోని పీహెచ్‌ను తట్టుకునేలా రూపొందించారు. మన దేశంలోని బిహార్‌, ఝార్ఖండ్‌, పశ్చిమ్‌ బెంగాల్‌, ఉత్తర్‌ప్రదేశ్‌ రాష్ట్రాల్లో వెనకబడిన ప్రాంతాల్లో బ్లాక్‌ ఫీవర్‌ తీవ్రత ఎక్కువగా ఉంటోందని పరిశోధకులు చెబుతున్నారు. అలాంటి వారికి వీరి ప్రయోగం ద్వారా మేలు చేకూరనుంది. ఈ మేరకు ఐఐటీ వర్గాలు గురువారం ఒక ప్రకటనను విడుదల చేశాయి.


## SUSHEE INFRA & MINING LIMITED
### USED RUNNING EQUIPMENT FOR SALE

| S.No | Equipment Details | Model | Manufacture Year | Nos. |
|---|---|---|---|---|
| 1 | Volvo Tippers | FMX440 | 2014 | 35 |
| 2 | Bharath Benz Tippers | 3143 CM | 2015 | 5 |
| 3 | Bharath Benz Tippers | 3143 CM | 2016 | 20 |
| 4 | Bharath Benz Water tanker | 3128 | 2016 | 2 |
| 5 | Tata water tanker | 2518 | 2016 | 2 |
| 6 | Tata Diesel tanker | 2518 | 2016 | 2 |
| 7 | MAN Water Tanker | 25.280 CLA | 2015 | 3 |
| 8 | CAT Dozer | D8R | 2016 | 2 |
| 9 | CAT Dozer | D6R | 2016 | 1 |
| 10 | CAT Grader | 14M | 2016 | 1 |
| 11 | Komatsu Dozer | D-65 | 2008 | 4 |
| 12 | Komatsu Dozer | D-85 | 2015 | 1 |
| 13 | Volvo Excavators | EC 480-DL | 2015 | 13 |
| 14 | Tata Hitachi Excavator | Zx450 H | 2014 | 3 |
| 15 | Schwing Concrete Pump | BP-350 | 2007-2012 | 2 |
| 16 | Schwing Concrete Pump | SP-1200 | 2014 | 1 |
| 17 | Schwing Concrete Pump | SP-1800 | 2016 | 1 |

Contact Nos. 98666 33044. Land line No.040-44337879,
E-Mail Id : equipment@susheeinfra.com


## ఆ అధికారం కలెక్టర్లకు లేదు

### మోనోక్రోటోపాస్‌ విక్రయాల నియంత్రణపై హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్‌: ఒకసారి అనుమతి మంజూరై డీలర్‌షిప్‌ జారీ చేసిన పురుగు మందుల విక్రయాల నిషేధం, నియంత్రించే అధికారం కలెక్టర్లకు లేదని హైకోర్టు పేర్కొంది. మోనోక్రోటోపాస్‌ విక్రయాలను నియంత్రిస్తూ ఆదిలాబాద్‌ కలెక్టర్‌ ఇచ్చిన ఆదేశాల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మండల వ్యవసాయాధికారి చీటి (ప్రిస్క్రిప్షన్‌) ఉంటే తప్ప రైతులకు మోనోక్రోటోపాస్‌ విక్రయించరాదంటూ ఆదిలాబాద్‌ కలెక్టర్‌ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదిలాబాద్‌ ఆగ్రో డీలర్స్‌ అసోసియేషన్‌ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్‌ పి.నవీన్‌రావు విచారణ చేపట్టగా పిటిషనర్‌ తరఫున సీనియర్‌ న్యాయవాది ఎస్‌.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ కలెక్టర్‌ పరిధిని దాటి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఒక రకమైన పంటకే మందును వాడాలని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వ తరఫు న్యాయవాది కె.దుర్గారెడ్డి వాదనలు వినిపిస్తూ ఇది ప్రమాదకరమైందని, కేవలం పత్తి పంటకే వాడాలని, అయితే కాయగూరలు వంటి పంటలకు వినియోగిస్తుండటంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. దీని విక్రయాలపై నియంత్రణ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి కలెక్టర్‌కు ఆ పరిధిలేదంటూ వాటి అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

## టీఎస్‌సెట్‌ ఫలితాల ప్రకటన నేడు

ఈనాడు, హైదరాబాద్‌: టీఎస్‌ సెట్‌-2019 ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయి. ఫలితాల కోసం www.telanganaset.org, www.osmania.ac.in వెబ్‌సైట్లలో చూడవచ్చని అధికారులు తెలిపారు.






# ఈనాడు

## గురువులకు సరైన ఒరవడి

దక్షత కలిగిన ఉపాధ్యాయుడు- లక్షలాది జ్ఞానదీపాల్ని వెలిగించగల దీప్తిశిఖ. అంతకుమించి, అసంఖ్యాక శిష్యుల్ని సవ్య జీవనపథంలోకి మళ్ళించగల అద్భుత చేతన! ఏ దేశ భవితవ్యమైనా తరగతి గదిలోనే రూపుదిద్దుకొంటుందన్నది ఎంత నిజమో, రేపటి పౌరుల్ని జాతివజ్రాలుగా సానపట్టాల్సింది గురువులేనన్నదీ అంతే సత్యం. పాఠశాలల్లో మేలిమి బోధన ఒనగూడేందుకు ఉపాధ్యాయులు శిక్షణ పొంది తీరాల్సిందేనంటూ విద్యాహక్కు చట్టాన్ని కేంద్రం సవరించిన రెండేళ్ల తరవాతా కంతలు వెక్కిరిస్తున్నాయి. ఈ తరుణంలో, దేశవ్యాప్తంగా సుమారు 42లక్షల మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించడానికి ఉద్దేశించిన బృహత్ కార్యక్రమానికి కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఎన్నడగ్గ చొరవ కనబరచింది. బోధన సిబ్బందికి మెలకువలు అలవరచి, విద్యార్థులకు మెరుగైన పాఠాలు అందించడమే లక్ష్యంగా రూపొందిన 'నిష్ఠ'కు రెండంచెల శిక్షణ బృందాలు అత్యంత కీలకమంటున్నారు. ఎన్‌సీఈఆర్‌టీ (జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి), ఎన్ఐఈపీఏ (జాతీయ విద్యా ప్రణాళిక పాలన సంస్థ), కేంద్రీయ విద్యాలయ సంఘటన్, నవోదయ విద్యాలయ సమితి తదితరాల నుంచి ఎంపికైన 120మంది నిష్ణాతులు రాష్ట్రస్థాయిలో 33,120 మందికి ఒరవడి దిద్దేలా పథకం రచించారు. వారు దేశం నలుమూలలా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సారథులతోపాటు రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి విద్యాశిక్షణ సంస్థల సిబ్బందికి సమన్వయకర్తలకు నిర్ణీత మెలకువలు అలవరచాల్సి ఉంటుంది. విద్యాపరమైన క్రీడలు, ప్రహేళికలు, స్ఫూర్తిదాయక భేటీల రూపేణా ఈ భారీ శిక్షణ కసరత్తు కదం తొక్కాలని కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ అభిలషిస్తోంది. ఈ ఏర్పాటుతోనే లక్షలాది ఉపాధ్యాయులకు ప్రామాణిక శిక్షణ ఒంటపడుతుందా? ప్రాథమిక విద్యాబోధనలో విశేష ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్న దేశాల అనుభవాలనుంచి విలువైన పాఠాలు స్వీకరించే యత్నం అసలు జరిగిందా?

దేశవ్యాప్తంగా 15 లక్షలకు పైగా పాఠశాలలతో ప్రాథమిక విద్యారంగం కంటికి నదరుగా కనిపిస్తున్నా- బడి చదువుల ప్రమాణాల పరంగా ఇండియా యాభై సంవత్సరాలు వెనకబడి ఉందని యునెస్కో అధ్యయన పత్రం మూడేళ్ల క్రితం నిగ్గుతేల్చింది. మౌలిక వసతులు మొదలు బోధన సిబ్బంది వరకు అన్నింటా లోటుపాట్లను అది సూటిగా తప్పుపట్టింది. వెతికి పట్టుకోవాలే గాని ప్రతి తరగతి గదిలో ఓ సీవీ రామన్, జగదీశ్ చంద్రబోస్, హర్‌గోవింద్ ఖొరానా దొరుకుతారన్న ఉద్ఘాటనలతో మోతెక్కించిన పాలకులు సార్వత్రిక ఉచిత నిర్బంధ విద్యాచట్టం తెచ్చినా ఒరిగిందేమీ లేదు! దేశంలో ఉపాధ్యాయ విద్యావిధానం ఏ తీరుగా ఉండాలో కొఠారీ కమిషన్, ఛటోపాధ్యాయ కమిటీ, యశ్‌పాల్ కమిటీ వంటివి ఎన్నో హితవు పలికినా- గురుబ్రహ్మలను తీర్చిదిద్దాల్సిన కర్తవ్య పాలన ప్రభుత్వాలకు పరగడుపున పడిపోయింది. ప్రాథమిక స్థాయి బోధన సిబ్బందిలో దాదాపు 11 లక్షల మంది ప్రామాణిక అర్హతలు, శిక్షణ లేనివారేనన్న రాష్ట్ర ప్రభుత్వాల ప్రమాణపత్రాలు పరిస్థితి తీవ్రతను ప్రస్ఫుటీకరించాకనే- మోదీ తొలి దఫా ఏలుబడిలో దిద్దుబాటు చర్యలు మొదలయ్యాయి. మహారాష్ట్రలో మూడొంతులకు పైగా, బిహార్‌లో 72 శాతం, అసోమ్‌లో 64 శాతం మేర ప్రాథమిక పాఠశాలల్లో గురువులకు నిర్దేశిత అర్హతలు లేనేలేవన్నది దిగ్భ్రాంతపరచే యథార్థం. సహజంగానే ఇది ప్రమాణాల్ని కుళ్లబొడిచి పునాది చదువుల్ని గుల్లబారుస్తోంది. ఈ దుస్థితికి విరుగుడుగా అత్యుత్తమ ఉపాధ్యాయ విద్య అందించే ప్రత్యేక సంస్థ అవతరించాలన్న సిఫార్సుల వెలుగులో ఇన్నాళ్లకు 'నిష్ఠ' పట్టాలకు ఎక్కుతోంది. అన్నివిధాలా యోగ్యుడైన గురువే శిష్యుల ఆసక్తి, సహజ బలిమిని గుర్తెరిగి వారి భవిష్యత్తుకు వన్నెలద్దగలిగేది. ఆ తరహాలో ఉపాధ్యాయుల్ని తీర్చిదిద్దేలా ప్రభుత్వం సకల విధ జాగ్రత్తలూ తీసుకోవాల్సి ఉంది!

ప్రపంచంలోనే అత్యుత్తమ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన ప్రాథమిక విద్య గరపడంలో ఫిన్లాండ్, హాంకాంగ్, సింగపూర్, దక్షిణ కొరియా ప్రభృత దేశాలు పోటీపడుతూ మానవ వనరులకు పదును పెట్టుకుంటున్నాయి. ఎప్పటికప్పుడు బోధన సిబ్బంది వృత్తి నైపుణ్యాలకు వన్నెలద్దడానికి అగ్ర ప్రాధాన్యమిస్తున్న జపాన్, జర్మనీ, చైనా వంటివి బాధ్యతాయుత జాతి నిర్మాణానికి తమదైన భాష్యం చెబుతున్నాయి. వైద్య నిపుణులతో సమానంగా ఉపాధ్యాయులకు వేతనాలు, నిరంతర శిక్షణలు, పరీక్షలతో వారిని పోనుపోను మరింత రాటుతేలుస్తుండటమే- వాటి విజయ రహస్యం! దేశంలో ప్రస్తుతం ఉపాధ్యాయుల సంఖ్య 85 లక్షలని, అది ఫిన్లాండ్ మొత్తం జనాభాకన్నా అధికమంటున్న కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ- గురువుల సమస్యల్ని చక్కదిద్ది వారి సంక్షేమంపై దృష్టి పెట్టడమే అభిమతమంటోంది. 2030 సంవత్సరం నుంచి నాలుగేళ్ల బియ్యీడీ కోర్సులు అందుబాటులోకి తేవడం ద్వారా ఉపాధ్యాయ విద్యలో సమూల మార్పులు లక్షిస్తున్న కేంద్రం, క్షేత్రస్థాయి స్థితిగతుల్ని ఆకళింపుకుని ముందడుగేయాలి. ఖాళీల భర్తీ, నూతన నియామక అవసరాలకు తగ్గట్లు 19వేల ఉపాధ్యాయ శిక్షణ సంస్థల పరిపుష్టీకరణ ఊపందుకోవాలి. లక్ష వరకు ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఒక్కరే అయిదు తరగతుల వారికీ అన్ని సబ్జెక్టులూ బోధించాల్సిన దురవస్థపై వేటువేయాలి. చదువులకు చెదలు పడుతున్నా ఏళ్ల తరబడి పట్టించుకోని ప్రభుత్వాల అలసత్వం మూలాన జాతి ఇప్పటికే భారీగా నష్టపోయింది. అట్టడుగు నుంచీ విద్యాబోధన గాడినపడి, ఉన్నత చదువుల్లోనూ స్థిరమైన మెరుగుదల సాధ్యమైన నాడు- మానవాభివృద్ధి సూచీలో దేశం సగర్వంగా తలెత్తుకోగలుగుతుంది!

# కాటేస్తున్న కాలుష్య ధూమం!

## బొగ్గు ఆధారిత విద్యుత్‌తో పెనుముప్పు

**బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలపై పరిశోధనలు సాగిస్తున్న అంతర్జాతీయ శాస్త్రవేత్తలు క్రిస్టాఫర్ ఒబెర్‌షెల్ఫ్, సౌందరమ్ రమంథన్‌లను 'ఈనాడు' కలుసుకుంది. వాతావరణంలోకి బొగ్గుపులుసు వాయువు, సల్ఫర్ డయాక్సైడ్‌ల విడుదలతో ఎదురవుతున్న దుష్ఫలితాలపై వారితో 'ఈనాడు' ప్రతినిధి సత్యపాల్ మేనన్ ముఖాముఖి.**

నల్ల బంగారం భయపెడుతోంది. విద్యుదుత్పత్తిలో కీలక ధాతువుగా అక్కరకొచ్చే బొగ్గు విషధూమంగా మారి మనిషి మనుగడకు ముప్పు తెస్తోంది. దేశ విద్యుదవసరాలు నెరవేర్చే క్రమంలో అత్యధికంగా బొగ్గుపై ఆధారపడటం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి శాపంగా మారుతోంది. 2016-17 మధ్య కాలంలో 50 కోట్ల టన్నుల బొగ్గు వనరును మసి చేసిన మనం- మరి కొన్నేళ్లలో ఏటా వంద కోట్ల టన్నుల బొగ్గును భగ్గుమనిపించే స్థాయికి చేరుకోనున్నామన్న అధ్యయన నివేదికలు గుండెల్ని గుబేలుమనిపిస్తున్నాయి. దేశవ్యాప్త విద్యుదుత్పత్తి కేంద్రాల్లో బొగ్గును మండించి నడుపుతున్నవే 72శాతం మేర ఉన్నాయి. బొగ్గు ఆధారిత కేంద్రాల ద్వారా 2023నాటికి దేశంలో 68 శాతం విద్యుత్తును ఉత్పత్తి చేయగల స్థితిలో ఉంటామని, అదే 2050కి ఆ పరిమాణం 55శాతానికి తగ్గుతుందని 'నీతి ఆయోగ్' ఇటీవలి విడుదల చేసిన నివేదిక చాటుతోంది. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గుపై అతిగా ఆధారపడితే భవిష్యత్తు భయానకమవుతుంది. బొగ్గుతో నడిచే కేంద్రాలు బొగ్గుపులుసు వాయువు విడుదలకు కారణమవుతున్నాయి. దానివల్ల సల్ఫర్ డయాక్సైడ్ (ఎస్‌ఓ2), నైట్రస్ ఆక్సైడ్, మెర్క్యూరీ వంటి విష రసాయనాలు గాలిలో చేరి భూగోళాన్ని వేడెక్కిస్తున్నాయి. మనిషి బతుకును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఆస్తమా, బ్రాంకైటిస్ సహా అనేక రకాల తీవ్రమైన శ్వాసకోశ, హృద్రోగ నాడీ సంబంధ, జీర్ణకోశ సమస్యలు చుట్టుముడుతున్నాయి. రసాయన వర్షాలకు, వ్యవసాయ విధ్వంసానికి, పర్యావరణ సమతౌల్యం చిందరవందర కావడానికి బొగ్గుతో నడిచే విద్యుత్ కేంద్రాలు కారణమవుతున్నాయి. ప్రపంచంలో అత్యధిక బొగ్గు నిల్వలున్న దేశాల్లో భారత్‌ది అయిదో స్థానం. మన దేశంలో 64శాతం బొగ్గు విద్యుదుత్పత్తికే ఖర్చవుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల విస్తరణ చెప్పుకోదగిన స్థాయిలో లేని ప్రస్తుత పరిస్థితుల్లో- భవిష్యత్తు భయపెడుతోంది. విద్యుత్ ఉత్పత్తిదారులు ఉపయోగిస్తున్న కాలం చెల్లిన సాంకేతిక పరిజ్ఞానంవల్ల పోగవుతున్న బూడిద పర్యావరణానికి తీరని బెడదగా మారుతోంది. దేశీయ బొగ్గు ధర తక్కువ కాబట్టి విద్యుత్ కేంద్రాల నిర్వాహకులు నాణ్యమైన బొగ్గు దిగుమతిపై దృష్టి పెట్టడం లేదు. అత్యాధునిక ఇంధన వాయు (ఫ్లుగ్యాస్) శుద్ధి పద్ధతులను ఉపయోగించి చైనా 'ఎస్‌ఓ2'ను 75శాతం తగ్గించుకోగలుగుతోంది. మరోవంక గతంతో పోలిస్తే భారత్‌లో కాలుష్య ధూమంలో 'ఎస్‌ఓ2' పరిమాణం 50శాతం మేర పెరగడం గమనార్హం. వాతావరణంలోకి బొగ్గుపులుసు వాయువు, సల్ఫర్ డయాక్సైడ్‌లు విచ్చలవిడిగా వెలువడుతున్న ఈ దురవస్థకు అంతం పలకడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద సవాలు.


క్రిస్టాఫర్ ఒబెర్‌షెల్ఫ్

**ప్రశ్న:-** కర్బన, సల్ఫర్ డయాక్సైడ్ విష ఉద్గారాల విడుదలలో ప్రపంచ దేశాల జాబితాలో భారత్ ముందు వరుసలో ఉంటోంది. ఇందుకు కారణాలేమిటి?

**క్రిస్టాఫర్ ఒబెర్‌షెల్ఫ్:-** ఎస్‌ఓ2 ఉద్గారాల విడుదలకు సంబంధించిన ప్రమాణాలు భారత్‌లో అరకొరగా ఉన్నాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ రంగంపై ప్రభుత్వాలకూ ముందు చూపు కొరవడటంతో సమస్య సంక్లిష్టమవుతోంది. నిజానికి ఉద్గారాల విడుదలపై ప్రమాణాలను అంతా అయ్యాక చిట్టచివర రూపొందించిన దేశాల్లో భారత్ ఒకటి. వాయు కాలుష్యాన్ని భారత్ చాలా తేలిగ్గా తీసుకుంది. మరోవంక దేశవ్యాప్తంగా ప్రాంతాలు, స్థాయీభేదాలతో నిమిత్తం లేకుండా వాయుకాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటేస్తూనే ఉంది. విస్తృత ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు తక్షణం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాలి.

**సౌందరమ్ రమంథన్:-** బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఎనిమిదో దశకంలో తొలిసారిగా నియంత్రణలు తీసుకువచ్చారు. ప్రజల కనీసావసరాలు తీర్చేందుకు ఏదోరకంగా విద్యుత్తును ఉత్పత్తి చేయడమే ప్రాథమ్యంగా అప్పటి ప్రభుత్వాలు వ్యవహరించాయి. బొగ్గును మండించిన తరవాత పోగుబడే వ్యర్థ రేణువులు, బూడిదపై మాత్రమే అప్పట్లో నియంత్రణలు విధించారు. క్రమంగా దేశంలో బొగ్గు ఆధారిత భారీ విద్యుత్ కేంద్రాలు విస్తరించాయి. తొమ్మిదో దశకంలో నిబంధనలు పునః సమీక్షించారు. విద్యుత్ ప్లాంట్ల నుంచి కాలుష్య ధూమాన్ని బయటకు పంపే 'చిమ్నీ' బాగా ఎత్తుగా ఉండాలని తీర్మానించారు. 'చిమ్నీ' ఎంత ఎత్తుగా ఉంటే సల్ఫర్ డయాక్సైడ్, నత్రజని వాయువులు అంత త్వరగా వాతావరణంలో కలిసి పలచబడిపోతాయన్నది నాటి అంచనా. సహస్రాబ్ది తొలి దశలో ప్రైవేటీకరణ ఊపందుకుంది. విద్యుదుత్పత్తిని రెట్టింపు చేయాలన్న లక్ష్యాల నేపథ్యంలో ప్రభుత్వం కాలుష్య ఉద్గారాల విడుదలపై నియంత్రణలను కఠినతరం చేసింది. బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు 2003నుంచి పర్యావరణ అనుమతులను ప్రభుత్వం తప్పనిసరిగా మార్చింది. నియంత్రణలు పకడ్బందీగా అమలు చేస్తున్న చోట్ల ఉద్గారాలు తగ్గుముఖం పట్టినప్పటికీ- మిగిలిన ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకరంగా విస్తరిస్తోంది. ఉద్గారాల విడుదలపై సరికొత్త పరిమితులు విధించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.



నిబంధనలు, పరిమితుల మాట ఎలా ఉన్నా వాటిని నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థలు కొరవడితే మాత్రం పర్యవసానాలు ప్రమాదకరంగా ఉంటాయి.

**ప్రశ్న:-** కాలుష్య ఉద్గారాల వల్ల తలెత్తే ఆరోగ్య సంబంధ సమస్యలేమిటి?

**సీఓ:-** వాతావరణంలోకి ఎస్‌ఓ2 విడుదలవల్ల కురిసే ఆమ్ల వర్షాలు చెట్టుచేమకు చేటు తెస్తాయి... అడవులకు కోతపెడతాయి! భవనాల పటిష్ఠతనూ దెబ్బతీస్తాయి. ఎస్‌ఓ2 గాలిలో కలిసి ఏదో ఒక స్థాయిలో ఘనీభవించి, కాలుష్య రేణువులుగా మారి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తుంది. ఈ తరహా వాయు కాలుష్యంవల్ల కాలేయ సమస్యలు (కాలేయ క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు వంటివి), గుండెకు సంబంధిత ఇబ్బందులు విస్తరిస్తాయి.

**ఎస్ఆర్:-** సీ-స్టెప్ అనే స్వతంత్ర పరిశోధన సంస్థ ఇటీవల ఒక అధ్యయనం నిర్వహించింది. ప్రస్తుత పరిస్థితే కొనసాగితే 2015-2030 మధ్యకాలంలో 3.2 లక్షల మరణాలు సంభవిస్తాయని, 5.2 కోట్ల మంది అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చేరతారని, 126 కోట్ల పనిదినాలు అయిపులేకుండా పోతాయని అది తేల్చింది. అయితే మా అంచనాల ప్రకారం పరిస్థితి ఇంతకంటే ఘోరంగా ఉండవచ్చు.

**ప్రశ్న:-** ఎస్‌ఓ2 పరిమాణం అత్యధికంగా ఉన్న దేశీయ బొగ్గును విద్యుత్ కేంద్రాల్లో ఉపయోగించడమే ఈ సమస్యలకు కారణమా? విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న బొగ్గు (ఎస్‌ఓ2 తక్కువ స్థాయిలో ఉన్న)ను ఉపయోగిస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందా?

**సీఓ:-** అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చినప్పుడు భారతీయ బొగ్గులో సల్ఫర్ తక్కువగానే ఉంటుంది. అయితే ఇతరేతర కారణాలవల్ల దేశీయ బొగ్గు గరిష్ఠ ఎస్‌ఓ2 ఉద్గారాలకు కారణమవుతోంది. దేశీయ బొగ్గు తాపన విలువ కనిష్ఠం. ఇక్కడి బొగ్గు సులభంగా మండిపోతుంది. దానినుంచి విడుదలయ్యే బూడిద కూడా ఎక్కువే. కాబట్టి మామూలుగా కన్నా ఎక్కువ బొగ్గును మండిస్తే తప్ప విద్యుత్తు తయారుకాని పరిస్థితి! దీనివల్ల దేశంలో వాయు కాలుష్యం పెరుగుతోంది. శుద్ధి చేసిన బొగ్గు(కోల్ వాషింగ్)ను వాడటంవల్ల ఈ సమస్యలు తగ్గుతాయి. భారతీయ బొగ్గును శుద్ధి చేయడం కష్టం. మరోవంక దేశ విద్యుత్తు కేంద్రాల్లో ఇంధన వాయు శుద్ధి వ్యవస్థలు పరిమితంగా ఉన్నాయి. ఈ వ్యవస్థలు అందుబాటులో ఉంటే సల్ఫర్ పరిమాణం ఎక్కువగా ఉన్న బొగ్గునుంచి వెలువడే ఉద్గారాలను 95శాతం మేర తగ్గించవచ్చు.

**ఎస్ఆర్:-** కనిష్ఠ సల్ఫర్, అధిక కెలొరిఫిక్ విలువగల బొగ్గుకు ప్రాధాన్యం ఎక్కువ. దిగుమతి చేసుకున్న బొగ్గులో సల్ఫర్ ఎక్కువగా ఉన్నప్పటికీ- దాని కెలొరిఫిక్ విలువ సైతం గరిష్ఠం కావడం అనుకూలించే విషయం. ఫలితంగా తక్కువ పరిమాణంలో బొగ్గును మండించినా అధిక ఉష్ణం విడుదలవుతోంది. మా పరిశీలన మేరకు విద్యుత్ కేంద్రాల్లో ఏ బొగ్గు (భారతీయ లేదా దిగుమతి చేసుకున్న)ను ఉపయోగించినా విడుదలయ్యే ఉద్గారాల పరిమాణం మాత్రం 1500-2500 ఎం.జి.ల మధ్య ఉంటోంది.


సౌందరమ్ రమంథన్

**ప్రశ్న:-** కొందరు మినహా- విద్యుత్ కేంద్రాల నిర్వాహకులు సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి, పాడుబడిన సాంకేతిక పరికరాలను పక్కనపెట్టి కొత్తవి సమీకరించుకోవడానికి ఎందుకు ఉత్సాహం చూపడం లేదు?

**సీఓ:-** ఎస్‌ఓ2 ఉద్గారాల విడుదలను తగ్గించే సాంకేతిక వ్యవస్థల ఏర్పాటు అధిక పెట్టుబడులతో కూడుకున్న వ్యవహారం. అందువల్ల అత్యవసరమైతే తప్ప భారతీయ విద్యుత్ మార్కెట్లో ఎవరూ ఈ వ్యవస్థల జోలికి వెళ్ళడం లేదు. మరోవంక భారత్‌లో ప్రభుత్వాలు సైతం ఎస్‌ఓ2 ఉద్గారాలపై కచ్చితమైన నియంత్రణలు అమలు చేయడం లేదు.

**ఎస్ఆర్:-** ఏవో కొన్నింటినీ మినహాయిస్తే దేశంలో పాతతరం విద్యుత్ కేంద్రాలు ఎక్కువగా లేవు. యాభై శాతం కన్నా తక్కువ సగటు ఉత్పాదక సామర్థ్యం ఉన్న విద్యుత్ కేంద్రాలను కొనసాగించడం లాభదాయకం కాదు. ఈ కేంద్రాల్లో ఉత్పత్తి అయిన విద్యుత్తు ధర నూతన ప్లాంట్లలో తయారైన విద్యుత్తు కంటే సగటున 62 పైసలు ఎక్కువగా ఉంటుంది. మొత్తం బొగ్గు ఆధారిత విద్యుత్తులో 2017-'18లో పాతతరం విద్యుత్ కేంద్రాల ద్వారా తయారైంది 16శాతమే. ఆ కేంద్రాలు 30శాతం కాలుష్య ధూళి రేణువులకు, 28 శాతం సల్ఫర్ డయాక్సైడ్‌కు, 33శాతం నత్రజని ఆక్సైడ్ల విడుదలకు కారణమయ్యాయి.

**ప్రశ్న:-** బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలనుంచి వెలువడే ఉద్గారాలు ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. పర్యావరణంపైనా ఈ ప్రభావం కనిపిస్తోంది. ఉద్గారాల స్థాయి ఇప్పటికే చేయి దాటిపోయిందంటారా? మరిన్ని విపరిణామాలు చోటుచేసుకోకుండా పరిష్కారాలేవైనా ఉన్నాయా?

**సీఓ:-** ఏడో దశాబ్దంలో ఐరోపాలో ఇదే పరిస్థితి తలెత్తింది. ఇలాంటి ఉద్గారాలవల్లే గాలి నాణ్యత దెబ్బతిని అక్కడి దేశాలు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఆ తరవాత అవి కళ్లు తెరిచి- నిర్దిష్ట పర్యావరణ ప్రమాణాలు, నిబంధనలు రూపొందించుకొని; వాటిని కచ్చితంగా అమలు చేసి సత్ఫలితాలు సాధించాయి. భారత్ సైతం అదే బాటలో పయనించి పరిస్థితిని చక్కదిద్దుకోవాలి.

**ఎస్ఆర్:-** ప్రభుత్వం నిర్దేశించిన తాజా ప్రమాణాలకు కట్టుబడి భారతీయ విద్యుత్ కేంద్రాలు ఉద్గారాలకు కళ్లెం వేయాలి. 2017 తరవాత ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రమాణాల మేరకు నడుచుకుంటే- కాలుష్య ధూళి రేణువులను 25శాతం, ఎస్‌ఓ2ను 90శాతం, నైట్రోజన్ ఆక్సైడ్‌ను 70శాతం, మెర్క్యూరీని 75శాతం మేర తగ్గించే అవకాశాలున్నాయి.

(మిగతా రేపు)

# బీఎస్ఎన్ఎల్‌కు భరోసా ఏదీ?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు బ్రిటిష్ పాలకుల నుంచి సంక్రమించిన తంతి, తపాలా విభాగం చాలా పరిమితమైనది. అప్పటి దేశ జనాభా 35 కోట్లలో 82,000 వేల మందికే టెలిఫోన్లు ఉండేవి. అంటే ప్రతి 100మందిలో 0.023 మందికి ఒక్క ఫోన్ అన్న మాట. దీన్నే టెలీ సాంద్రత అంటారు. 1985లో ఈ విభాగాన్ని తపాలా విభాగం (డీఓపీ), టెలీ కమ్యూనికేషన్ల విభాగం (డీఓటీ) అని రెండుగా విభజించారు. 1991 ఆర్థిక సంస్కరణలు ప్రైవేటు ఆపరేటర్లకు తలుపులు తెరిచాయి. 1995 నుంచి సెల్యులర్ సేవలు మొదలయ్యాయి. 2000 అక్టోబరు ఒకటిన డీఓటీ నుంచి బీఎస్ఎన్ఎల్ (భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్)ను వేరుచేశారు. అప్పట్లో నాలుగు లక్షలమంది ఉద్యోగులు, రూ.40,000 కోట్ల మిగులు నిధులతో సంస్థ దివ్యంగా ఉండేది. అటువంటి సంస్థ రెండు దశాబ్దాలు తిరక్కుండానే రూ.13,000 కోట్ల లోటులోకి జారిపోయింది. నవరత్న హోదాను పోగొట్టుకొని ఖాయిలా పడుతున్న ప్రభుత్వ రంగ సంస్థగా మిగిలింది. సంస్థలోని 1.65 లక్షలమంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి దాపురించింది. 1947 నుంచి 1995లో ప్రైవేటు ఆపరేటర్ల ప్రవేశం వరకు బీఎస్ఎన్ఎల్ పలు దశలు దాటింది. మానవ సిబ్బంది నడిపే మాగ్నెటో టెలిఫోన్ నుంచి డిజిటల్ ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజీల వరకు, టెలిఫోన్ స్తంభాల నుంచి ఉపగ్రహ ట్రాన్స్‌పాండర్ల వరకు, బిట్లలో మోర్స్‌కోడ్ ఎనలాగ్ సిగ్నల్స్ నుంచి టెరాబిట్స్‌లో డిజిటల్ డేటా ప్రసారాల వరకు ఎంతో దూరం పయనించింది. 1995లో ప్రైవేటు ఆపరేటర్లు రంగ ప్రవేశం చేసే లోపు అర్ధ దశాబ్ది కాలంలో టెలీ సాంద్రత 46.5 రెట్లు పెరిగింది. అప్పటికి జనాభా 2.6 రెట్లు మాత్రమే పెరిగింది. మరో విధంగా చెప్పాలంటే 1947లో 0.023గా ఉన్న టెలీసాంద్రత 1995లో 1.07కి చేరింది. అప్పటి నుంచి 2019 జనవరి వరకు జనాభా 1.45 రెట్లు పెరిగి 132 కోట్లకు చేరగా టెలీసాంద్రత 85.8 రెట్లు పెరిగి 91.82కు చేరుకుంది.

## ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత తొలి 50 ఏళ్లలో ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికన నిధులేమీ కేటాయించకపోయినా డీఓటీ విశాల టెలీకమ్యూనికేషన్ల వ్యవస్థ సృష్టికి పటిష్ఠ పునాది ఏర్పరచడం మామూలు విజయం కాదు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్‌కూ ప్రైవేటు ఆపరేటర్లకూ మధ్య తేడాను గుర్తించడం అవసరం. ప్రైవేటు ఆపరేటర్ల ప్రధాన లక్ష్యం లాభాలు ఆర్జించిపెట్టడమే. బీఎస్ఎన్ఎల్‌కు లాభాలే పరమావధి కాదు. ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తుంది. వానొచ్చినా వరద వచ్చినా, కర్ఫ్యూ పెట్టినా తన పనిమాత్రం ఆపదు. తిరుగుబాట్లు, భూకంపాలు జురుగుతున్న ప్రాంతాలకూ, దుర్గమ కొండ ప్రాంతాలకూ, దేశ సరిహద్దులకూ లాభాపేక్ష లేకుండా సేవలు అందిస్తుంది. ప్రైవేటు టెలికం సర్వీసు ప్రొవైడర్లు (టీఎస్పీ) ఈక్విటీ షేర్లు లేదా రుణ పత్రాలతో మూల ధనం సేకరించవచ్చు. 2019 మార్చి వరకు ప్రైవేటు టీఎస్పీలు మొత్తం రూ.4.5 లక్షల కోట్ల రుణ భారం మోస్తున్నాయి. బీఎస్ఎన్ఎల్‌పై రుణభారం కేవలం రూ.13,000 కోట్లయినా, ప్రైవేటు టీఎస్పీలను మించి విమర్శలను ఎదుర్కోవలసి వస్తోంది. టీఎస్పీలు వ్యాపారం బాగుంటే ఉద్యోగులను నియమించుకుని, నష్టాలు వస్తే ఉద్వాసన పలుకుతుంటాయి. బీఎస్ఎన్ఎల్‌కు ఆ వెసులుబాటు లేదు. ప్రైవేటు టీఎస్పీలు తమకు నచ్చిన స్పెక్ట్రమ్ కోసం వేలంలో పోటీపడితే, బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వం కేటాయించే స్పెక్ట్రమ్‌తోనే సరిపెట్టుకోవలసి ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వవర్గాలకు ఉచిత సేవలు అందించక తప్పదు. ప్రైవేటు ఆపరేటర్లకు అలాంటి బాధ్యత లేదు. అవసరమైన మౌలిక వసతులు, వస్తువుల కొనుగోలు, సేవల మార్కెటింగ్, అమ్మకాలకు సంబంధించి టీఎస్పీలు వేగంగా, తమకు తాముగా నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. బీఎస్ఎన్ఎల్‌కు అలాంటి స్వేచ్ఛ లేదు.



దయనీయ స్థితిలో సంస్థ

సేవలకు ధరల నిర్ణయానికి వస్తే బీఎస్ఎన్ఎల్ చిత్రమైన స్థితిని ఎదుర్కొంటోంది. గడచిన 20 ఏళ్లలో ద్రవ్యోల్బణం వల్ల ఆహారం, ఆరోగ్యం, రవాణా తదితర రంగాల్లో ధరలు రెట్టింపైతే, పెట్రోలు, డీజిల్ ధరలు వరుసగా 243, 386 శాతం చొప్పున పెరిగాయి. కానీ, కాల్ చార్జీలు, డేటా ధరలు 92, 98 శాతం చొప్పున క్షీణించాయి. ఇంధన ధరలు ఎక్కువగా ఉన్న 165 దేశాల్లో భారతదేశానిది 70వ స్థానమైతే కాల్, డేటా చార్జీలు కారుచౌకగా ఉన్న దేశాల్లో భారత్ అగ్రశ్రేణిలో ఉంది. అసలు వ్యయంకన్నా తక్కువ ధరకు కాల్, డేటా చార్జీలు పడిపోవడం వల్ల టెలికం సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నాయి. వాటికి రుణాలిచ్చిన ఆర్థిక సంస్థలు కుదేలయ్యాయి. ప్రభుత్వం ఆదాయం కోల్పోతోంది. సరైన స్పెక్ట్రమ్, మౌలిక వసతులు లేక, అవసరానికన్నా ఎక్కువ సిబ్బందిని మోస్తూ బీఎస్ఎన్ఎల్ గుక్కతిప్పుకోలేని స్థితిలో పడిపోయింది.

ప్రభుత్వం ఇకనైనా మేల్కొని పరిష్కార చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ప్రైవేటు టీఎస్పీలకు ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి ప్రాధాన్యమిస్తూ, ఖజానాను నష్టపరుస్తూ వచ్చాయి. వస్తుసేవలను ఉత్పత్తి వ్యయంకన్నా తక్కువకు విక్రయించకూడదనే ఆర్థిక శాస్త్ర మూల నియమాన్ని ఉల్లంఘిస్తున్నాయి. అదే బీఎస్ఎన్ఎల్ దగ్గరకు వచ్చేసరికి పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. ప్రభుత్వం ఇకనైనా ఉచిత కానుకలకూ, రాయితీలకూ స్వస్తి పలికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఒకే విధమైన నియమ నిబంధనలను వర్తింపజేయాలి.

కొత్త పెట్టుబడులను సమకూర్చి, అనవసర సిబ్బందిని తగ్గించి, కొన్ని ఆస్తులు అమ్మి అయినా అప్పులు తీర్చి బీఎస్ఎన్ఎల్‌ను పునరుజ్జీవింపజేయాలి. 2022 కల్లా 1.65 లక్షలమంది సిబ్బందిలో సగంమంది ఉద్యోగ విరమణ చేస్తారు. ఆ మేరకు సంస్థ ఖర్చులు తగ్గుతాయి. రానురానూ సాంకేతిక మార్పులు వేగం పుంజుకుంటున్న సమయంలో, ప్రభుత్వ నిబంధనల చట్రం బీఎస్ఎన్ఎల్‌కు గుదిబండ కానుంది. టెలికం విభాగం నుంచి దీనిని వేరుచేయడం వల్ల లాభం లేకపోగా నష్టమే ఎక్కువని అనుభవంలో తేలింది. కాబట్టి బీఎస్ఎన్ఎల్‌ను మళ్లీ టెలికం విభాగం (డీఓటీ)లో విలీనం చేయాలి. ప్రైవేటు టీఎస్పీలకూ డీఓటీకీ మధ్య స్పష్టమైన విభజన రేఖను గీయాలి.

## పునరుజ్జీవానికి ప్రయత్నాలు

ప్రభుత్వం ఈ అంశాలన్నీ పరిగణనలోకి తీసుకున్నట్లే ఉంది. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ల పునరుజ్జీవనానికి వీలుగా వాటికి 4 జీ స్పెక్ట్రమ్‌ను కేటాయించడానికి ప్రధానమంత్రి కార్యాలయం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. రెండు సంస్థల ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని వర్తింపజేయడం, పదవీ విరమణ వయసును 58 ఏళ్లకు తగ్గించడం తదితర అంశాలు ప్రభుత్వ అజెండాలో ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్, మహానగర్ టెలికం నిగం (ఎంటీఎన్ఎల్) విలీన ప్రతిపాదనకు పీఎంఓ స్వస్తి చెప్పింది. ఈ రెండు సంస్థల పునరుజ్జీవనానికి మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. వీటికి కేంద్ర మంత్రివర్గ ఆమోదమే తరువాయి!

- ఎం.ఆర్.పట్నాయక్

(రచయిత- బీఎస్ఎన్ఎల్ మాజీ డీజీఎం)

# శ్రీకృష్ణ జయంతి

దశావతారాల్లో ఎనిమిదోది కృష్ణుడిది. స్వామి దేవకిగర్భం నుంచి అవతరించిన తిథి అష్టమి. అదే కృష్ణపక్షాష్టమి. భారతీయ సంప్రదాయ లెక్క ప్రకారం కృష్ణుడు కంసుడి చెరసాలలో 51వ శతాబ్దాల క్రితం మధురానగరంలో అవతరించాడు. ఆయన జన్మస్థలంలో కృష్ణ మందిరం ఉండేది. గజనీ మొహమ్మద్ దండయాత్రలో అది నేలమట్టం అయిందంటారు.

కృష్ణుడు పుట్టింది అష్టమినాటి అర్ధరాత్రి సరే, ఏ కృష్ణ పక్షపు అష్టమి అన్నది వివాదాంశంగా మారింది. శ్రావణంలోనని కొందరు, భాద్రపదం అని కొందరు అంటున్నారు. ఆయన రోహిణీ నక్షత్రంలో పుట్టినందువల్ల రోహిణీ నక్షత్రయుక్త అష్టమిని జయంతిగా భావించాలి. సింహరాశి ఏ నెలలో వస్తే ఆ నెలలోనే కృష్ణాష్టమి జయంతి అని, రాని పక్షంలో జన్మాష్టమి అని తీర్మానం చేశారు. రోహిణీ నక్షత్రం కానప్పుడు అది జన్మాష్టమి అంటారు.

కృష్ణావతారం సంపూర్ణమైనది. భగవంతుడు అవతారపురుషుడై దిగి రావడానికి రెండు ముఖ్యమైన కారణాలున్నాయి- దుష్టశిక్షణ, శిష్టరక్షణ. మిగతా తొమ్మిది అవతారమూర్తులు ఎక్కువగా దుష్టశక్తుల్ని దునిమి భూభారం తగ్గించగా, కృష్ణుడు జ్ఞానామృతాన్ని అందరి కోసం ధారపోశాడు. ఆయుధం ఉపయోగించకుండా దుష్టసంహారంతోపాటు, మహాభారత సంగ్రామం జరిపించి ధర్మానికి కొత్త ఊపిరిపోశాడు. మాయామానుష రూపుడై స్నేహితులకు హితం కూర్చాడు. శిష్యుడిని రథంలో కూర్చోపెట్టుకుని సారథ్యం నెరిపాడు. కుచేలోపాఖ్యానం, కృష్ణార్జున సంవాదం మానవ హృదయాలను అలరిస్తూనే ఉంటాయి. పురుషసింహమై విదర్భ కన్యను చేరి సమయానికి చేయి అందుకున్నాడు.

చిన్నతనంలో వెన్నదొంగగా నవనీతంలా మెత్తనైన హృదయాలను దోచాడు. కాంతల హృదయాలను ఆకర్షించి సంసార బంధాలను అంతం చేశాడు. బృందావన గోపికారమణులందరూ రామావతారంలో ఆయన సన్నిధానం కోరిన రుషులు. రాధాదేవి సాక్షాత్తు లక్ష్మీస్వరూపిణి.

రాసకేళి విలాసాలు ప్రదర్శించిన భోగేశ్వరుడే రణభూమిలో ఆత్మజ్ఞాన శిఖరానికి చేర్చగల యోగేశ్వరుడై నిలిచాడు. జీవిత పరమార్థం జీవితం ద్వారానే తెలుసుకోవాలన్న దివ్యసందేశాన్ని ఉపదేశించాడు. పద్నాలుగు నిత్యపూజలు ఉడిపిలో అందుకుంటూ భక్తులను ముక్తులుగా చేయగల జగన్మోహనుడు కృష్ణుడు. నిర్మాల్య విసర్జనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఉషోదయ పూజ, అక్షయపాత్ర పూజ, పంచామృతపూజ, ఉద్వర్తన పూజ, కలశ పూజ, తీర్థపూజ, అలంకార పూజ, అవసర సనకాది పూజ, మహాపూజ, అపరాహ్ణపూజ, చామరసేవ పూజ, రాత్రి పూజ రోజువారీ పూజలు; మంటప పూజ, శయనపూజలతో పూర్తిగా పూజా కార్యక్రమాలు ముక్తాయింపు అవుతాయి. అవి ముక్తాయింపు పరిచర్యలు. కృష్ణ జయంతి సందర్భంగా బాలకృష్ణుడి లీలలకు అద్దం పట్టే ఉట్ల పండుగ ఈనాటికి జనప్రియమైన ఒక విశిష్ట క్రీడోత్సవం. రేపల్లెలో గొల్లభామల తలపైన ఉన్న పాలు, పెరుగు కుండలు కొంటెగా పగలగొట్టేవాడు గోపాలుడు. గోపతి, గోపికా, గోలోకపతి, గోకులపతి- అన్నీ కృష్ణుడి వైభవాన్ని చాటిచెప్పే అందమైన పేర్లే. గోవిందుడు అందరివాడేనన్న మాటా అక్షరసత్యమే!


అంతర్యామి

సింహాసనాన్ని తోసిరాజని, రారాజు దుర్యోధనుడి విందు తిరస్కరించి, విదురుడి ఇంట భోజనం ఆరగించిన మధురాధిపతి దివ్యజీవిత గాథ మధురాతిమధురం. ఆయన ప్రపంచానికి, ప్రజలకు చేసిన మహోపకారానికి మనం చేయగలిగిందల్లా భక్త్యాంజలి సమర్పించటం ఒక్కటే. ద్వాదశాక్షరీ మంత్రోపాసన తారకమై 'ఓం నమో! భగవతే వాసుదేవాయ!' అన్నవారిని రక్షిస్తుంది. ఈ మంత్రాక్షరే జపమే అందరికీ మోక్షమార్గాన్ని చూపిస్తుంది.

- ఉప్పు రాఘవేంద్రరావు

మా చిరునామా: రయ్ రయ్..
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512

autopage@eenadu.in




# కొత్త జోష్‌తో జిక్సర్



మార్పు మంచిదే. వినియోగదారులకు నచ్చేలా మార్చడం మరీ మంచిది. జిక్సర్ సిరీస్‌లో సుజుకీ మోటార్స్ ఎప్పటికప్పుడు చేస్తున్నదదే. టాప్ మోడల్ ఎస్ఎఫ్ 250కి అనుబంధంగా నేక్డ్ స్ట్రీట్‌ఫైటర్ విభాగంలో జిక్సర్ 250ని కొత్తగా తీసుకొచ్చింది. దీన్ని భారత్‌లోని రైడర్ల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దింది.

**డిజైన్:** జిక్సర్ 155 మోడల్‌ని పోలి ఉంటుంది. ఎల్ఈడీ హెడ్‌లాంప్‌లు, శిల్పంలా చెక్కినట్టుండే ఇంధన ట్యాంకు, రెండు భాగాలుగా సీటు, అలాయ్ చక్రాలు, క్రోమ్ మెరుపుల డ్యుయెల్ ఎగ్జాస్ట్‌లతో ఆకర్షణీయంగా ఉంది. వీల్‌బేస్ ఎస్ఎఫ్ 250కన్నా ఐదు మిల్లీమీటర్లు తక్కువ. సిటీ రోడ్లకు అనుకూలంగా ఉంటుంది. నలుపు, వెండిరంగు మ్యాట్ ఫినిష్ రంగు ఆకట్టుకుంటోంది.

**ఫీచర్లు:** డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, రెండు చక్రాలకు ఏబీఎస్, రేడియల్ టైర్లు, 41ఎంఎం ఫ్రంట్‌ఫోక్, వెనక మోనోషాక్ సస్పెన్షన్ అత్యధిక వేగంలోనూ బండిని నియంత్రిస్తాయి.

**ఇంజిన్:** 249సీసీ, ఫోర్‌స్ట్రోక్ సింగిల్ సిలిండర్, ఫ్యుయెల్ ఇంజక్షన్ ఇంజిన్ 9000ఆర్‌పీఎం మీద 26బీహెచ్‌పీ విడుదల చేస్తుంది. వాటర్‌పంప్, కూలింగ్ ఫిన్స్ అవసరం లేకపోవడంతో ఆమేర బరువు తక్కువగా ఉంటుంది. నిర్వహణ వ్యయం తగ్గుతుంది.

**పోటీదారులు:** యమహా ఎఫ్‌జడ్ 25, కేటీఎం 250 డ్యూక్, బజాజ్ డొమినర్ 400, **అత్యధిక వేగం:** 155కిమీ/గం, **మైలేజీ:** 38కిమీ/లీ

**ధర:** రూ.1.60లక్షలు (ఎక్స్ షోరూం). జిక్సర్ ఎస్ఎఫ్ 250కన్నా రూ.11వేలు తక్కువ.



- డీనోస్ వాల్ట్, ఆటోమొబైల్ బ్లాగర్

తెలుసుకుందాం

## బండికి బ్యాటరీ అండ

వాహనానికి బ్యాటరీ కీలకం. ఇది బాగుంటేనే బండి ముందుకు కదులుతుంది. దాని పనితీరు, నిర్వహణ ఎలా ఉండాలో తెలుసుకుందాం.

- **నడుస్తూనే ఉండాలి:** వాహనంలోని కొన్ని రసాయనాల సమ్మేళనం ద్వారా విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దాన్ని నిల్వ చేసేదే బ్యాటరీ. బండి కదులుతూ ఉన్నప్పుడే ఈ రసాయనాలు ప్రతిస్పందిస్తుంటాయి. ఇందుకోసం తరచూ ప్రయాణిస్తుండాలి. రోజులకొద్దీ ఒకేచోట ఉంచకూడదు.
- **ఇంజినూ ముఖ్యమే:** ఇంజిన్, బ్యాటరీకి నేరుగా సంబంధం ఉంటుంది. ఇంజిన్ బాగుంటే బ్యాటరీ పనితీరు బాగుంటుంది. అందుకే ఇంజిన్‌కి ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలి.



- **అన్నీ ఉండాలి:** కొన్ని యాక్సెసరీలు లేకపోయినా వాహనం ముందుకెళ్తుంది. కానీ ఇలా చేస్తే నేరుగా బ్యాటరీపై అధిక భారం పడుతుంది. తరచూ బ్యాటరీని రీఛార్జ్ చేయాల్సిన అవసరం వస్తుంది.
- **సరైన నిర్వహణ:** తేమ, బురద, మట్టి బ్యాటరీ ఆయుఃకాలాన్ని తగ్గించే శత్రువులు. వీటి కారణంగా ఒక్కోసారి బ్రేక్‌డౌన్ కూడా కావొచ్చు. బ్యాటరీ కేస్, టెర్మినళ్లు ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి.
- **ముందే పసిగట్టాలి:** వాహనంలో నుంచి శబ్దాలు రావడం, షార్ట్‌సర్క్యూట్.. ఇవి బ్యాటరీపై దుష్ప్రభావం చూపే సంకేతాలు. ఇలాంటి సందర్భాల్లో వెంటనే మేల్కొని బ్యాటరీని మరమ్మతు చేయించాలి.
- **మట్టం చూడండి:** బ్యాటరీ పనితీరు బాగుండాలంటే నిర్ణీత నీటిమట్టం ఉండాలి. తగ్గితే అధిక భారం పడుతుంది. బ్యాటరీ ప్లేట్స్ వరకూ డిస్టిల్ వాటర్‌తో నింపడం శ్రేయస్కరం.

మెకానిక్‌గురూ

## కీ ఉన్నా స్టార్టవదేం?

■ **సంవత్సరం నుంచి పల్సర్ 150 వాడుతున్నాను. గంటకిపైగా కీ ఆన్‌లో ఉంటేగానీ బండి స్టార్ట్ కావడం లేదు. ఎందుకిలా? ఇక టైర్లలో ఎంత గాలి ఉండాలి? ఇంజిన్ సామర్థ్యం బాగుండి ఎక్కువకాలం మన్నికగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

- కె.రాజు, వరంగల్



మీ బండికి స్టార్టింగ్ సమస్య ఉంటే ఇంజిన్ ఆన్ చేసి, ఆఫ్ చేసి ఓసారి బ్యాటరీ వోల్టేజీ పరిశీలించండి. బ్యాటరీ వోల్టేజీ 0.5వోల్టుల కన్నా తక్కువగా ఉంటే వైర్లలో కరెంట్ లీకేజీ సమస్య ఉందని అర్థం. 11వోల్టుల కన్నా తక్కువగా ఉంటే బ్యాటరీని ఓసారి రీఛార్జ్ చేయించండి. ముందు టైరులో 25పీఎస్ఐ, వెనక టైరులో 28పీఎస్ఐ గాలి ఉండాలి. పల్సర్ 150 బైక్‌ని ప్రతి నాలుగు నెలలు లేదా 4,500-5,000 కిలోమీటర్లు తిరిగాక సర్వీసింగ్ చేయించాలి.

■ **నాకు ఫియట్ ప్రీమియర్ పద్మినీ డీలక్స్ 1990 మోడల్ కారు ఉంది. దీన్ని ఎలక్ట్రిక్ లేదా గ్యాస్ కారుగా మార్చుకునే అవకాశం ఉందా?**

- **జొన్నల ఉపేంద్రనాథ్‌గుప్తా,** ఇల్లందు

వాహనం ఛాసిస్, ముఖ్యమైన విడిభాగాలు మంచి కండిషన్‌లో ఉంటే ఏ కారునైనా విద్యుత్తు, గ్యాస్ వాహనంగా మార్చుకోవచ్చు. ప్రభుత్వ గుర్తింపు పొందిన నిపుణుల దగ్గరే మార్పు చేయించాలి. సీఎన్‌జీకి సంబంధించి గ్యాస్ స్టేషన్లు పరిమితంగా ఉన్నాయి. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఇంకా మొదలు కాకున్నా ఇంట్లోనే బ్యాటరీలను ఛార్జింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. 'ఈ-ట్రయో' అనే కంపెనీ హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కార్లను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుతోంది.

- **హర్షిన్ లాల్‌పేట్,** ఆటోమొబైల్ నిపుణుడు



## భలే మంచి.. కారుచౌక బేరం

**ఆర్థిక మందగమనం వాహన అమ్మకాలను కుదిపేస్తోంది... ఆ గండం నుంచి గట్టెక్కడానికి తయారీ కంపెనీలు ఆఫర్ల వల విసురుతున్నాయి... డిస్కౌంట్లతో హోరెత్తిస్తున్నాయి... ఊహించని రాయితీలిస్తున్నాయి... ఏళ్లకొద్దీ ఉచిత సర్వీసులంటున్నాయి... ఎక్స్ఛేంజ్ బోనస్‌లు ప్రకటిస్తున్నాయి... బంగారు నాణేలూ ఇస్తామంటున్నాయి... కారు కొనాలనుకునే మారాజుకి, బైక్ ఓనరవ్వాలనుకునే వీరులకి ఇది మంచి సమయం అన్నది అనుభవజ్ఞుల మాట.**

ఆర్థిక మందగమనంలో అన్నిరంగాలతో పాటు ఆటోమొబైల్ దిగాలు పడిపోతోంది. ఇరవై ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వాహనాల అమ్మకాలు పడిపోయాయన్నది లెక్క. ఈ పరిస్థితి మార్చడానికి తయారీదారులు, డీలర్లు తలో చేయి వేస్తున్నారు. వినియోగదారుడిని ప్రసన్నం చేసుకోవడానికి ఆఫర్ల వరాలు కురిపిస్తున్నారు. సాధారణంగా పండగలు, సంవత్సర ముగింపు సమయాల్లోనే కార్లు, ద్విచక్రవాహనాలపై ఈరకమైన రాయితీలిస్తారు. అదీ హ్యాచ్‌బాక్, సెడాన్‌లాంటి కొన్ని సెగ్మెంట్లకే పరిమితం. ఇప్పుడేమో చిన్న కార్ల నుంచి లగ్జరీ వరకు అన్నింట్లోనూ తగ్గింపే. అత్యధికంగా అమ్ముడయ్యే మోడళ్లు, డెలివరీకి నెలలకొద్దీ ఎదురుచూసే వాహనాలపైనా ఇదే తీరు. ప్రస్తుతం ఆఫర్లు పీక్ స్థాయిలో ఉన్నాయనీ, ఇంతకు మించి ఇవ్వడం వాహన తయారీదారులు, డీలర్లకు బహుశా సాధ్యం కాకపోవచ్చని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడా) డైరెక్టర్ నికుంజ్ సంఘీ అభిప్రాయం. పరిస్థితి కాస్త సద్దుమణిగితే డిస్కౌంట్లు ఉండకపోవచ్చన్నది ఆటోమొబైల్ పండితుల మాట. అందుకే కొనుగోలుదారులకు ఇది మంచి సమయం. బేరమాడితే మరింత చౌకగానూ దొరకొచ్చు.

### ఎందుకంటే..

- రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత తక్కువగా ఆటోమొబైల్ అమ్మకాలు పడిపోయాయి. ఎన్‌బీఎఫ్‌సీల సంక్షోభం తోడైంది. వీటిని కొంతైనా కవర్ చేసుకోవడానికి తయారీ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.
- అమ్మకాలు ఆగిపోతే స్టాకులో ఉన్నవి పాతవాటి కిందకి వచ్చేస్తాయి. వాటిని వదిలించుకోవడం కష్టం. తప్పనిసరై డిస్కౌంట్లు ఇస్తున్నారు.
- రకరకాల కారణాలతో కొన్ని మోడళ్లు అమ్ముడవవు. సమయం, సందర్భం కలిసి రావడంతో వీటిపైనే ఎక్కువ రాయితీలిస్తున్నారు.
- కొత్త వాహనాలన్నీ బీఎస్ 6 ప్రమాణాలతోనే తయారవ్వాలని ప్రభుత్వం నిబంధన విధించింది. పాత బీఎస్ 4 వాహనాలను వీలైనంత త్వరగా అమ్మడానికి కంపెనీలు ప్రోత్సాహకాలిస్తున్నాయి.
- విద్యుత్తు బ్యాటరీ కార్లకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలిస్తోంది. కొత్తగా బండి కొనాలనుకునేవాళ్లు కొన్నాళ్లు ఆగుదాం అనే ధోరణిలో ఉన్నారు. వీళ్లని ఆకట్టుకోవడానికి సైతం ఈ ఆఫర్లు.
- ఆర్‌బీఐ వరుసగా రెపోరేటు తగ్గించుకుంటూ వస్తోంది. దానికనుగుణంగా బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీరేటు తగ్గించమని ఆదేశించింది. వాహన రుణాల్లో వడ్డీ రేటు ఈమధ్యే 0.25శాతం తగ్గించారు. ఈ ప్రయోజనాన్ని డీలర్లు వినియోగదార్లకు బదలాయిస్తున్నారు.



ప్రస్తుతం అన్ని కంపెనీలు మంచి తగ్గింపునిస్తున్నాయి. దసరా, దీపావళి పండగ సమయాల్లోనూ ఇవి కొనసాగుతాయి. ఆర్థిక వ్యవస్థ మందగమన ప్రభావం ఒక్క ఆటోమొబైల్‌పైనే కాదు.. అన్ని రంగాలపైనా ఉంది. 2008-09లో ఇంతకన్నా కఠిన పరిస్థితులు ఎదుర్కొన్నాం. కొత్త కార్ల అమ్మకాలు కొంచెం తగ్గినా పాతవి రెట్టింపు అవుతున్నాయి. అమేజ్ మోడల్ అమ్మకాలపై ఎలాంటి ప్రభావం లేదు. ప్రీమియం కార్లలో ఎక్కువ డిస్కౌంట్లు ఇస్తున్నారు. నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్, యాక్సెసరీలపై రాయితీలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయి. వాహన రుణసంస్థలూ ఈమధ్యే వడ్డీరేటు తగ్గించాయి. కొన్ని బ్యాంకులు ప్రాసెసింగ్ ఫీజు తీసేశాయి. ఈరకంగా చూస్తే కొనుగోలుదారులకు ఇది మంచి సమయం. బీఎస్ 6 వాహనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఇలాంటి ఆఫర్లు కొనసాగకపోవచ్చు. ధరలు పెరుగుతాయి.

- **రాకేశ్‌కుమార్ గార్లపాటి,** ప్రైడ్ హోండా సీఈవో

### భారీ తగ్గింపు

నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ ఆఫర్, విడిభాగాలపై రాయితీ, ఉచిత సర్వీసింగ్, ఉచిత నిర్వహణ, ఉద్యోగులకు ప్రత్యేక తగ్గింపులు, బోనస్‌లు, గోల్డ్ కాయిన్ అంటూ రకరకాల ఆఫర్ల ద్వారా కొన్ని మోడళ్లపై ప్రస్తుతం తగ్గించిన మొత్తాలివి.

| | |
|---|---|
| హోండా సీఆర్-వీ- రూ.4 లక్షలు | మహీంద్రా కేయూవీ100- రూ.73వేలు |
| స్కోడా కోడియాక్- రూ.2.75లక్షలు | మహీంద్రా టీయూవీ 300- రూ.72వేలు |
| హ్యుందాయ్ ఎలాంత్రా- రూ.2లక్షలు | మారుతీ సియాజ్- రూ.70వేలు |
| టయోటా ఇన్నోవా- రూ.1.95లక్షలు | డాట్సన్ రెడి-గో - రూ.65వేలు |
| ఫోక్స్‌వాగన్ టిగువాన్- రూ.1.75లక్షలు | మారుతీ సెలేరియో (సీఎన్‌జీ)- రూ.57వేలు |
| టయోటా ఫార్చునర్- రూ.1.2లక్షలు | నిస్సాన్ కిక్స్- రూ.35వేలు |
| హ్యుందాయ్ ఐ10- రూ.95వేలు | |
| స్విఫ్ట్ డిజైర్- రూ.74వేలు | |

- టాటా మోటార్స్ టాటా నెక్సాన్, టియాగో, హెక్సా మోడళ్లపై 3+3+3+ అనే ఆఫర్ ఇస్తోంది. మూడేళ్ల ఉచిత సర్వీసింగ్, వార్షిక నిర్వహణ ప్యాకేజీ, వీటితోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.30వేల వరకు తగ్గింపునిస్తున్నారు. మూడు గ్రాముల బంగారు నాణెం ఇస్తున్నారు.
- హీరో మోటోకార్ప్ స్కూటర్లపై రూ.4వేల వరకు నగదు తగ్గింపు ప్రకటించింది. బజాజ్ ఆటో, టీవీఎస్ మోటార్స్ ఎంపిక చేసిన రాష్ట్రాల్లో జీరో వడ్డీరేటుతో రుణాలు అందిస్తున్నాయి.

## నియోస్.. బిందాస్!

**ఆకట్టుకునే డిజైన్.. అదే సామర్థ్యంతో ఇంజిన్... సరికొత్త ఫీచర్లు.. హ్యాచ్‌బాక్ ఐ10 నియోస్ విశేషాలు... నాలుగు సెగ్మెంట్లు, పది వేరియంట్లు, ఆరు రంగుల్లో లభిస్తోన్న బండి పూర్తి వివరాల్లోకి వెళ్తే...**



**అంతర్భాగం:** లోపల డ్యుయెల్ టోన్ గ్రే రంగుతో తీర్చిదిద్దారు. ఏసీ వెంట్స్ పైన 8 అంగుళాల తాకే తెర ఇన్ఫోటైన్‌మెంట్ ఉంది. స్మార్ట్‌ఫోన్ ద్వారా ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేలతో అనుసంధానం చేసుకోవచ్చు. దీనికి అదనంగా 5.3 అంగుళాల డిజిటల్ మల్టీ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లే ఉంది.

**ఇంజిన్:** 5స్పీడ్ స్మార్ట్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, 4000ఆర్‌పీఎం మీద 82బీహెచ్‌పీ, 1.2లీటర్ల పెట్రోల్, డీజిల్ ఇంజిన్, ఐదు వేరియంట్లలో లభ్యమవుతోంది.

**ఫీచర్లు, భద్రత:** ముందు రెండు ఎయిర్‌బ్యాగ్‌లు, పెడెస్ట్రియన్ ప్రొటెక్షన్, రేయర్ పార్కింగ్ సెన్సర్లు, ఈబీడీతో కూడిన యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, రివర్స్ పార్కింగ్ కెమెరా, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోళ్లు, వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్, 260 లీటర్ల బూట్‌స్పేస్.

**డిజైన్:** ఇది ఐ10కి అప్‌డేటెడ్ వెర్షన్. ఎప్పట్లాగే ముందుభాగంలో హ్యుందాయ్‌కి ప్రత్యేకమైన క్యాస్కేడింగ్ గ్రిల్ కొనసాగించారు. ఐ10కన్నా 20ఎంఎం వెడల్పుగా ఉంది. ఎయిర్ కర్టెన్ల కింద ప్రొజెక్టర్‌లు ఇవ్వడం కొత్త ప్రయోగం. ఈ సెగ్మెంట్‌లో ప్రొజెక్టర్ ఫాగ్‌లాంప్‌లు అందిస్తున్న మోడల్ ఇదొక్కటే. బూమెరాంగ్ ఆకారంలో ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు ఇచ్చారు. గ్రిల్ చుట్టూ సిల్వర్ ఫినిష్ చేయడంతో మెరుపులద్దినట్టు అందంగా ఉంది. ప్రొజెక్టర్ హెడ్‌లాంప్‌లు, ఫ్లోటింగ్ రూఫ్ డిజైన్, సీ-పిల్లర్ క్లాడింగ్‌లు, 15అంగుళాల డైమండ్ కట్ అలాయ్ చక్రాలు, షార్క్‌ఫిన్ యాంటెన్నా, క్రోమ్ డోర్ హ్యాండిళ్లు డిజైన్‌కి రిచ్ రూపం తెచ్చాయి.

**మైలేజీ:** 20.5కిమీ/లీటరుకి (పెట్రోల్), 26.2కిమీ/లీ (డీజిల్)

**ధర:** రూ.5లక్షలు-రూ.7.99లక్షలు

## అంకెల్లో



**1.6 కోట్లు** ఆటోమొబైల్ రంగం ప్రత్యక్షంగా, పరోక్షంగా కల్పిస్తున్న ఉపాధి

భారత్‌లో ప్రతి వెయ్యిమందికి ఉన్న కార్లు **17**

**85** ప్రతి వెయ్యిమందికి ఉన్న ద్విచక్రవాహనాలు

దేశంలోని మాన్యుఫ్యాక్చరింగ్ జీడీపీలో వాహన రంగం వాటా **25 శాతం**

# ఈనాడు సినిమా



విజయ్ దేవరకొండ

## ‘ఫైటర్’గా వస్తున్నాడు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. పూరి నిర్మాతగానూ వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ‘ఫైటర్’ అనే పేరు ఖరారు చేశారు. బాక్సింగ్ నేపథ్యంలో సాగే కథ ఇదని తెలుస్తోంది. విజయ్ బాక్సర్‌గా కనిపిస్తారని సమాచారం. కథకు తగ్గట్టే ‘ఫైటర్’ అనే టైటిల్ ఫిక్స్ చేశారన్నమాట. ప్రస్తుతం స్క్రిప్టు పనులు జరుగుతున్నాయి. వచ్చే జనవరి నుంచి ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. విజయ్ దేవరకొండలోని మరో కోణాన్ని పూరి ఈ చిత్రంతో ఆవిష్కరించబోతున్నారని చిత్రబృందం తెలిపింది. కథానాయిక, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తారు.

## అప్పుడే ఆత్మసంతృప్తి

ఓ విజయం సాధించాలన్నా.. ఆ విజయంతో దక్కిన స్థానాన్ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకోవాలన్నా ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా నటీనటుల కథల ఎంపిక కూడా మారుతూ ఉండాల్సిందే. జయాపజయాలే తమ కెరీర్‌కు కొలమానంగా భావించే కథానాయికలు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. ప్రస్తుతం సినీప్రియులంతా కొత్త రుచులనే కోరుకుంటున్నారు. ఫలితం ఎలా ఉంటుందన్నది పక్కన పెట్టి నాయికలు కూడా ప్రయోగాత్మక చిత్రాలకు సై అనక తప్పట్లేదు. ప్రస్తుతం అందాల చందమామ కాజల్ కూడా ఈ బాటలోనే నడుస్తూ సత్తా చాటుతోంది. ‘అ!’తో అలాంటి ప్రయాణానికి శ్రీకారం చుట్టిన ఈమె.. ‘సీత’తో దాన్ని కొనసాగించింది. అయితే ప్రయోగాత్మక కథలతో చేసే ప్రయాణం కాస్త సవాల్‌తో కూడినదే అంటోంది కాజల్. “ఓ కొత్త తరహా చిత్రాన్ని చూస్తే మనకీ అలాంటి కథ దొరికితే బాగుండు అనిపిస్తుంది. కానీ వాటి అన్వేషణలోనే కాలాన్ని వృథా చేసుకోలేం. ఒకవేళ పనిగట్టుకొని మనం అలాంటి కథలు రాయించుకున్నా వాటిలో సహజత్వం దొరకడం కష్టం. ఏ కథైనా సహజంగా పుట్టాలి. సహజంగా దగ్గరకు రావాలి. అలా వచ్చినప్పుడు ఫలితమెలా ఉన్నా ఆత్మ సంతృప్తి తప్పక దొరుకుతుంది” అని చెప్పింది కాజల్. ప్రస్తుతం ఈ భామ శంకర్ దర్శకత్వంలో ‘భారతీయుడు 2’తో పాటు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మరో సినిమా చేసేందుకు సిద్ధమైంది.



కాజల్

## ఆదాయంలో ‘అక్షయ’ పాత్ర!

- ప్రపంచ సంపన్న నటుల్లో నాలుగో స్థానం
- తొలి ముగ్గురు రాక్, థోర్, ఐరన్ మ్యాన్



అక్షయ్ కుమార్

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్షయ్ కుమార్ సంపాదన విషయంలో సత్తా చాటారు. మరే భారతీయ నటుడికీ సాధ్యం కాని స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించారు. ప్రపంచంలోనే అత్యధిక ఆదాయం అందుకున్న పది మంది నటులతో ఫోర్బ్స్ సంస్థ ఓ జాబితా విడుదల చేసింది. జూన్ 1, 2018 - జూన్ 1, 2019 మధ్య కాలానికి రూపొందించిన ఈ జాబితాలో నాలుగో స్థానంలో నిలిచారు అక్షయ్ కుమార్. ఆ ఏడాదిలో ఆయన ఆదాయం 65 మిలియన్ డాలర్లని (సుమారు రూ.466 కోట్లు) ఫోర్బ్స్ వెల్లడించింది. ఆ సమయంలో ‘గోల్డ్’, ‘2.ఓ’, ‘కేసరి’ చిత్రాల్లో నటించారు అక్షయ్. వాటితో పాటు వాణిజ్య ప్రకటనల్లోనూ కనిపించారు. వాటి ద్వారా భారీ ఆదాయం అందుకున్నారాయన. “అక్షయ్ కుమార్ ఒక్కో చిత్రానికి 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.35.5 కోట్లు) నుంచి 10 మిలియన్ డాలర్ల వరకూ (సుమారు రూ.71 కోట్లు) పారితోషికం తీసుకుంటారు. దీంతో పాటు 20కి పైగా వాణిజ్య ప్రకటనల్లో కనిపిస్తూ కోట్లాది రూపాయలు అందుకుంటున్నార”ని ఫోర్బ్స్ తెలిపింది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ నటుడు అక్షయ్ కావడం విశేషం. కొన్ని నెలల క్రితం ఫోర్బ్స్ ప్రకటించిన ప్రపంచంలోనే అత్యధిక ఆదాయం ఆర్జిస్తున్న వంద మంది సెలబ్రిటీల్లో 33వ స్థానంలో నిలిచారు అక్షయ్. ఇటీవల విడుదలైన ఆయన చిత్రం ‘మిషన్ మంగళ్’ ఇప్పటికే రూ.121 కోట్లు వసూలు చేసింది.



డ్వేన్ రాక్ జాన్సన్



క్రిస్ హేమ్స్‌వర్త్



రాబర్ట్ డౌనీ

### రాక్.. షేక్ చేశాడు

ప్రముఖ హాలీవుడ్ నటుడు డ్వేన్ ‘రాక్’ జాన్సన్ దిగ్గజ నటులను తలదన్ని ఈ జాబితాలో అగ్ర స్థానంలో నిలిచారు. ఆయన ఆదాయం 89.4 మిలియన్ డాలర్లు. “డ్వేన్ జాన్సన్ త్వరలో రాబోతున్న తన సినిమా ‘జుమాంజి: ది నెక్స్ట్ లెవెల్’కు 23.5 మిలియన్ డాలర్లు పారితోషికం తీసుకున్నారు. దీంతోపాటు తన సినిమాలకు వచ్చిన ఆదాయంలో 15 శాతం వాటా తీసుకుంటారు. ఆయన నటించిన టీవీ సిరీస్ ‘బాల్లర్స్’కు ఒక్కో ఎపిసోడ్‌కు 7 లక్షల డాలర్లు అందుకుంటున్నారు. దీంతో పాటు ఆయన పేరు మీద ప్రారంభించిన దుస్తులు, బూట్లు, హెడ్ ఫోన్ల బ్రాండ్ల నుంచి రాయల్టీ రూపంలో కోట్ల రూపాయలు తనకు సమకూరుతోంద”ని ఫోర్బ్స్ వెల్లడించింది.

### ‘అవెంజర్స్’ నటుల హవా

‘అవెంజర్స్’ సిరీస్‌లో థోర్ పాత్రలో నటించిన క్రిస్ హేమ్స్‌వర్త్ 76.4 మిలియన్ డాలర్లు, ఐరన్ మ్యాన్ పాత్రధారి రాబర్ట్ డౌనీ జూనియర్ 66 మిలియన్ డాలర్లతో రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. ఆ చిత్రంలో రాకెట్ పాత్రధారి బ్రాడ్లీ కూపర్ 57 మిలియన్ డాలర్లు, కెప్టెన్ అమెరికా పాత్రధారి క్రిస్ ఇవాన్స్ 43.5 మిలియన్ డాలర్లు, యాంట్ మ్యాన్‌గా నటించిన పాల్ రడ్ 41 మిలియన్ డాలర్లతో 6, 8, 9 స్థానాల్లో నిలిచారు.

### జాకీ చాన్.. విల్ స్మిత్‌లకూ చోటు

ప్రముఖ చైనీస్ కథానాయకుడు జాకీ చాన్ 58 మిలియన్ డాలర్లు, హాలీవుడ్ నటుడు ఆడమ్ శాండ్లర్ 57 మిలియన్ డాలర్లు, విల్ స్మిత్ 35 మిలియన్ డాలర్లు ఆర్జించి వరుసగా 5,7,10 స్థానాలు దక్కించుకున్నారు.

## ఓ యోధుడి కథ

సుదీప్ కథానాయకుడిగా నటించిన అనువాద చిత్రం ‘పహిల్వాన్’. ఎస్.కృష్ణ దర్శకుడు. ఈ చిత్రాన్ని వారాహి చలన చిత్రం తెలుగులో విడుదల చేస్తోంది. సునీల్ శెట్టి, ఆకాంక్ష సింగ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. గురువారం ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. సెప్టెంబరు 12న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ “ఇదో యోధుడి కథ. మల్లయుద్ధ క్రీడ నేపథ్యంలో సాగుతుంది. ఈ క్రీడలో విజేతగా ఎదగడానికి కథానాయకుడు ఏం చేశాడన్నది తెరపై చూడాల”న్నారు. సంగీతం: అర్జున్ జన్యా



ఆకాంక్ష సింగ్, సుదీప్



సాయిధరమ్‌తేజ్

## సిమెంటు లేకుండా ఇల్లు కట్టేశారు







‘ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు’ అన్నారు పెద్దలు. రెండు పనులూ చాలా కష్టమని వాళ్ల ఉద్దేశం. కానీ సినిమా వాళ్లు తలచుకుంటే ఎంత? అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు చేస్తారు. కళ్లు మూసి తెరిచేలోగా ఇల్లు కట్టేస్తారు. నిజంగా ఓ ఇల్లు కట్టాలంటే చాలా హైరానా పడిపోతాం. సిమెంటు, కాంక్రీటు, పిల్లర్లు, స్లాబు... అంటూ నానా హంగామా ఉంటుంది. కానీ సినిమా వాళ్లు కదా, అలాంటివేం వాడరు. వాళ్ల స్టైలే వేరుగా ఉంటుంది. ‘ప్రతిరోజూ పండగే’ కోసం కూడా ఓ ఇల్లు కట్టింది చిత్రబృందం. కేవలం 17 రోజుల్లో సిమెంటు, కాంక్రీటు లాంటివేం వాడకుండా - ఓ చూడచక్కని ఇంటిని తయారు చేసేశారు ప్రొడక్షన్ డిజైనర్ రవీందర్. ‘ఛత్రపతి’, ‘ఈగ’, ‘మగధీర’, ‘మర్యాద రామన్న’ చిత్రాలతో కళా దర్శకుడిగా తన ప్రతిభను చాటుకున్నారు. ప్రస్తుతం ‘ప్రతి రోజూ పండగే’ చిత్రానికీ ఈయనే సెట్స్ రూపొందిస్తున్నారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. సాయి ధరమ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్నారు. అల్లు అరవింద్ నిర్మాత. హైదరాబాద్ శివార్లలో ఈ సినిమా కోసం ఓ ఇంటి సెట్‌ని రూపొందించారు. ఆ వివరాల్ని ‘ఈనాడు సినిమా’తో పంచుకున్నారు రవీందర్.

“రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో జరిగే కథ ఇది. సత్యరాజ్ ఓ కీలక పాత్ర చేస్తున్నారు. ఆయన ఇంటి నేపథ్యంలో కొన్ని సన్నివేశాలు తెరకెక్కించాలి. అందుకోసం రాజమండ్రి అంతా గాలించాం. కొన్ని ఇళ్లు నచ్చాయి. కానీ మాకు కావల్సినన్ని రోజులు ఆ ఇళ్లు ఇవ్వడానికి యజమానులు ఇష్టపడలేదు. పైగా దాదాపు 20 - 30 మంది ఆర్టిస్టులతో సన్నివేశాల్ని తీయాలి. అందుకోసం దాదాపు వంద మంది యూనిట్ సభ్యులు కష్టపడుతుంటారు. దాంతో సెట్ వేయక తప్పని పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ శివార్లలో ఓ ఎకరం స్థలం ఎంచుకుని, అందులో ఈ ఇల్లు కట్టాం. ఎవరు ఎలాంటి సెట్ వేసినా, ఆ సెట్‌కి ఓ క్యారెక్టర్ ఉండాలి. అలాంటి స్వభావం ఈ ఇంటికీ ఉంది. ఆ ఇంట్లో అడుగుపెట్టగానే, ‘గతంలో ఈ ఇంట్లో ఇంతమంది ఉండేవారా?’ అనే అభిప్రాయం కలగాలి. 90 ఏళ్ల క్రితం కట్టిన ఇంట్లో మనం ఉన్నాం అనే భావన రావాలి. ఈ జాగ్రత్తలన్నీ తీసుకుని ఈ సెట్‌ని డిజైన్ చేశాం. కొత్త తరహా డిజైన్‌ని ఎంచుకున్నాం. ఈ ఇంటి కోసం కలప తక్కువగా వాడాం. కేవలం గుమ్మాలలోనే టేక్ లుక్ కనిపిస్తుంది. ఆ గుమ్మాల్ని రాజమండ్రి పరిసర ప్రాంతాల నుంచి తీసుకొచ్చాం. కడియం నుంచి రూ.5 లక్షల వ్యయంతో మొక్కల్ని తీసుకొచ్చాం. ఇంటి చుట్టు కొన్ని చెట్లనూ నాటాల్సివచ్చింది. నీళ్ల ట్యాంకర్‌నీ ప్రత్యేకంగా డిజైన్ చేశాం. డైనింగ్ టేబుల్, మంచాలు, సోఫాలూ ఇవన్నీ తయారు చేసినవే. మాకు కావల్సిన డిజైన్ దొరికినప్పుడు ఎంత ఖరీదైనా వెచ్చించి కొనుగోలు చేశాం. ఇంట్లో కనిపించే క్యాలెండర్లు, ఫొటో ఫ్రేములూ, వంట సామాగ్రి.. ఇవన్నీ పల్లెటూర్ల వెంట తిరిగి, సేకరించి తీసుకొచ్చినవే. ఇంటి నిర్మాణం విషయానికొస్తే.. టెంపుల్ స్టోన్‌తో 12 అడుగుల ఎత్తున్న పిల్లర్స్ వేశాం. వాటిని ఫైబర్‌తో తయారు చేశాం. మజైకాతో ఫ్లోరింగ్ వేశాం. ఎక్కువగా రబ్బరు, జిప్సమ్ వాడాం. సిమెంటు ఎక్కడా వాడలేదు. దాదాపు 200మంది రాత్రింబవళ్లూ కష్టపడి 17 రోజుల్లో ఈ సెట్‌ని తీర్చిదిద్దారు. రూ.1.25 కోట్లు ఖర్చైంది. ఐదేళ్ల పాటు ఈ ఇల్లు చెక్కు చెదరకుండా ఉంటుంది. ఈ సెట్‌ని చూసి దర్శకుడు మారుతి ఆశ్చర్యపోయారు. ‘సెట్ వేయమంటే ఇల్లు కట్టి ఇచ్చారేంటి’ అన్నారు. అల్లు అరవింద్‌గారు కూడా మెచ్చుకున్నారు”.

– రవీందర్ (ప్రొడక్షన్ డిజైనర్)



రవీందర్

## కాపీ కొడితే పట్టుకుంటున్నారు

‘ఏదైనా జరగొచ్చు’తో దర్శకుడిగా అడుగు పెడుతున్నారు కె.రమాకాంత్. శివాజీ రాజా తనయుడు విజయ్ రాజా కథానాయకుడు. పూజా సోలంకి, సాషా సింగ్ కథానాయికలు. బాబీ సింహా, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. శుక్రవారం విడుదల అవుతోంది. గురువారం రమాకాంత్ హైదరాబాద్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ “హారర్ థ్రిల్లర్ చిత్రమిది. ఏప్రిల్ 1న పుట్టిన ముగ్గురు.. తమ పనులతో చిక్కుల్లో పడుతుంటారు. తమని తాము నిరూపించుకోవడానికి ఏం చేశారన్నది కథ. ఓ సరికొత్త ప్రేమకథతో వినోదాత్మకంగా సాగుతుంది. కథలోని గాఢత నచ్చే బాబీ సింహా ఈ సినిమాను అంగీకరించారు. వెన్నెల కిషోర్ నవ్విస్తారు. చంద్రశేఖర్ ఏలేటి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేశా. ఫ్రాన్స్‌లో ఫిలిం మేకింగ్ కోర్సు చేశా. కొత్తవాళ్లతో ఈ చిత్రాన్ని తెరకెక్కించా. ఇది నా సొంతకథ. ఈ రోజుల్లో కాపీ కొడితే ప్రేక్షకులు ఇట్టే పట్టుకుంటున్నారు. అగ్ర హీరోలతో చిత్రాలు చేయాలన్నది నా కోరిక. కథలు సిద్ధంగా ఉన్నాయి” అన్నారు.



కె.రమాకాంత్

“తమిళంలో పాతిక సినిమాలు చేశా. కన్నడ, హిందీ భాషల్లోనూ నటించా. తెలుగులో ఓ మంచి పాత్రతో అడుగుపెట్టాలనుకున్నాను. ఆ కోరిక ఈ చిత్రంతో తీరింద”న్నారు ఐశ్వర్య రాజేష్. ఆమె కథానాయికగా నటించిన చిత్రం ‘కౌసల్య కృష్ణమూర్తి’. క్రియేటివ్ కమర్షియల్స్ నిర్మించింది. భీమనేని శ్రీనివాసరావు దర్శకుడు. శుక్రవారం విడుదల కానుంది. గురువారం ఐశ్వర్య రాజేష్ హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడింది.

## డెబ్భై ఏళ్ల ముసలమ్మలా నటించా!



ఐశ్వర్య రాజేష్

“క్రాంతిమాధవ్, విజయ్ దేవరకొండ కలయికలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. నిజానికి అదే నా తొలి చిత్రం. ఆ సినిమా సెట్లో నిర్మాత కె.ఎస్.రామారావుకి ‘కణ’ ట్రైలర్ చూపించా. ఆయనకు నచ్చి రీమేక్ హక్కుల్ని తీసుకున్నారు. ‘కణ’లో క్రికెటర్‌గా నటించిన నన్నే నాయికగా తీసుకున్నారు. తమిళంలో నాకు మంచి పేరు తీసుకొచ్చిన అదే పాత్రని తెలుగులోనూ పోషించడం ఆనందంగా అనిపించింది”.

- “చిన్నప్పుడు రాజేంద్రప్రసాద్ ‘రాంబంటు’లో ఓ పాటలో నటించా. మా నాన్నగారికి మంచి స్నేహితుడాయన. ఈ చిత్రంలో తనతో పనిచేస్తున్నప్పుడు మా నాన్నగారితో పనిచేస్తున్నట్టే అనిపించింది. ఈ చిత్రంలో ఆఫ్ స్పిన్నర్‌గా నటించా. కోచ్‌ల దగ్గర 75 రోజులు శిక్షణ తీసుకుని క్రికెట్ నేర్చుకున్నా. ‘కణ’ కోసం తీసుకున్న శిక్షణ ఈ సినిమాకి ఉపయోగపడింది”.
- “ఓ తమిళ చిత్రంలో డెభ్భై ఏళ్ల ముసలమ్మలా, మరో హిందీ చిత్రంలో అరవై ఏళ్ల బామ్మలా కనిపించా. తెలుగులోనూ వైవిధ్యమైన పాత్రలొస్తే నటించడానికి సిద్ధమే”.

## ప్రేమతో... ‘ఉండిపోరాదే’



లావణ్య

తరుణ్ తేజ్, లావణ్య జంటగా నవీన్ నాయని తెరకెక్కిస్తున్న చిత్రం ‘ఉండిపోరాదే’. డా.లింగేశ్వర్ నిర్మాత. ఈ నెల 31న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ “స్వచ్ఛమైన ప్రేమకథా చిత్రమిది. కుటుంబానికి సంబంధించిన ఒక మంచి అంశాన్ని స్పృశించారు దర్శకుడు. నటీనటులు కొత్తవాళ్లే అయినా చక్కటి ప్రతిభని ప్రదర్శించార”న్నారు. “హృదయాల్ని హత్తుకొనే చిత్రమిది. ప్రచార చిత్రాలు, పాటలకి మంచి స్పందన లభించింది. చిత్రం కూడా అలరిస్తుంది” అన్నారు దర్శకుడు. సంగీతం: సాబు వర్గీస్, యెలేందర్ మహావీర్.

# వసుంధర

## కిలోమ్ కలెక్షన్స్... కళే వేరు

వాతావరణాన్ని బట్టి... దుస్తుల్ని మార్చేస్తుంటాం. రాబోయే చలికాలంలో ముదురు రంగులదే హవా. వాటిమీదకు కొట్టొచ్చినట్లు కనిపించే కిలిమ్ అందాలు అమరితే ఆ ప్రత్యేకతే వేరు. అలాంటి వస్త్రశ్రేణే ఇది. హుందాగా ఉంటాయి... ఆధునిక లుక్‌తో కనికట్టు చేస్తాయి. చూసేయండోసారి.




నగలు, దుస్తులు: KALANJALI
www.kalanjali.com
www.facebook.com/kalanjaliworld
ఈ దుస్తులు హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి కళాంజలి షోరూంలలో లభిస్తా యి.

# శక్తి తగ్గుతోందా...

**శరీరానికి శక్తి అంది... చురుగ్గా ఉండాలంటే.. ఆహారపరంగా చేసుకోవాల్సిన మార్పులు కొన్ని ఉన్నాయి. అవేంటంటే...**



❖ **గుడ్లు:** వీటిల్లో మాంసకృత్తులతోపాటు కొన్నిరకాల విటమిన్లూ ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పొద్దున్నే ఒక ఉడికించిన గుడ్డు తీసుకుంటే రోజంతా చురుగ్గా ఉంటారు.

❖ **నట్స్:** శరీరానికి శక్తిని అందివ్వడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి. వీటిల్లో మోనోశాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, పీచు, మాంసకృత్తులు, మెగ్నీషియం, జింక్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవన్నీ శరీరాన్నే కాదు, మెదడునూ చురుగ్గా, ఆరోగ్యంగా మారుస్తాయి. అన్నీ కలిపి గుప్పెడు తిన్నా చాలు.

❖ **ఆకుకూరలు:** అన్నిరకాల పోషకాలను అందిస్తాయి ఆకుకూరలు. ఎముక ఆరోగ్యానికీ దోహదం చేస్తాయి. తరచూ వీటిని తీసుకోవడం చాలా అవసరం అంటారు నిపుణులు.

❖ **పెరుగు:** దీనిద్వారా అందే క్యాల్షియం, ఎముక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఇందులోని ట్రిప్టోఫాన్ అనే పోషకం హాయిగా నిద్ర పట్టేలా చేస్తుంది. పెరుగులోని మేలు చేసే బ్యాక్టీరియా... రోగనిరోధకశక్తినీ పెంచుతుంది. విపరీతంగా అలసిపోయినప్పుడు కప్పు పెరుగు తిన్నా చాలు. తక్షణ శక్తి అందుతుంది.

## దుర్వాసన తొలగించే నిమ్మతొక్క!

**మాంసం, చేపలు, గుడ్లు... లాంటివి వండిన పాత్రల్లో ఒకవిధమైన దుర్వాసన ఉంటుంది. దాన్ని ఎలా దూరం చేయొచ్చంటే...**

❖ కప్పు నీటిలో రెండు మూడు చెంచాల కాఫీ పొడి వేసి బాగా మరిగించాలి. ఈ డికాషన్‌ని దుర్వాసన వచ్చే పాత్రలో వేసి ఇరవై నిమిషాల తరువాత కడిగేస్తే చాలు.

❖ పాత్రల్లో ఉండే మొండి వాసనల్ని నివారిస్తుంది బంగాళాదుంప. ఈ ముక్కపై ఉప్పు చల్లి దాంతో పాత్రల్ని తోమినట్లు చేయాలి. కొన్ని ముక్కల్ని వాసన వస్తోన్న పాత్రలో వేసి పావుగంట మూత పెట్టి కడిగినా చాలు.

❖ నిమ్మతొక్కలో సిట్రిక్ ఆమ్లం ఉంటుంది. దీనికి జిడ్డుతోపాటు దుర్వాసనను వదిలించే గుణం ఉంది. వాసన వస్తోన్న పాత్రల్ని ఈ చెక్కతో రుద్ది చూడండి.

❖ దుర్వాసన వచ్చే గిన్నెలో రెండు చెంచాల వంటసోడా వేయాలి. ఆ తరువాత నిమ్మ తొక్కతో తోమాలి. ఇలా చేస్తే దుర్వాసనతోపాటు మరకలూ పోతాయి.

## బంగారం వెండి



**22న ముగింపు-క్రితం**

| | హైదరాబాద్ | | విజయవాడ | |
|---|---|---|---|---|
| బంగారం(24క్యా) | 38,960 | 38,860 | 37,260 | 38,850 |
| ఆర్నమెంట్ | 36,370 | 36,260 | 34,600 | 35,950 |
| వెండి (కిలో) | 45,190 | 45,085 | 45,200 | 45,400 |
| | ప్రొద్దుటూరు | | రాజమహేంద్రవరం | |
| బంగారం(24క్యా) | 37,250 | 37,250 | 38,950 | 38,850 |
| ఆర్నమెంట్ | 34,550 | 34,250 | 35,700 | 35,620 |
| వెండి (కిలో) | 43,800 | 43,800 | 45,100 | 45,100 |
| | విశాఖపట్నం | | తమిళనాడు | |
| బంగారం(24క్యా) | 38,680 | 38,680 | ------- | ------ |
| ఆర్నమెంట్ | 35,980 | 35,980 | 3,608 | 3,594 గ్రా |
| వెండి (కిలో) | 45,500 | 45,500 | 48.30 | 48.20 గ్రా |

**న జ రా నా**

కొందరికి ఏ కాలంలోనైనా డీహైడ్రేషన్ సమస్య వేధిస్తుంది. ఇలాంటివారు కాసిని ఎండుద్రాక్షను ముందురోజు నీళ్లలో నానబెట్టి... ఉదయాన్నే తాగితే ఉపశమనం కలుగుతుంది.

# పాపాయిని వదిలి... శిక్షణలో గెలిచి...

**ఐదుగురు ఆడపిల్లల్లో ఒకరిగా... కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకున్న ఆమెకి కష్టం విలువ తెలుసు.. అందుకే భర్త స్ఫూర్తితో ఐపీఎస్ లక్ష్యాన్ని ఏర్పరుచుకుంది. దాన్ని సాధించి... పసిపాపను పొత్తిళ్లలో ఉంచుకోవాల్సిన సమయంలో కఠోర శిక్షణతో రాటుదేలింది. తాజాగా హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకుని మహిళల విభాగంలో అత్యుత్తమంగా రాణించింది. ఆమే రాజస్థాన్ క్యాడర్‌కి చెందిన రిచా తోమర్.**



### సాధించాలనే తపన...

బలహీనతల్ని, లోపాల్ని....ఆ దారిలో ఎదురయ్యే అడ్డంకులన్నింటినీ సులువుగా అధిగమించే సామర్థ్యాన్ని ఇస్తుంది. అందుకు రిచా తోమర్ ఓ చక్కటి ఉదాహరణ. రాజస్థాన్ క్యాడర్ ఐపీఎస్ విభాగానికి ఎంపికయ్యిందామె. 'ఐపీఎస్ శిక్షణ అంటే భౌతికంగానే కాదు... మానసికంగానూ అంతే కఠినంగా ఉండాలి' అని అంటుంది రిచా. శిక్షణకోసం ఏడాది వయసున్న కొడుకు శివాంశ్‌ని భర్త, అత్తమామల వద్ద వదిలేసి రావాల్సి వచ్చినప్పుడు ఆ తల్లి మనసు అల్లాడిపోయింది. 'ఫోన్ చేస్తే బిడ్డ నన్ను గుర్తుపట్టేవాడు కాదు. పాలు తాగుతున్నాడా... నిద్రపోతున్నాడా... అనే ఆలోచనలు నా మనసుని కలవరపెట్టేవి. ఇలాంటి పరిస్థితుల మధ్య ఈ శిక్షణ పూర్తిచేయడం, అత్యుత్తమంగా రాణించగలగడం కష్టమైన విషయమే. ఇష్టంగా చేయగలిగాను కాబట్టే దాన్ని సాధించగలిగానేమో' అని అంటోందామె.

### కుటుంబ నేపథ్యం....

రిచా తోమర్‌ది ఉత్తరప్రదేశ్ భాగ్‌పత్ జిల్లా, హసన్‌పూర్ జివానీ గ్రామం. ఆమె తండ్రి ఓ సన్నకారు రైతు. ఇంట్లో ఐదుగురు ఆడపిల్లలు. ఆ కుటుంబంలో పెద్దగా చదువుకున్నవారెవరూ లేరు. పాఠశాలకు వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం నడవాల్సిందే. ఆడపిల్లల చదువుపై ఇప్పటికీ ఆంక్షలు పెట్టే ప్రాంతమైనా... చదువుపై ఇష్టం, తండ్రి రాజేంద్రపాల్‌సింగ్ ప్రోత్సాహం ఆమెను ముందుకు నడిపించాయి. ప్రభుత్వ పాఠశాలలోనే చదువు. సౌకర్యాల లేమి...ఇతరత్రా అడ్డంకులు రిచా లక్ష్యానికి అడ్డుపడలేదు. అష్టకష్టాలు పడి ఎమ్మెస్సీ(మైక్రోబయాలజీ) పూర్తి చేసింది. చదువు పూర్తయిన వెంటనే పెళ్లయ్యింది. భర్త రజనీష్... దిల్లీ పోలీసు విభాగంలో ఏసీపీగా పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తితోనే ఐపీఎస్ కావాలనుకుంది. బాబు పుట్టిన తరువాత ఐపీఎస్‌కి ఎంపికై హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో శిక్షణకు అడుగుపెట్టింది. 'చాలా సందర్భాల్లో చిన్నచిన్న విషయాలే పెద్దపెద్ద నేరాలకు దారితీస్తాయి. ఒక బాధ్యతగల అధికారిణిగా నా వద్దకు వచ్చే ఏ చిన్న అంశాన్నీ నిర్లక్ష్యం చేయను. సమస్య తెలుసుకుని పరిష్కారంకోసం ప్రయత్నిస్తా. ముఖ్యంగా పిల్లలు, మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టడమే నా మొదటి ప్రాధాన్యం...' అని అంటోందీ ప్రతిభావని.

– వి. వీరభద్రం, ఈనాడు హైదరాబాద్

# ఆ నలుపు పోయేదెలా?

**నేను బీటెక్ చదువుతున్నా. నాకు స్లీవ్‌లెస్ దుస్తులు వేసుకోవడం ఇష్టం. కానీ బాహుమూలల్లో నల్లగా ఉండటం వల్ల వేసుకోలేకపోతున్నా. దీనికి కారణం ఏంటి... ఆ చర్మం మామూలు రంగులోకి మారాలంటే... ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

– ఓ సోదరి

**డియర్ వసుంధర**



డా॥ శైలజ సూరపనేని
కాస్మెటిక్ స్కిన్‌కేర్ ఫిజీషియన్

ఇది చాలామందిలో సర్వసాధారణంగా కనిపించే సమస్య. పదేళ్ల పాపతో మొదలై వయసు పెరిగేకొద్దీ అధికమవుతుంది. మోకాళ్లు, మోచేతులు, రహస్య భాగాల దగ్గర చర్మం మందంగా, నల్లగా కనిపించడానికి కారణం ఎథాంతోస్ నిగ్రికానిస్ అనే సమస్య. కొందరిలో నలుపుదనంతో పాటు దుర్వాసనా ఉంటుంది. భారతీయులు... ముఖ్యంగా దక్షిణాది వారిలో ఈ సమస్య కనిపిస్తుంది. చర్మఛాయ తక్కువగా ఉండేవారిలో ఈ సమస్య ఎక్కువగా, తెల్లగా ఉండేవారిలో తక్కువగా ఉంటుంది. కొందరిలో ఇది వంశపారంపర్యంగానూ వస్తుంది. హెయిర్ రిమూవల్ క్రీములు తరచూ వాడుతున్నా... షేవింగ్ చేసుకునేటప్పుడు దానికి సంబంధించిన క్రీమ్, లోషన్ వాడకపోయినా... ఇలా కావొచ్చు. లావుగా ఉన్నా, ఇన్సులిన్ వాడుతున్నా, మెలనోసైట్స్ రెట్టింపు అవుతాయి. హార్మోన్ల అసమతుల్యత వల్ల వచ్చే హైపోథైరాయిడిజం, పీసీఓఎస్ వంటివాటితో... నియాసిన్‌ని ఎక్కువ మోతాదులో వాడుతున్నప్పుడు, గర్భనిరోధక మాత్రలు వేసుకునేవారిలోనూ చేతుల కింద చర్మం నల్లగా మారుతుంది. షేవింగ్, త్రెడింగ్, వ్యాక్సింగ్... ఏది చేసుకున్నా తప్పనిసరిగా సువాసనలేని మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. బరువుని అదుపులో ఉంచుకోవాలి. జంక్‌ఫుడ్ మానేయాలి. పిండి పదార్థాలు, చక్కెరలు లేని పదార్థాల్ని తినాలి. పీచు, మాంసకృత్తులు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు లభించే ఆహారాన్ని తీసుకోవాలి. సరిపడా నీరు తాగాలి. తీసుకున్న ఆహారానికి తగ్గట్లు వ్యాయామం చేయాలి.

**చికిత్స:** వైద్యుల్ని సంప్రదిస్తే కోజిక్ యాసిడ్, రెటినాయిడ్, క్యాల్సిపిట్రియోన్, విటమిన్ సి ఆధారిత క్రీముల్ని సూచిస్తారు. వీటితో మెలనోసైట్స్ సమస్య అదుపులోకి వస్తుంది. టీసీఏ కెమికల్ పీల్స్, ఎండీయాగ్ లేజర్, మైక్రో డెర్మాబ్రేషన్ వంటవాటితోనూ ఫలితం ఉంటుంది.

**సహజ చిట్కాలు:** బంగాళదుంప గుజ్జులో చెంచా పాలపొడి, తేనె కలిపి రాసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఫలితం ఉంటుంది. కొబ్బరి నూనెతో రోజూ మర్దన చేసినా క్రమంగా నలుపుదనం పోతుంది.

– మీ సందేహాలను vasubeauty@eenadu.net కు పంపించగలరు.

## 'అందాల చిన్ని కృష్ణుడు' ఎవరే..?

ముద్దులొలికే చిన్నారులను చూస్తే ఎవరైనా సరే- 'చిన్ని తండ్రి నిను చూడగా.. వేయి కళ్లైనా సరిపోవురా..' అంటూ పాడాల్సిందే. అలాంటిది మన చిన్నారులు ఏకంగా 'చిన్ని కృష్ణుడు' అవతారమెత్తేస్తే..? వారిని చూడడానికి నిజంగానే వెయ్యి కళ్లయినా చాలవు కదూ..! కృష్ణాష్టమి సందర్భంగా.. మరి మీ పిల్లల్ని కూడా చిన్ని కృష్ణుడు గెటప్‌లో అందంగా రడీ చేసి, ఆ ఫొటోలు మాకు పంపించండి. వాటిని వసుంధర.నెట్ లో ప్రచురిస్తాం. మా న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన ముద్దులొలికే మువ్వ గోపాలురకు 'లిటిల్ కృష్ణ' టైటిల్‌తో పాటు చక్కటి బహుమతులు సైతం అందిస్తాం.

ఫొటోలను www.vasundhara.net లో అప్‌లోడ్ చేయండి.

91212 92740



వారాంతంలో..



# అర్జునలొద్ది.. అందాలద్ది

గిరిజనుల ఖిల్లాగా పేరున్న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అద్భుతాలకు లోటు లేదు. ఇక్కడ ప్రతి ప్రదేశానిదీ ఓ ప్రత్యేకత. అలాంటివే తిర్యాణి మండలంలోని అర్జునలొద్ది, గుండాల జలపాతం. అలసిన మనసులకు హాయినిస్తాయివి. వారాంతపు విహార కేంద్రాలుగా పర్యాటకుల మనసును దోచుకుంటున్న ఈ ప్రశాంత ప్రదేశాలకు వెళదామా మరి!



## గుహలో పాల పొదుగు

దట్టమైన అడవిలో ఎత్తయిన కొండపై ఉంటుంది అర్జునలొద్ది. ఇక్కడి గుహలు మహాభారత కాలంలో పాండవులకు నీడనిచ్చాయని నమ్ముతారు. అరణ్యవాసంలో ఉండగా పంచపాండవులు ఈ ప్రాంతానికి వచ్చారనీ, ఇక్కడి సొరంగంలో ఆయుధాలను దాచుకున్నారనీ చెబుతారు. అదే సమయంలో భీముడు ఇదే ప్రాంతానికి చెందిన ఓ గిరిజన స్త్రీని వివాహం చేసుకున్నాడనే కథా ప్రచారంలో ఉంది. ఈ ప్రాంతాన్ని భీముడు పాలించాడనీ, తామంతా ఆయన వారసులమని లొద్దివాసుల విశ్వాసం. అర్జునలొద్ది ముఖద్వారం ముందు మైసమ్మ బండరాయి ఉంటుంది. 40 అడుగుల ఎత్తున్న బండరాయి మధ్యలో సొరంగం ఉంటుంది. ఇది లోపలికి ఎంత విస్తరించి ఉందో అంతుబట్టదు. సొరంగంలో కొద్ది దూరం వెళ్లాక.. లోపల ఆవు పొదుగు లాంటి ఆకారం, నిలువెత్తు స్తంభం కనువిందు చేస్తాయి. అర్జునలొద్దిలో తమ ఆరాధ్యదైవం కొలువై ఉన్నాడని గిరిజనులు భావిస్తారు. పంట విత్తే సమయంలో, కోతకు వచ్చిన అనంతరం ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు.

**చేరుకునేదిలా :** హైదరాబాద్ నుంచి ఆసిఫాబాద్‌కు బస్సులు ఉన్నాయి. అక్కడి నుంచి తిర్యాణి (30 కి.మీ.) వరకు బస్సులో వెళ్లాలి. తిర్యాణి నుంచి రొంపల్లి మీదుగా అర్జునలొద్ది గ్రామానికి చేరుకోవచ్చు. ఆటోలు, జీపులు ఉంటాయి. ఈ గ్రామం నుంచి రెండు కిలోమీటర్లు నడిస్తే అర్జునలొద్ది గుహలకు చేరుకోవచ్చు.

## పరవళ్లలో తడిసిపోవాలంటే...

గుహల సౌందర్యాన్ని కళ్లలో నింపుకొని బయటికి వచ్చేశాక... మనసును ఉరకలెత్తించాలనిపిస్తుంది. అప్పుడు అక్కడి నుంచి 4 కి.మీ. కాళ్లకు పనిచెబితే... హోరుమనే శబ్దం చెవులను చేరుతుంది. ఇంకో నాలుగు అడుగులు వేస్తే... అంతెత్తు నుంచి దూకుతున్న జలపాతం పరవళ్లతో పోటీపడి మనసు పరుగులు తీస్తుంది. చుట్టూ దట్టమైన పచ్చని అడవి, పక్షుల కిలకిలరావాలు, జలపాతం పాలనురగలతో సయ్యాట ఆడుతుంటే... చూడటానికి రెండు కళ్లు ఏమి సరిపోతాయనిపిస్తుంది.

- గుండాల జలపాతానికి చేరుకోవడానికి అర్జునలొద్ది నుంచి నాలుగు కిలోమీటర్లు స్థానికుల సాయంతో నడిచి వెళ్లాలి.

**మరోమార్గం:** హైదరాబాద్ నుంచి నిర్మల్ చేరుకోవాలి. అక్కడి నుంచి దండెపల్లికి (102 కి.మీ.) బస్సులో వెళ్లొచ్చు. అక్కడి నుంచి గుండాల గ్రామానికి (8 కి.మీ.) ప్రైవేట్ వాహనాల్లో చేరుకోవచ్చు. తర్వాత రెండు కిలోమీటర్లు నడిస్తే గుండాల జలపాతానికి వెళ్లొచ్చు.

– చొక్కాల రమేశ్, ఆసిఫాబాద్



# ఎగరడానికొద్దు తొందర!

రివ్వున వీచే గాలి.. చుట్టూ కొండలు.. అందమైన లోయలను చూడగానే పక్షిలా నింగికెగిరి ప్రకృతి అందాలను ఆస్వాదించాలనిపిస్తుంది. అసాధ్యమైన ఈ కోరిక పారాగ్లైడింగ్‌తో నెరవేరుతుంది. అయితే, ప్రమాదపుటంచుల్లో ఎగరడానికి సాహసించే ముందు ఈ విషయాలు గుర్తుంచుకోండి..

- సాధారణ పర్యాటకులు పారాగ్లైడింగ్‌లో పాల్గొన్నప్పుడు వారివెంట అనుభవజ్ఞుడైన పైలట్ ఉంటారు. వారి సూచనలు తప్పకుండా పాటించాలి.
- గాల్లో తేలిపోతున్నప్పుడు కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారు. కొందరు అతిగా భయపడుతుంటారు. ఈ రెండూ ప్రమాదకరమైనవే. దీనివల్ల పైలట్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది. ల్యాండ్ అయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలి.
- ఇలాంటి సాహసాలు చేయడానికి శారీరక ఫిట్‌నెస్ చాలా అవసరం.
- శిరస్త్రాణం, రక్షణ కవచాలు తప్పకుండా ధరించాలి.
- ల్యాండయ్యేటప్పుడు కొద్దిగా లయ తప్పినా ప్రమాదం జరగొచ్చు. కాళ్లపైనే ల్యాండ్ అయ్యేలా చూసుకోవాలి.
- అన్నిటికన్నా ముఖ్యంగా మానసికంగా పూర్తిగా సిద్ధమైతే తప్ప.. సాహసానికి పూనుకోవద్దు.

# రాకాసి ఇప్పుడే చూసేసి

కొమెడో సామ్రాజ్యం.. ఎన్నెన్నో వింతలకు నెలవైన ఇండోనేషియాలో ఉన్న అద్భుతమిది. రాక్షస బల్లులకు వారసులుగా భావించే డ్రాగన్స్ అడ్డాగా పేరొందింది ఫ్లోర్స్ దీవిలోని కొమెడో నేషనల్ పార్క్. పది అడుగుల బల్లులు.. బిరబిర నడుస్తూ.. బారెడు నాలుకను బయటికి తీస్తూ.. ఆశ్చర్యం కలిగిస్తాయి. ఈ రాకాసి బల్లులను చూసేందుకే ఇండోనేషియాకు వెళ్లే పర్యాటకులు ఉంటారు. అయితే ఈ అవకాశం కొద్ది రోజులే ఉంటోంది.



వచ్చే ఏడాది నుంచి కొమెడో నేషనల్ పార్క్‌లోకి పర్యాటకులను అనుమతించరాదని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అంతరించిపోతున్న డ్రాగన్స్ జాతిని కాపాడాలని నియంత్రణ విధించనుంది. పర్యాటకంగా ఆదాయం బాగానే ఉన్నా.. అరుదైన జాతి మనుగడ కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు.

దసరా సెలవులు ఎప్పుడా? అని ఇప్పట్నుంచే క్యాలెండర్ తిరిగేస్తుంటారు పిల్లలు. సెలవుల్లో యాత్రకు వెళ్తే...! అని పెద్దల ఆలోచన. ఇవన్నీ అనుకుంటుండగానే.. కాలం కరిగిపోతుంది.. సెలవులు దగ్గర పడ్తాయి. రైల్వే వెయింటింగ్ లిస్ట్‌లో పేరు వెతుక్కోవడమే మిగులుతుంది. దసరా విహారం సరదాగా సాగిపోవాలంటే.. ఇప్పుడే స్పందించండి.. ఇలా సన్నద్ధమవ్వండి.



దసరదాకు సన్నద్ధం

# లాభంగా వెళ్లి.. క్షేమంగా రండి

దసరా సంబరాలు మిన్నంటే పర్యాటక కేంద్రాలు ఎన్నో ఉన్నాయి. ఆయా ప్రాంతాలు చుట్టొచ్చేలా ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే.. స్వామి కార్యం.. స్వకార్యం రెండూ కలిసి వస్తాయి.

## మైసూర్ టు అగుంబే

దసరా వైభవం చూడాలంటే మైసూర్‌కు వెళ్లాల్సిందే. లక్షల మంది ప్రజలు పాల్గొనే మైసూర్ దసరా ఉత్సవాలు కన్నడ సంస్కృతిని కళ్లముందు ఉంచుతాయి. మైసూర్ నుంచి ముందుకు వెళ్లే కొద్దీ ఎన్నెన్నో చారిత్రక, ఆధ్యాత్మిక విహార కేంద్రాలు పలకరిస్తాయి. మైసూర్, బేలూరు, హాలిబేడు, చిక్కమగళూరు, హోరనాడు, శృంగేరి, అగుంబే దారిలో అద్భుతమైన ఆటవిడుపు లభిస్తుంది. మైసూర్ దాకా రైలులో వెళ్లి.. అక్కడి నుంచి ట్యాక్సీలో ఇవన్నీ చూసేయొచ్చు.



## రాజ్‌కోట్ టు డయ్యూ

దాండియా ఆటలు, పడుచుల పాటలతో దసరా వేళలో గుజరాత్ అంతా సరదాలే కనిపిస్తాయి. సంప్రదాయాలు ఒకవైపు, నోరూరించే వంటకాలు మరోవైపు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. అక్కడి దాకా వెళ్తేనే కదా.. వీటిని ఆస్వాదించగలం. తెలుగు రాష్ట్రాల నుంచి టూర్ ఆపరేటర్లు ద్వారక, సోమ్‌నాథ్ యాత్రలు నిర్వహిస్తున్నారు. రాజ్‌కోట్, ద్వారక, పోరుబందర్, సోమ్‌నాథ్, డయ్యూ ప్రాంతాల విహారం ఆధ్యాత్మిక ఆనందంతో పాటు మానసిక ఉల్లాసాన్నీ కలిగిస్తుంది. అహ్మదాబాద్ వరకు రైళ్లు, విమానంలో వెళ్లి.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో పర్యటన కొనసాగించవచ్చు.



## కోల్‌కతా వీధుల్లో

దసరా నవరాత్రులకు చిరునామా కోల్‌కతా నగరం. వీధివీధిలో అమ్మవారి మంటపాలు వెలుస్తాయి. ఇంటింటా పండగ సందడి కనిపిస్తుంది. దీనిని ఆస్వాదించాలంటే దసరా కన్నా మించిన సమయం లేదు. కోల్‌కతా విహారం చరిత్రను పరిచయం చేస్తుంది. సంప్రదాయాల గొప్పదనాన్ని తెలియజేస్తుంది. రామకృష్ణ పరమహంస, వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయుల ఔన్నత్యాన్ని చాటి చెబుతుంది. పనిలోపనిగా సుందర్‌బన్, డార్జిలింగ్, విష్ణుపూర్ తదితర ప్రదేశాలూ చూడొచ్చు.

పండగ దగ్గర పడుతున్న కొద్దీ.. బస్ టికెట్ల ధరలు రెండింతలుంటాయి. రైళ్ల గురించి ఆలోచించే ప్రసక్తే ఉండదు. చూస్తుండగానే సెలవులు అయిపోతుంటాయి. విహారం వాయిదా పడుతుంది. ముందుగా సన్నద్ధం కాకపోతే ఇదీ పరిస్థితి. సరైన సమయంలో ఏర్పాట్లన్నీ చేసుకోగలిగితే.. యాత్ర సజావుగా సాగుతుంది. విహారానికి వెళ్లాలని అనుకున్నాక.. అందుబాటులో ఉన్న వనరులను పక్కాగా ఉపయోగించుకోగలిగితే.. అంతో ఇంతో ఖర్చు కలిసి వస్తుంది.

## పక్కాగా అంచనా..

టికెట్లు, బస.. ఎంత ముందుగా ఈ ఏర్పాట్లు చేసుకుంటే అంత మంచిది. ఫలానా ప్రదేశానికి వెళ్లాలని అనుకున్న తర్వాత.. అక్కడికి చేరడానికి అనువైన మార్గమేమిటో తెలుసుకోవాలి. విమాన యానమా, రైలు మార్గమా నిర్ణయించుకున్న తర్వాత మిగతా వ్యవహారాలు చక్కబెట్టుకోవాలి.

- ముందుగా ఏ ప్రాంతానికి వెళ్లాలనుకుంటున్నారో నిర్ణయానికి రావాలి. పర్యాటక కేంద్రం ఎంపికలో కుటుంబసభ్యుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి.
- వాతావరణం, ప్రయాణ వసతి, బస సౌకర్యం తదితర విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి.
- పర్యటన ఎన్ని రోజులు, బడ్జెట్ పరిధిపై కచ్చితమైన అంచనాకు రావాలి.
- అనుకున్న బడ్జెట్‌లో ఏమైనా ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయేమో తెలుసుకోవాలి.

## ఆఫర్లుంటాయ్..

విహారయాత్ర బడ్జెట్‌ను నిర్ణయించేది ప్రయాణ టికెట్లు, బస ఖర్చులే. టికెట్లు ఎంత ముందుగా బుక్ చేసుకుంటే అన్ని ఆఫర్లు లభించే ఆస్కారం ఉంటుంది. క్రెడిట్, డెబిట్ కార్డు రీడీమ్ పాయింట్లతోనూ విమాన టికెట్లు, ఇతర టికెట్లు బుక్ చేసుకునే సౌలభ్యం ఉంటుంది. పలు వెబ్‌సైట్లు టికెట్ బుకింగ్‌పై ఊరించే ఆఫర్లు ఇస్తుంటాయి. పండగ సీజన్ దగ్గరికొచ్చే కొద్దీ వీటికి డిమాండ్ పెరుగుతుందని గుర్తించండి. డెబిట్/క్రెడిట్ కార్డు బుకింగ్స్‌పై వాయిదాల ఆఫర్లు కూడా ఉంటాయి. వాటిని ఉపయోగించుకుంటే.. ప్రయాణ భారం తగ్గుతుంది. మేక్‌మై ట్రిప్, క్లియర్‌ట్రిప్ వంటి ట్రావెల్ యాప్‌లు ప్యాకేజీలపై వాయిదాలు ప్రకటిస్తుంటాయి. సున్నా వడ్డీపై లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొన్ని బ్యాంకులు విహారయాత్రలకు రుణాలు అందిస్తున్నాయి. తక్కువ వడ్డీతో సులభ వాయిదాల్లో చెల్లించవచ్చు. దేశీయ విహారాలకు రుణం అవసరం రాకపోవచ్చు. బ్యాంకు రుణంతో.. విదేశీ పర్యటన కల నెరవేర్చుకోవచ్చు.



## ఇవీ చూసుకోండి..

దసరా పర్యటనల్లో.. వినోదయాత్రలే కాకుండా.. తీర్థయాత్రలూ ఉంటాయి. రామేశ్వరం నుంచి కాశీ, పూరీ నుంచి ద్వారక వరకు ఏ క్షేత్ర పర్యటనకైనా ఈ సమయం అనుకూలమే. అందుకే చాలామంది తీర్థయాత్రలకు వెళ్తుంటారు. అదే సమయంలో చుట్టుపక్కల ఉన్న పర్యాటక కేంద్రాలనూ చుట్టేస్తుంటారు. దసరా నవరాత్రుల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. దర్శనం వేళల్లో మార్పులు ఉంటాయి. తీరా అంతదూరం వెళ్లిన తర్వాత.. దర్శనం చేసుకోలేకపోతే యాత్ర సంపూర్ణం కాలేదనిపిస్తుంది. ప్రముఖ పుణ్యక్షేత్రాలకు సంబంధించిన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా అవసరమైన సమాచారం పొందవచ్చు.

## వాళ్లకు ప్రత్యేకం..

సెలవుల్లో విహారాలన్నీ.. దాదాపుగా సకుటుంబ సమేతంగానే ఉంటాయి. ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగాలంటే.. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహారం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకూడదు. ప్రయాణానికి ముందే వ్యక్తిగత వైద్యుడిని కలిసి.. తగిన సూచనలు, అత్యవసర పరిస్థితుల్లో వేసుకోవాల్సిన మందుల వివరాలు తెలుసుకోవాలి. సొంత వాహనాల్లోనే బయల్దేరినా.. గంటల తరబడి ప్రయాణించొద్దు. బృందంలో వయసు పైబడిన వారుంటే.. ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి. నాలుగైదు గంటలకు ఒకసారి అరగంట విరామం ఇవ్వడం మరచిపోవద్దు. అర్ధరాత్రి, అపరాత్రి ప్రయాణాలు చేయొద్దు. రాత్రయ్యేసరికి ఏదైనా బస కేంద్రానికి చేరుకునేలా ప్రణాళిక ఉండాలి. వీలైనంత ముందుగా స్పందించి.. ఈ నియమాలన్నీ పాటిస్తే.. లాభంగా వెళ్తారు.. క్షేమంగా వస్తారు.

లెట్స్ గో



# కోటలో పాగా వేద్దాం

ట్రావెలోకంలో మధ్యప్రదేశ్‌ది ప్రత్యేకమైన స్థానం. ఇక్కడి చారిత్రక నగరాలను పరిచయం చేయడానికి ఆ రాష్ట్ర పర్యాటకశాఖ హైదరాబాద్ నుంచి ప్రత్యేక ప్యాకేజీ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గ్వాలియర్, ఓర్చా, చందేరీ చూపించనుంది.

చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది గ్వాలియర్. సంగీత విద్వాంసుడు తాన్‌సేన్ జన్మించిన గ్వాలియర్‌లో.. నేటికీ సంగీత వైభవాన్ని చూడొచ్చు. కోటలు, మహళ్లు, ఉద్యానవనాలు, పురాతన ఆలయాలు గ్వాలియర్ గొప్పదనాన్ని కళ్ల ముందు ఉంచుతాయి! ఈ మహానగరానికి దగ్గర్లో బెత్వా నది ఒడ్డున ఉండే ఓర్చా మరో అద్భుతం. సుందరమైన కోటల్లో పాగా వేసిన తర్వాత.. బెత్వా నదిలో విహారం అద్భుతమనిపిస్తుంది. ఓర్చాకు సమీపంలో మరో పర్యాటక కేంద్రం చందేరి ఉంటుంది. ఇక్కడి చేనేత కార్మికుల కళా నైపుణ్యం చూసి ఔరా అనాల్సిందే! ఈ మూడు ప్రాంతాలతో పాటు పీతాంబరీ శక్తిపీఠం, బగళాముఖి కొలువై ఉన్న దతియా క్షేత్రాన్నీ ప్యాకేజీలో భాగంగా సందర్శించవచ్చు.

**నిడివి:** 3 రాత్రులు–4 పగళ్లు

**ధర:** రూ.15,000 (ఒక్కొక్కరికి నలుగురు ఉన్నప్పుడు)

**ప్యాకేజీలో:** సికింద్రాబాద్ నుంచి ఝాన్సీ, గ్వాలియర్ నుంచి సికింద్రాబాద్‌కు త్రీ టైర్ ఏసీ రైలు టికెట్లు, భోజన వసతి, ఏసీ గదిలో బస, ఏసీ వాహన సౌకర్యం కల్పిస్తారు.

వివరాలకు 98660 69000 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించండి





కృత్రిమ కాలును ఫెవీక్విక్‌తో అతికించుకుంటున్న రేహాన్

ఈ బాలుడి గాథ వింటే కష్టానికే కన్నీళ్లు వస్తాయి. బొమ్మలతో గడపాల్సిన వయసులో తన కాళ్లను తానే బాగుచేసుకోవలసిన స్థితి. నడవడానికి ఉపయోగపడే స్టాండుతోనే ఆడుకోవలసిన పరిస్థితి. ఇదీ ఆరేళ్ల రేహాన్ కథ...

-ఈనాడు, సంగారెడ్డి

# కాళ్లు లేవు... నడిపించే నాన్నా లేడు!

రేహాన్ సొంతూరు సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్. రేహాన్‌కు మూడేళ్ల క్రితం వైరల్ జ్వరం వచ్చింది. సంగారెడ్డి ఆసుపత్రికి ద్విచక్ర వాహనంపై తండ్రి హైదర్, తల్లి షహీదాబేగం, చెల్లి రిషాతో కలిసి వెళ్లాడు. దారిలో ద్విచక్ర వాహనం టైరు పగిలింది. దాంతో వాహనం డివైడర్‌ను ఢీకొని నలుగురూ రోడ్డుకు అవతలి వైపు ఎగిరిపడ్డారు. అదే సమయంలో వెళుతున్న లారీ చక్రాల కింద పడి ఏడాది వయసున్న రిషా దుర్మరణం పాలైంది. ఈ బాలుడి కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. తల్లి షహీదాబేగం కాళ్లు విరగ్గా తండ్రి హైదర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. రేహాన్ రెండు కాళ్లను తొలగించారు. షహీదాకు శస్త్రచికిత్స చేసి, నాలుగు రాడ్లు వేశారు. మొత్తంగా రూ.4 లక్షలు ఖర్చు అయింది. అప్పులు తేవడంతో వడ్డీలు పెరిగాయి. షహీదా కాళ్లలో ఉన్న రాడ్లను తొలగించగా... ఇన్‌ఫెక్షన్ అయింది. చికిత్సకు రూ.లక్ష వరకు అవుతుందని వైద్యులు తెలిపారు. ఇన్ని ఆర్థిక సమస్యలను తట్టుకోలేక ఏడాది క్రితమే తండ్రి ఇల్లు విడిచి వెళ్లిపోయాడు. ఏ దిక్కూ లేని షహీదా కొడుకును తీసుకొని పుట్టింట్లో ఉన్న 70 సంవత్సరాల తండ్రి పంచన చేరింది. హైదరాబాద్‌కు చెందిన ఆదిత్య ఫౌండేషన్ వారు రేహాన్‌కు కృత్రిమ కాళ్లను అందించారు. అందులో ఒకటి విరిగిపోవడంతో ఫెవీక్విక్‌తో అతికించుకున్నా ఫలితం దక్కలేదు. నొప్పులను భరిస్తూనే షహీదా తన కొడుకును పాఠశాలకు పంపిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే పింఛనుతోనే జీవితాలను నెట్టుకొస్తున్నారు. మానవతావాదుల సాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు.



కాలికి ఇన్‌ఫెక్షన్ అయిన తల్లి షహీదాతో రేహాన్

## ప్రవాస భారతీయుల ఉదార 'హృదయ'ం

### రూ.85 లక్షల భూరి విరాళం

ఈనాడు, హైదరాబాద్: హృదయసంబంధ లోపాలతో జన్మించే పేదదేశాల పిల్లలకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించే హార్ట్ టు హార్ట్ ఫౌండేషన్‌కు ప్రవాస భారతీయులు రూ.85 లక్షలు (1.2లక్షల డాలర్లు) విరాళంగా అందించారు. ఫౌండేషన్ తరఫున ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్‌కు ఈ నిధులను అందజేశారు. అమెరికా క్రికెట్ బోర్డు డైరెక్టర్ వేణుకుమార్ రెడ్డి పిసికె ఆధ్వర్యంలో ఇటీవల అట్లాంటాలో 'హార్ట్ టు హార్ట్ విత్ సునీల్ గావస్కర్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రవాస భారతీయులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.




'హార్ట్ టు హార్ట్ విత్ సునీల్ గావస్కర్' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వేణుకుమార్‌రెడ్డి

## నిమ్స్ సంచాలకుడి కొనసాగింపు

ఈనాడు, హైదరాబాద్: నిమ్స్ సంచాలకుడిగా డాక్టర్ మనోహర్‌ను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయన పదవీకాలం ఈ నెల 26న ముగియనుండటంతో, మరికొంతకాలం కొనసాగేలా దస్త్రంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదముద్ర వేశారు. ఉత్తర్వులు శుక్రవారం వెలువడతాయని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి.

# విపక్షాలది అసహనం

- వాటికి ప్రజాబలం లేదు
- నిందారోపణలు చేస్తున్నాయి
- పుర ఎన్నికల్లో ఆ పార్టీలను చిత్తు చేయాలి: కేటీఆర్



సభ్యత్వ నమోదుపై పార్టీ ఇన్‌ఛార్జులతో నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తున్న కేటీఆర్

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి బలమైన శక్తిగా ఎదిగిందని, 60 లక్షల సభ్యత్వాలను నమోదు చేసిందని, తమకు దరిదాపుల్లో ఏ పార్టీ లేదని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. విపక్ష పార్టీల్లో అసహనం పెరిగిందని, తెరాసపై నిందారోపణలు చేస్తున్నాయని, పార్టీ శ్రేణులు వాటిని తిప్పికొట్టాలన్నారు. వచ్చే పురపాలక ఎన్నికల్లో తెరాస సత్తా చాటాలని, జిల్లా, మండల పరిషత్ ఎన్నికల మాదిరే విజయాలు సాధించాలని ఉద్బోధించారు. ఈ నెలాఖరు నాటికి అన్ని నియోజకవర్గాల్లో పార్టీ కమిటీలను పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరులో నియోజకవర్గ సమీక్ష సమావేశాలను నిర్వహిస్తామని వివరించారు.

దసరా నాటికి 20 జిల్లాల్లో కార్యాలయాలు సిద్ధమవుతాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని ప్రారంభిస్తారని తెలిపారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ సభ్యత్వ నమోదును సమీక్షించారు. పార్టీ ఇన్‌ఛార్జులు 69 మంది ఇందులో పాల్గొన్నారు. తెరాస సంస్థాగతంగా బలపడిందని సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభించిందని కేటీఆర్ అన్నారు. "ప్రతి నియోజకవర్గానికి సగటున 50 వేల మంది చొప్పున సభ్యత్వాలు నమోదయ్యాయి. ఏ పార్టీకీ ఇంత మంది సభ్యులు లేరు. సభ్యత్వ నమోదును విజయవంతం చేసిన ఇన్‌ఛార్జులను, ఎమ్మెల్యేలను అభినందిస్తున్నా. నమోదైన మొత్తం 60 లక్షల మందిలో 20 లక్షల మంది క్రియాశీల సభ్యులు. వీరు పూర్తి స్థాయిలో పార్టీకి పనిచేస్తారు. వీరందరికీ గుర్తింపు కార్డులిస్తాం. పార్టీ కమిటీల్లో వీరే ఉంటారు. సభ్యత్వ రుసుం కింద ఇప్పటిదాకా రు.20.25 కోట్లు వచ్చింది. ఇంకా రూ.4.50 కోట్లు రావాలి. సభ్యత్వ నమోదు ప్రక్రియ గురువారంతో ముగిసింది. డిజిటలీకరణ కూడా పూర్తికావచ్చింది. బూత్, గ్రామ, మండల, బస్తీ, వార్డు కమిటీలను ఈ నెల 31 వరకు పూర్తి చేయాలి. అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయాలి. కమిటీలు, సంఘాల్లో 51 శాతం రిజర్వేషన్లను పాటించాలి. కమిటీల ఏర్పాటు పూర్తయిన నియోజకవర్గాల్లో నేను పర్యటిస్తా.

### పురపాలక ఎన్నికలపై...

రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు ప్రజాదరణ కోల్పోయాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు కళకళలాడుతుంటే ప్రతిపక్షాలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ప్రతీదాన్ని రాద్ధాంతం చేసేందుకు యత్నిస్తున్నాయి. వాటికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. పురపాలక ఎన్నికలు రాబోతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్, భాజపాలను చిత్తు చేయాలి. ప్రతి పురపాలక సంఘాన్ని, కార్పొరేషన్‌ను గెలవాలి" అని కేటీఆర్ అన్నారు.

### ఆరోగ్యశ్రీకి ఆయుష్మాన్‌భవ సాటి రాదు: కేటీఆర్

కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్‌భవ పథకం కంటే తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ ఎన్నో రెట్లు మెరుగైందని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం ట్విటర్‌లో పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో 77 లక్షల కుటుంబాలకు లబ్ధి కలుగుతుండగా... ఆయుష్మాన్‌భవలో కేవలం 25 లక్షల కుటుంబాలకే అర్హత ఉంటుందని చెప్పారు. రెండు పథకాలను పోలుస్తూ ఆయన ట్విటర్‌లో వివరాలను అందించారు.

### కేసీఆర్ నియోజకవర్గం అగ్రస్థానం

సభ్యత్వ నమోదులో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అగ్రస్థానం పొందింది. పార్టీ ఎమ్మెల్యే లేని ములుగు నాలుగో స్థానంలో నిలవడంపై కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల 63,400 సభ్యత్వాలతో 12వ స్థానంలో నిలిచింది.

**సభ్యత్వ నమోదులో మొదటి పది**

| స్థానం | నియోజకవర్గం | సభ్యత్వాలు |
|---|---|---|
| 1. | గజ్వేల్ | 90,575 |
| 2. | మేడ్చల్ | 80,175 |
| 3. | పాలకుర్తి | 74,650 |
| 4. | ములుగు | 72,262 |
| 5. | మహబూబాబాద్ | 70,475 |
| 6. | సత్తుపల్లి | 69,850 |
| 7. | పాలేరు | 69,175 |
| 8. | సూర్యాపేట | 66,875 |
| 9. | సిద్దిపేట | 64,575 |
| 10. | వర్ధన్నపేట | 64,850 |

### ఎన్నికలు అడ్డుకునేందుకు విపక్షాల కుట్ర: పల్లా

తెలంగాణలో పురపాలక ఎన్నికలను అడ్డుకునేందుకు కాంగ్రెస్, భాజపా కుట్రలు చేస్తున్నాయని శాసనమండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో తెరాసను ఎదుర్కొనే సత్తా లేకపోవడంతో అడ్డంకులు కల్పించేందుకు ఆ నాయకులు యత్నిస్తున్నారని.. గురువారం పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. 'పురపాలక ఎన్నికలకు మేం సిద్ధంగాఉన్నాం. ఈ ఎన్నికలంటేనే ప్రతిపక్షాలు భయపడుతున్నాయి. గెలిచేంత దమ్ము వాటికి లేదు. కేవలం గాలివాటంగానే లోక్‌సభ ఎన్నికల్లో కొన్ని స్థానాలను అవి గెలుచుకున్నాయి. ఇక్కడ అమలవుతున్నన్ని పథకాలు సంఖ్యాపరంగా దేశంలో మరెక్కడా లేవు' అని పల్లా పేర్కొన్నారు.

# అమరావతిపై మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వ్యాఖ్యలపై నేతలంతా తలోమాటా అంటుండటంతో అమరావతిపై అనుమానపు మేఘాలు కమ్ముకుంటున్నాయి. దీనిపై గురువారం విపక్ష నేత చంద్రబాబు స్పందిస్తూ రాజధాని ఉనికి లేకుండా చేసేందుకే ప్రభుత్వం అమరావతి విషయంలో కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. ఈ కుట్రను శనివారం తాను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించనున్నట్లు ప్రకటించారు. అమరావతిపై వైకాపా ప్రభుత్వం దుష్టరాజకీయాలు చేస్తోందని తెదేపా ఎంపీ గల్లా జయదేవ్ కూడా ధ్వజమెత్తారు. మరోవైపు రాష్ట్ర రాజధానిని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, బొత్స వ్యాఖ్యలను అంతా వక్రీకరిస్తున్నారంటూ రాష్ట్ర జలవనరుల మంత్రి అనిల్‌కుమార్, పరిశ్రమల మంత్రి గౌతమ్ రెడ్డి, పౌరసరఫరాల మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) వ్యాఖ్యానించటం విశేషం.

### ఉనికి లేకుండా చేసేందుకే: చంద్రబాబు

అమరావతికి ఉనికి లేకుండా చేసేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాజధాని ప్రాంతాన్ని ముంచేందుకు కుట్రలు పన్నటం ఇందులో భాగమే. దీనిలో అమాయక ప్రజలు పావులు కావటమే దురదృష్టకరం. నేను ఉంటున్న ఇంట్లోకి నీళ్లు రప్పించాలన్న దురుద్దేశంతో వేలాది మందిని నిరాశ్రయులను చేశారు. ఇది ప్రభుత్వం కావాలని సృష్టించిన 'మ్యాన్ మేడ్' విపత్తు కాబట్టి ఈ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ ప్రభుత్వ కుట్రలేమిటో శనివారం పవర్‌పాయింట్ ద్వారా బహిర్గతం చేస్తా.

### రాజధానిపై దుష్టరాజకీయాలు: ఎంపీ గల్లా జయదేవ్

అమరావతిపై వైకాపా ప్రభుత్వం దుష్టరాజకీయాలకు తెరలేపింది. మంత్రి బొత్స వ్యాఖ్యలు చూస్తుంటే అసలీ ప్రభుత్వానికి రాజధానిని నిర్మించే ఆలోచన ఉందో లేదో కూడా అర్థం కావటం లేదు. దీనిపై సీఎం స్పష్టత ఇవ్వాలి. వరద సహాయక చర్యల్లో విఫలమైన ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చేందుకే అమరావతిపై బురద రాజకీయాలు చేస్తోంది.

### అపోహలన్నీ ప్రతిపక్షాల సృష్టే: మంత్రి గౌతమ్‌రెడ్డి

రాష్ట్ర రాజధాని అమరావతే, ఈ విషయంలో ఎలాంటి అపోహలూ వద్దు. పురపాలక మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలను తెదేపా పనిగట్టుకునే వక్రీకరించింది.

### ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదం: మంత్రి అనిల్ యాదవ్

ఇటీవల వచ్చిన వరదలను చంద్రబాబు 'మ్యాన్ మేడ్' విపత్తు అనటం హాస్యాస్పదం. రాష్ట్ర రాజధానిని మారుస్తామన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు.

### ముంపునకు బాధ్యత గత ప్రభుత్వానిదే: మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి ముంపునకు గత ప్రభుత్వ నిర్ణయాలే కారణం. వాళ్లు శివరామకృష్ణ కమిటీ నివేదికను విస్మరించటం వల్లనే నేడు రాజధాని ముంపు బారినపడింది. చిన్నపాటి వరదలకే ఇలా మునిగితే 2009 నాటి వరద పరిస్థితి పునరావృతమైతే ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవాలి.

### అన్నీ విపరీత అర్థాలే: మంత్రి కొడాలి నాని

అమరావతి విషయంలో బొత్స వ్యాఖ్యల్లో తప్పేమీ లేదు. తెదేపా నాయకులే విపరీత అర్థాలు తీసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నారు.

## చెన్నమనేని పిటిషన్ ఎందుకు ఉపసంహరించుకున్నారు?

### సమాధానం చెప్పాలన్న ఆది శ్రీనివాస్

ఈనాడు, దిల్లీ: భారతీయ పౌరసత్వం కేసు విచారణలో ఉన్న అప్పీల్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు తెలపాలని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దిల్లీలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తప్పుడు పత్రాలతో భారతీయ పౌరసత్వం పొందిన రమేష్‌బాబు మరింత కాలయాపనకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలోనే కేంద్ర హోం శాఖ ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ రమేష్‌బాబు పౌరసత్వం చెల్లదని చెప్పిందని ఆయన పేర్కొన్నారు. రమేష్‌బాబు హైకోర్టును ఆశ్రయిస్తే మూడు నెలల సమయం ఇచ్చిందని.. మూడు వారాల్లో కేంద్ర హోం శాఖ వద్ద ఇరు వర్గాలు అప్పీలు చేసుకోవాలని సూచించిందని తెలిపారు. తాను కేంద్ర హోం శాఖలో అప్పీలు చేశానని.. ఇక్కడకు రాకుండా రమేష్‌బాబు డివిజన్ బెంచ్‌కు వెళ్లారని చెప్పారు.

# జనవరిలో జేఈఈ మెయిన్స్

- మే లో యూజీ నీట్ పరీక్ష
- పరీక్షల తేదీలు ప్రకటించిన ఎన్‌టీఏ

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్, మెడికల్, మేనేజ్‌మెంట్, నెట్ తదితర ప్రవేశ పరీక్షల షెడ్యూలును జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. ఐఐటీల్లో 2020-21 విద్యాసంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జనవరి 6 నుంచి 11 వరకు జేఈఈ మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఎంబీబీఎస్ కోర్సు ప్రవేశాలకు నిర్వహించే నీట్-2020 పరీక్ష 2020 మే 3న జరగనుంది. రెండో జేఈఈ మెయిన్స్ పరీక్ష 2020 ఏప్రిల్ 3 నుంచి 9 వరకు నిర్వహించనుంది.

**పరీక్షల షెడ్యూలు ఇలా...**

**జేఈఈ మెయిన్స్ (జనవరి 2020)**

దరఖాస్తు - 2019 సెప్టెంబరు 2 - 30
ప్రవేశపత్రాల జారీ - 2019 డిసెంబరు 6
పరీక్ష నిర్వహణ - 2020 జనవరి 6 నుంచి 11
ఫలితాల వెల్లడి - 2020 జనవరి 31

**యూజీ -నీట్ - 2020**

దరఖాస్తు - 2019 డిసెంబరు 2 - 31
ప్రవేశపత్రాల జారీ - 2020 మార్చి 27
పరీక్ష నిర్వహణ - 2020 మే 3
ఫలితాల వెల్లడి - 2020 జూన్ 4

**జేఈఈ మెయిన్స్ (ఏప్రిల్ 2020)**

దరఖాస్తు - 2020 ఫిబ్రవరి 7-మార్చి 7
ప్రవేశపత్రాల జారీ - 2020 మార్చి 16
పరీక్షల నిర్వహణ - 2020 ఏప్రిల్ 3-9
ఫలితాల వెల్లడి - 2020 ఏప్రిల్ 30

**మిగతా పరీక్షల తేదీలు**

ఐఐఎఫ్‌టీ - 2019 డిసెంబరు 1
యూజీసీ నెట్ (డిసెంబరు)- 2019 డిసెంబరు 2- 6
యూజీసీ నెట్ (జూన్) - 2020 జూన్ 15 - 20
సీఎస్ఐఆర్ నెట్ (డిసెంబరు)-2019 డిసెంబరు 15
సీఎస్ఐఆర్ నెట్ (జూన్)- 2020 జూన్ 21
సీమ్యాట్ - 2020 జనవరి 24
జీప్యాట్ - 2020 జనవరి 24
ఏఐఏపీజీఈటీ - 2020 ఏప్రిల్ 29
ఎన్‌సీహెచ్‌ఎం - 2020 ఏప్రిల్ 25
ఇగ్నో ఎంబీఏ, బీఈడీ- 2020 ఏప్రిల్ 29
ఐసీఏఆర్ ఏఐఈఈఏ - 2020 జూన్ 1
జేఎన్‌యూఈటీ - 2020 మే 11 నుంచి 14
డీయూఈటీ - 2020 జూన్ 2 నుంచి 9

## పాఠశాలల ప్రార్థనకు విద్యాధికారులు

### హాజరుకావాలని విద్యాశాఖ ఆదేశాలు

దేవరుప్పుల, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండల, జిల్లా విద్యాధికారులు రోజూ ఏదో ఒక పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై, గమనించిన అంశాలను ఉదయం 11 గంటలలోపు చరవాణి ద్వారా వివరాలు ఇవ్వాలని విద్యా శాఖ గురువారం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా విద్యాధికారి ఆ వివరాలన్నింటినీ విద్యాశాఖకు పంపించాల్సి ఉంటుంది. కొన్ని పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడంలేదని ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. మండల, జిల్లా విద్యాధికారులు రోజూ ఒక పాఠశాలకు హాజరు కావడంతోపాటు తమ ఆధీనంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను చరవాణి ద్వారా పలకరించి ఆ రోజు ప్రార్థన సమయానికి ఎంతమంది ఉపాధ్యాయులు హాజరయ్యారనే వివరాలు తెలుసుకోవాలని విద్యాశాఖ భావిస్తోంది.

# ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు అమిత్‌షా

- జాతీయ పోలీసు అకాడమీలో రేపు కార్యక్రమం
- శిక్షణలో పాల్గొన్న 92 మంది
- తెలంగాణ క్యాడర్‌కు పీఎం బ్యాటన్, హోంమంత్రి రివాల్వర్ విజేత



తెలంగాణ క్యాడర్‌కు ఎంపికైన గోష్ అలాం, జి.వినీత్, పి.శబరీష్

ఈనాడు, హైదరాబాద్: శిక్షణ పూర్తిచేసుకున్న ఐపీఎస్ అభ్యర్థులకు శనివారం పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహిస్తున్నట్లు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ సంచాలకులు అభయ్ వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. పరేడ్ ఏర్పాట్లపై గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2017 బ్యాచ్ ఐపీఎస్ అభ్యర్థుల ప్రాథమిక శిక్షణ ముగిసిందని, 12 మంది మహిళలతోపాటు మొత్తం 92 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారని అభయ్ వివరించారు. 2016 బ్యాచ్‌కి చెందిన 19 మంది కూడా పరేడ్‌లో పాల్గొంటారని వెల్లడించారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో 11 మంది వైద్య విద్య అభ్యసించినవారు, 57 మంది ఇంజినీరింగ్ పూర్తి చేసినవారు ఉన్నారని తెలిపారు. ఆరుగురు భూటాన్, అయిదుగురు నేపాల్ దేశానికి చెందిన వారు కూడా శిక్షణ పూర్తిచేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంయుక్త సంచాలకులు మధుసూదన్‌రెడ్డి, ఉప సంచాలకులు నిఖిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల క్యాడర్లకు ఆరుగురు

శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థుల్లో ఏపీ, తెలంగాణ క్యాడర్లకు ముగ్గురు చొప్పున ఎంపికయ్యారు. వీరిలో దిల్లీకి చెందిన గోష్ అలాం, కర్ణాటకకు చెందిన జి.వినీత్, పి.శబరీష్‌లు తెలంగాణ క్యాడర్‌కు నియమితులయ్యారు. ఏపీకి చెందిన బిందు మాధవ్ గరికపాటి, తెలంగాణకు చెందిన వాసన్ విద్యాసాగర్‌నాయుడు, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన తుహిన్ సిన్హాలు ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు ఎంపికయ్యారు. అత్యుత్తమ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరచి ప్రధానమంత్రి బ్యాటన్, హోంమంత్రి రివాల్వర్‌లు పొందిన గోష్ అలాం తెలంగాణ క్యాడర్‌కు చెందటం గమనార్హం. వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన మొత్తం 42 మంది ప్రత్యేక ట్రోఫీలకు ఎంపికయ్యారు. వీరికి అమిత్‌షా చేతుల మీదుగా ట్రోఫీలు అందజేయనున్నారు.

## ఆర్టీసీ బస్సులో మోదీ!



ప్రధానమంత్రి మోదీ ఆర్టీసీ బస్సు ఎక్కి తనిఖీ చేస్తున్నారనుకుంటే పప్పులో కాలేసినట్లే. అచ్చం ప్రధాని రూపురేఖలతో ఉన్న ఈయన షేక్ అయ్యూబ్. ఆదిలాబాద్ బొక్కలగూడకు చెందినవారు. ఆర్టీసీలో బస్సు డ్రయివర్‌గా పనిచేస్తున్నారు. జుట్టు, ముఖ కవళికలు, నడక అన్నీ మోదీలా ఉన్న ఈయనతో పలువురు స్వీయచిత్రాలు తీసుకుంటూ ఉంటారు. మోదీ బయోపిక్ తీయడానికి ఓ సినీ దర్శకుడు కూడా ఈయనను సంప్రదించారట. మోదీని ఒక్కసారైనా కలవాలని ఉందని షేక్ అయ్యూబ్ తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

-ఈనాడు, ఆదిలాబాద్

# దేవాలయాలన్నింటిలో మట్టి వినాయక విగ్రహాలే

- దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: వినాయక నవరాత్రుల సందర్భంగా తెలంగాణలోని అన్ని ఆలయాల్లో మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించనున్నట్లు అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి(టీఎస్‌పీసీబీ) తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను గురువారం హైదరాబాద్‌లోని దేవాదాయశాఖ ప్రధాన కార్యాలయంలో ఆలయ ఈవోలకు ఆయన అందజేశారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలపై రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లను మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీసీబీ ద్వారా 1.60 లక్షల పర్యావరణహిత మట్టి విగ్రహాలను తయారు చేసి ఇంటింటికి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వినాయక చవితి పండగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణాన్ని కాపాడాలని ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అదనపు కమిషనర్ శ్రీనివాస రావు, పీసీబీ అధికారులు నగేష్, మురళీ మోహన్, ఎస్ఈఈ రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### దేశం, రాష్ట్రాల ప్రగతిలో సాంకేతికత కీలకం

శాస్త్ర, సాంకేతిక రంగాల పురోగతి ద్వారానే దేశం, రాష్ట్రాలు సామాజికంగా, ఆర్థికంగా ప్రగతిని సాధిస్తాయని ఈ రంగ నిపుణులు అభిప్రాయపడ్డారు. కొత్త ఆవిష్కరణలను ఒకరికొకరు పంచుకోవాలని, సాంకేతిక ఫలాల్ని అది అవసరమైన చివరివ్యక్తి వరకు చేర్చినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీఎస్‌కాస్ట్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మూడురోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ అటవీ, పర్యావరణం, సైన్స్‌అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు, పరిశోధకులు సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలు కనుగొనాలని, అవి పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసేలా ఉండాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు, విధానాల రూపకల్పనలో సాంకేతిక ఆవిష్కరణల్ని విస్తృతంగా వినియోగిస్తోందని చెప్పారు. పరిశోధనలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి హైదరాబాద్ నగరం అనువైందని అన్నారు.

**Southern Power Distribution Company of Telangana Limited**

**Tender Notice**

TSSPDCL intends for procurement of **a)** 11 KV Polymer Pin Insulators with GI Pins **b)** 11 KV Guy Insulators (HT) **c)** LT Guy Insulators **d)** reclamation of Muddy / Dirty Transformer Oil and **e)** 34 sq.mm AAA Conductor on e-procurement platform. For further details regarding detailed tender notification, tender specification and amendment to specification please visit **www.tssouthernpower.com** and **www.tender.telangana.gov.in**

Phone: **040-23431360, 1033**
E-mail: cgmpmm@tssouthernpower.com
[ID. SPDCLCORPO1196]

Sd/- **(M. BALARAJU)**
Chief General Manager (P&MM)

**P.V. NARSIMHA RAO TELANGANA VETERINARY UNIVERSITY**
Administrative Office, Rajendranagar, Hyderabad – 500 030
**e-Procurement Short Tender Notice**

The e-tenders are invited for purchase of laboratory equipment (IVF Lab, Biogas related and Microbiology equipment) for use at College of Veterinary Sciences, Korutla (Jagtial District), Mamnoor (Warangal District) and Rajendranagar (Hyderabad). The last date for online submission of bids in the e-Procurement portal and submission of filled in hard copies of tender forms at the Administrative office, PVNR TVU, Rajendranagar, Hyderabad is **06.09.2019, 4.00 PM.** For tender document please log on to **http://eprocurement.telangana.gov.in**. Tender ID : 140639 and for other information **http://tsvu.gov.in**

Sd/- **Associate Dean, CVSc.**, Korutla

**యెస్‌బ్యాంక్ షేరు కుదేల్**

- యెస్ బ్యాంక్ షేరు కుదేల్యయింది. బీఎస్‌ఈలో 13.91% పతనమై 56.30 వద్ద ముగిసింది
- పరిపాలనా వైఫల్యం, ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న సీజీ పవర్ నుంచి యెస్ బ్యాంక్‌కు బకాయిలు రావాల్సి ఉండటమే ఇందుకు నేపథ్యం
- సెన్సెక్స్ షేర్లలో అత్యధికంగా నష్టపోయింది కూడా యెస్ బ్యాంక్ షేరే

**సెన్సెక్స్ ▼587 36473 | నిఫ్టీ ▼177 10741**

| ఘనం (+) నిఫ్టీ | 22న | మార్పు% | గ్రహణం (-) నిఫ్టీ | 22న | మార్పు% |
|---|---|---|---|---|---|
| BRITANNIA INDU | 2440.75 | 2.36 | YES BANK | 56.30 | -13.91 |
| DR. REDDYS LABO | 2545.40 | 1.69 | VEDANTA | 129.05 | -7.79 |
| TECH MAHINDRA | 682.75 | 1.48 | INDIABULLS HSG | 450.55 | -6.82 |
| TCS | 2216.00 | 1.36 | BAJAJ FINSERV | 6767.35 | -5.30 |
| HUL | 1872.10 | 1.19 | BAJAJ FINANCE | 3114.10 | -4.52 |
| HCL TECH | 1078.90 | 0.82 | BPCL | 313.00 | -4.51 |
| | | | ZEE ENTER | 328.95 | -4.43 |

# నష్టగమనం



## వెంటాడిన మందగమన భయాలు

- ఉపశమన చర్యల ఆశలపై ప్రభుత్వం నీళ్లు
- సెన్సెక్స్ 587 పాయింట్లు పతనం ● 10800 దిగువకు నిఫ్టీ

'మార్కెట్ నష్టాలు ఇప్పటికైనా ఆగితే బాగుణ్ను' రాత్రి నిద్రపోయే ముందు.. ఉదయం నిద్రలేచాక మదుపరి కోరుకుంటున్న కోరిక. ఉదయం నష్టాలతో ప్రారంభమైతే కూడా.. మధ్యాహ్నం తర్వాతైనా తిరిగి లాభాల్లోకి వస్తుందే మోనని ఏ మూలనో అతనిలో ఆశ.. కాని ఏం చేద్దాం.. ఆ కోరిక.. ఈ ఆశ రెండూ నెరవేరడం లేదు. స్టాక్ మార్కెట్‌కు నష్టాలగమనం కొనసాగుతోంది. వరుసగా మూడో రోజూ డీలాపడింది. ఎఫ్‌పీఐల సర్‌ఛార్జీ పెంపు ప్రతిపాదనపై ఆందోళనలకు.. ఆర్థిక మందగమన భయాలు, రూపాయి క్షీణత తోడవడం ఇందుకు నేపథ్యం

**పడేశాయ్ ఇవే..**

- ఆర్థిక మందగమనంలో చిక్కుకున్న రంగాలకు ఉపశమన చర్యలు ఉండకపోవచ్చంటూ ప్రభుత్వం స్పష్టతనివ్వడం
- రూపాయి 8 నెలల కనిష్ఠానికి పడిపోవడం
- విదేశీ మార్కెట్లు నిస్తేజంగా కదలాడటం

**8 నెలల కనిష్ఠానికి రూపాయి..**

అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 8 నెలల కనిష్ఠానికి పడిపోయింది. గురువారం రూ.71.65 వద్ద బలహీనంగా ప్రారంభమైన రూపాయి ట్రేడింగ్ ఆ తర్వాత రూ.71.97 స్థాయికి పడిపోయింది. చివరకు క్రితం ముగింపుతో పోలిస్తే 26 పైసలు తగ్గి రూ.71.81 వద్ద స్థిరపడింది. డిసెంబరు 13న నమోదైన రూ.71.55 తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి.

**మధ్యాహ్నం మంట**

- సెన్సెక్స్ 37,087.58 పాయింట్ల వద్ద ఆరంభమైంది. ఇదే ఇంట్రాడే గరిష్ఠం కూడా.
- ఆ తర్వాత కూడా నష్టాల్లోనే కదలాడింది. ఎక్కడా కాస్తాయినా కోలుకోలేదు.
- మధ్యాహ్నం నుంచి అమ్మకాలు తీవ్రరూపం దాల్చడంతో 36,391.35 పాయింట్లకు పడిపోయింది.
- చివరకు 587.44 పాయింట్ల నష్టంతో 36,472.93 పాయింట్ల వద్ద ముగిసింది.
- నిఫ్టీ 177.35 పాయింట్లు కోల్పోయి 10,741.35 పాయంట్ల వద్ద స్థిరపడింది.
- సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలతో ముగియడం వరుసగా ఇది మూడో రోజు కావడం గమనార్హం.

**సెన్సెక్స్‌లో అత్యధిక 'పది' పతనం (%లో)**

| | | |
|---|---|---|
| యెస్ బ్యాంక్ | - | 13.91 |
| వేదాంతా | - | 7.76 |
| బజాజ్ ఫైనాన్స్ | - | 4.39 |
| టాటా మోటార్స్ | - | 4.14 |
| ఓఎన్‌జీసీ | - | 3.55 |
| హీరో మోటోకార్ప్ | - | 3.26 |
| ఎస్‌బీఐ | - | 3.24 |
| ఐసీఐసీఐ బ్యాంక్ | - | 3.17 |
| టాటా స్టీల్ | - | 2.83 |
| ఎన్‌టీపీసీ | - | 2.80 |

**ఆ ఒక్కటి**

సెన్సెక్స్‌లో 3 ఐటీ షేర్లతో పాటు హెచ్‌యూఎల్ షేరూ రాణించింది

**ఐటీ.. మేటి**

సెన్సెక్స్ 30లో కేవలం 4 షేర్లే సానుకూలంగా ముగిశాయి.

ఆ 4 షేర్లలో మూడు ఐటీ షేర్లే. అవి.. టెక్ మహీంద్రా, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్

| | జులై 22 | ఆగస్టు 22 | క్షీణత |
|---|---|---|---|
| సెన్సెక్స్ | 38031 | 36473 | -1558 (4.1%) |
| నిఫ్టీ | 11346 | 10741 | -605 (5.3%) |

ఈనాడు బిజినెస్

## డెక్కన్ క్రానికల్‌లో ఈడీ సోదాలు

**ఈనాడు, హైదరాబాద్:** బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని కేసులో డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ ప్రైవేటు లిమిటెడ్ కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. సికింద్రాబాద్, ఢిల్లీలలో ఉన్న ఆ సంస్థ కార్యాలయాల్లో సోదాలు జరిగాయి. 2006 నుంచి 2012 వరకూ వివిధ బ్యాంకుల నుంచి రూ.1200 కోట్ల రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన ఆరోపణలపై డెక్కన్ క్రానికల్ సంస్థపై అప్పట్లో సీబీఐ కేసులు నమోదు చేసింది. దీనికి సంబంధించి 2015లో మొత్తం ఆరు అభియోగపత్రాలు దాఖలు చేసింది. వీటి ఆధారంగా ఈడీ కూడా అప్పుడే కేసు నమోదు చేసింది. దర్యాప్తులో భాగంగా ఈడీ రూ.2017లో రూ.25 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసింది. మిగతా డబ్బు ఎటు వెళ్లిందన్న విషయం వెలికి తీసేందుకు ఈడీ అధికారులు తాజాగా సోదాలు చేపట్టారు. ఈడీ అధికారుల బృందం సికింద్రాబాద్‌లోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంలో గురువారం రోజంతా సోదాలు నిర్వహించి కంప్యూటర్ హార్డడిస్కులు, కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకుంది.

## ఏడాదిలో 20 కొత్త పాఠశాలలు

### విస్తరణ దిశగా కంగారూ కిడ్స్

**ఈనాడు, హైదరాబాద్:** ప్రీమియం ప్లే స్కూళ్ల సంస్థ కంగారూ కిడ్స్ ఎడ్యుకేషన్ ఏడాదిలో 15-20 కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు సిద్ధపడుతోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 100 ప్లే స్కూళ్లు, 25 ఉన్నత పాఠశాలను ఈ సంస్థ ఫ్రాంఛైజీ విధానంలో ఏర్పాటు చేసింది. వీటిని 3-4 ఏళ్లలో 350 వరకూ చేయాలని లక్ష్యంగా విధించుకున్నట్లు ముఖ్య కార్యనిర్వహణాధికారి శేషసాయి కేవీస్ తెలిపారు. ఇవన్నీ ఫ్రాంఛైజీ విధానంలోనే ఉంటాయని, అందులో 10-12 ప్లే స్కూళ్లు సొంతంగా ఉంటాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 9 కంగారూ కిడ్స్ స్కూళ్లు ఉండగా, ఏడాదిలో వీటి సంఖ్య 20 వరకూ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ, విశాఖపట్నం, వరంగల్‌పైనా దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఒక్కో పాఠశాల ఏర్పాటుకు రూ.25లక్షల వరకూ ఖర్చవుతుందని చెప్పారు.



**22న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)**

(100కు రూపాయలలో)

**కోడిగుడ్లు**

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 310 | గోదావరి | 330 |
| చిల్లరగా (ఒక గుడ్డు) | 3.70 | వరంగల్ | 313 |
| బెంగళూరు | 335 | విశాఖపట్నం | 361 |
| 23వ తేదీకి... | | చెన్నై | 365 |
| | | చిత్తూరు | 358 |
| విజయవాడ | 330 | నమక్కల్ | 358 |

# 16 రకాల కియా సెల్టోస్

- ధరల శ్రేణి: రూ.9.69-15.99 లక్షలు ● ముంబయిలో తొలికారు విడుదల చేసిన సంస్థ

ముంబయి / హైదరాబాద్

**ద**క్షిణకొరియా సంస్థ కియా మోటార్స్, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్లాంటులో తయారు చేసిన మధ్యశ్రేణి స్పోర్ట్స్ వినియోగ వాహనం (ఎస్‌యూవీ) సెల్టోస్‌ను గురువారం ఇక్కడ విపణిలోకి విడుదల చేసింది. పొరుగు దేశాలతో పాటు దక్షిణ అమెరికా, ఆఫ్రికా దేశాలకు కూడా ఇక్కడ నుంచి ఎగుమతి చేస్తామని సంస్థ ప్రకటించింది. పెట్రోల్, డీజిల్‌లో కలిపి 16 వేరియంట్లలో లభించే ఈ ఎస్‌యూవీ ధరలు **రూ.9.69–15.99 లక్షలు (ఎక్స్ షోరూం హైదరాబాద్)**గా సంస్థ ప్రకటించింది. అధునాతన బీఎస్ 6 ఇంజిన్లతోనే ఈ వాహనాన్ని విడుదల చేసినట్లు తెలిపింది. 2020 ఏప్రిల్ నుంచి నూతన కాలుష్య ఉద్గారాలు అమల్లోకి రానుండగా, దానికి అనుగుణంగా ఈ ఎస్‌యూవీని రూపొందించినట్లు సంస్థ వెల్లడించింది. ప్రతి 6 నెలలకు ఒక మోడల్ ఆవిష్కరిస్తామని సంస్థ గతంలోనే ప్రకటించిన సంగతి విదితమే.

'మాకు అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల్లో సెల్టోస్ ఒకటి. భారత్‌లో కియా అడుగు దీంతోనే ప్రారంభమవుతోంది. మా శక్తియుక్తులు, నైపుణ్యాలన్నీ కలబోసి ఈ కారును ఆవిష్కరించాం' అని కియా మోటార్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వహణాధికారి కూహూన్ షిమ్ పేర్కొన్నారు. ప్రస్తుతం లభిస్తున్న బీస్ 4 ఇంధనంతోనే, బీఎస్ 6 ఉద్గార ప్రమాణాలు అందుకునేలా, తయారు చేసిన ఈ కారును అనేక రకాల పరీక్షల అనంతరమే విడుదల చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా తీర్చిదిద్దామని వివరించారు. ఈ విభాగ వినియోగదారుల అవసరాలన్నీ తీర్చేలా రూపొందించినట్లు స్పష్టం చేశారు.

### దీర్ఘకాల దృక్పథం మాది

దేశంలో వాహన రంగం 2 దశాబ్దాల్లోనే అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో, ఈ వాహనాన్ని విడుదల చేయడాన్ని ప్రస్తావిస్తూ, 'స్వల్పకాలం పాటు అవరోధాలు ఎదురవుతూనే ఉంటాయని, దీర్ఘకాల దృక్పథంతోనే దేశంలో కియా 2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంద'ని కియా మార్కెటింగ్ విభాగాధిపతి మనోహర్ భట్ పేర్కొన్నారు. 'వ్యాపారం ప్రారంభించాం, విజయవంతం అయితే కొనసాగుదాం అనే ధోరణి మాది కాదు. ప్రయోగాల కోసం ఇక్కడకు రాలేదు. విస్తృతమైన మార్కెట్‌పై అవగాహనతోనే వచ్చాం. ప్లాంటుపైనే 1.1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.7700 కోట్లు) పెట్టుబడి పెట్టాం. నూతన ఉత్పత్తులపై మాకు స్పష్టమైన ప్రణాళిక ఉంది. పెట్టుబడులు తరలించుకుపోవాలనే దృక్పథం మాకు లేదు' భట్ వివరించారు. అధునాతనంగా రూపొందించిన ఈ వాహనానికి ఆకర్షణీయ ధరలు నిర్ణయించామని తెలిపారు. 'అమ్మకాలు తగ్గినందున, చౌకధరల్లో ఇవ్వడం సాధ్యం కాదు. అందుకే ప్రస్తుత స్థితిలోనూ ఏ వాహనం ధరా తగ్గలేదు' అని విశ్లేషించారు. డిమాండ్‌కు అనుగుణంగా కార్ల తయారీని వేగవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, పొరుగు దేశాలతో పాటు దక్షిణ అమెరికా, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు.




ముంబయిలో సెల్టోస్‌తో బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్, కియా సీఈఓ కూక్యన్ షిమ్, ఈడీ యాంగ్ కిమ్, ఉపాధ్యక్షుడు మనోహర్ భట్

**32,035** సెల్టోస్‌కు ఇప్పటి వరకు వచ్చిన బుకింగ్‌లు

**5000** అనంతపురం ప్లాంటులో తయారైన వాహనాలు. డెలివరీకి ఇవి సిద్ధం

**45-60** రోజులు — మిగిలిన వినియోగదార్లకు వాహనాలు అందించేందుకు పట్టే కాలం

## కంపెనీల్లో ఆర్థిక మోసాలు కుదరవు

### సాఫా అధ్యక్షుడు జగన్మోహన్ రావు

**ఈనాడు, హైదరాబాద్:** సంస్థల ఖాతాల నిర్వహణలో సాంకేతికత పెరగడంతోపాటు, జీఎస్‌టీ, దివాలా స్మృతి లాంటి వాటివల్ల మోసాలకు ఆస్కారం తగ్గుతోందని సౌత్ ఏషియన్ ఫెడరేషన్ ఆఫ్ అకౌంటెంట్స్ (సాఫా) అధ్యక్షుడు పీవీఎస్ జగన్మోహన్ రావు అన్నారు. సాఫా మొదటి వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అకౌంటెంట్లు ఇప్పుడు సంస్థల ఖాతాల నిర్వహణను చూడటానికే పరిమితం కావడం లేదనీ, యాజమాన్య నిర్ణయాల్లోనూ భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) పేరును ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ)గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఎనిమిది సార్క్ దేశాలతో కలిపి ఏర్పడిన సాఫాలో దాదాపు 3.5లక్షల మంది సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. ఈ దేశాల్లోని కాస్ట్ అకౌంటెంట్లకు అవకాశాలను పెంచేందుకు ఇది కృషి చేస్తోందని వెల్లడించారు.

## ఎన్‌ఎండీసీకి ఊరట

**ఈనాడు, హైదరాబాద్:** ఎన్‌ఎండీసీకి కర్ణాటకలోని ఇనుప గనుల లీజు విషయంలో ఊరట లభించింది. కేంద్ర గనుల మంత్రిత్వ శాఖలోని ట్రైబ్యునల్ తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది. బళ్లారి జిల్లా దోనిమలై ప్రాంతంలో ఎన్‌ఎండీసీకి 597 హెక్టార్ల విస్తీర్ణంలో ఇనుప గనులు ఉన్నాయి. ఈ గనుల లీజు గడువు గత నవంబరులో ముగిసింది. దీనిని మరో 20 ఏళ్లు పొడిగించాలని దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వం 80శాతం ఆదాయం తమకు ఇవ్వాలని షరతు విధించింది. కానీ హైకోర్టులో సంస్థకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే ఈ గనులను వేలం వేయాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాలు చేస్తూ ఎన్‌ఎండీసీ కేంద్ర గనుల మంత్రిత్వ శాఖలోని మైన్స్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. దోనిమలై గనుల వేలానికి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని ఆదేశించడంతోపాటు, గనుల కేటాయింపు లీజు విషయంలో త్వరలోనే తాము తగిన ఆదేశాలు జారీ చేస్తామని తెలిపింది.

## అంతర్జాతీయ మాంద్యం భారత్‌కు మేలే

### కోటక్ మహీంద్రా ఏఎంసీ సీఐఓ హర్షా ఉపాధ్యాయ

**ఈనాడు, హైదరాబాద్:** దేశంలో గతంతో పోలిస్తే వృద్ధి రేటు తగ్గినప్పటికీ ఆర్థిక మాంద్యం వచ్చేసిందని ఇప్పుడే స్పష్టంగా చెప్పలేమని కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్షా ఉపాధ్యాయ పేర్కొన్నారు. గతంలో 7-8శాతం వృద్ధిని చూశామని ఇప్పుడు 5-6శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. మార్కెట్‌లో ఏది గరిష్ఠం-కనిష్ఠమని ఎవరూ చెప్పలేరన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ల పనితీరు కూడా ఆశించినంత గొప్పగా లేదు. అంతర్జాతీయంగా మాంద్యం వచ్చినప్పుడు.. ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తాయి. దీని వల్ల మన దేశానికి పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. ధరలు తగ్గడం, ముఖ్యంగా ముడి చమురు ధర దిగివస్తే దిగుమతుల భారమూ తగ్గుతుందన్నారు. రానున్న పండగల సమయంలో వినియోగదారుల కొనుగోళ్లు ఎలా ఉంటాయన్నది వేచి చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నదీ వేచి చూడాల్సిన అవసరం ఉందన్నారు. 'వడ్డీ రేట్లు తగ్గినప్పటికీ.. బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని ఇంకా బదిలీ చేయలేదు.. పండగల సమయంకల్లా ఇది జరగొచ్చు. వాహనాల అమ్మకాలు ఒక్క భారత్‌లోనే కాదు.. చైనా, అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా మందగమనంలోనే ఉన్నాయి. దేశీయంగా సొంతంగా వాహనాలు కొనేందుకు ఆసక్తి లేకపోవడంతోపాటు, విద్యుత్ వాహనాల కోసం వేచి చూస్తుండటంతో అమ్మకాలు మందగించాయి. ప్రస్తుతం ప్రైవేటు బ్యాంకులు, పరిశ్రమలు, సిమెంటు రంగాల్లో మంచి వృద్ధి ఉంటుందని భావించవచ్చు. పెట్టుబడుల పరంగా మెటల్స్‌తోపాటు టెలికాం, వాహన రంగాలకు ఇప్పుడు ఆసక్తిగా కనిపించడం లేదని' తెలిపారు. ఎన్‌బీఎఫ్‌సీల సంక్షోభం వచ్చి ఏడాది పూర్తయ్యిందని, ఆ తర్వాత నుంచి వీటికి నగదు లభ్యత సమస్య ఉత్పన్నమయ్యిందని పేర్కొన్నారు. ఇది రుణాల లభ్యతపై ప్రభావం చూపిస్తోందని పేర్కొన్నారు. 'చిన్న, మధ్య తరహా కంపెనీల సూచీల్లో దిద్దుబాటు కనిపిస్తోంది. అయితే, ఇందులోనూ కొన్ని సంస్థలు మంచి పనితీరును చూపిస్తున్నాయి. ఇలాంటి వాటిని ఎంచుకోవడం ఉత్తమం. మార్కెట్ దిద్దుబాటు ఆగిందా లేదా అనేది ఇప్పుడే చెప్పలేం.. సవాళ్లు ఉన్నాయి.. అదే సమయంలో పెట్టుబడి పెట్టేందుకు ఇది సరైన సమయ'మని అన్నారు. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అన్షుల్ సైగాల్ మాట్లాడుతూ.. యూఎస్‌ఎఫ్‌డీఏ నుంచి కొన్ని సమస్యలు ఎదురవుతున్నా.. దేశీయ ఫార్మా సంస్థలు అమెరికా జనరిక్ ఔషధాల విభాగంలో 43శాతం వాటాను సొంతం చేసుకున్నాయని పేర్కొన్నారు. చిన్న మదుపరులు మార్కెట్లో మదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారనీ, నెలనెలా సిప్‌ల రూపంలో వస్తున్న మొత్తం పెరగడమే ఇందుకు నిదర్శనం అన్నారు.

## సెంచరీ మ్యాట్రెసెస్‌కు సానియా ప్రచారం



**ఈనాడు, హైదరాబాద్:** పరుపులను తయారు చేసే సెంచరీ మ్యాట్రెసెస్ తన ప్రచారకర్తగా టెన్నిస్ తార సానియా మీర్జాను నియమించుకుంది. గత ఏడాదికాలంగా సానియా ఈ సంస్థకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. బ్రాండుకు వస్తున్న ఆదరణ నేపథ్యంలో మరోసారి సానియానే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలాని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికత, అత్యున్నత ప్రమాణాలతో తాము పరుపులను ఉత్పత్తి చేస్తున్నామని హైబ్రీడ్ కలెక్షన్ పేరుతో కొత్త ఉత్పత్తులను తీసుకొచ్చామని తెలిపారు.




గురువారం బంజారాహిల్స్ రోడ్డు నం. 12లోని టెక్నోవిజన్ షోరూంలో శామ్‌సంగ్ కొత్త మోడళ్లు గెలాక్సీ నోట్ 10, నోట్ 10 ప్లస్ మొబైళ్లను సినీ నటి హెబ్బాపటేల్ ఆవిష్కరించారు. కేపీహెచ్‌బీలోని సుజనా ఫోరం మాల్‌లో బజాజ్ ఎలక్ట్రానిక్స్, శామ్‌సంగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిధి అగర్వాల్ ఈ ఫోన్లను ఆవిష్కరించారు.

- హైదరాబాద్ (బంజారాహిల్స్, కేపీహెచ్‌బీకాలనీ), న్యూస్‌టుడే



ప్రధాని మోదీకి ఆత్మీయ స్వాగతం పలుకుతున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్

# మెక్రాన్‌తో మోదీ భేటీ

పారిస్, దిల్లీ: మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు విదేశాంగ మంత్రి జీన్ వెస్ లె డ్రియాన్ స్వాగతం పలికారు. అనంతరం ఛాటే డి చంటిల్లీ భవనంలో అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్‌తో మోదీ సమావేశమయ్యారు. తొలుత ఇరువురు అధికార బృందంతో కలిసి, అనంతరం ఏకాంతంగా భేటీ అయ్యారు. శుక్రవారం కూడా ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇక్కడ భారత సంతతి ప్రజలతో భేటీ కానున్నారు. మోదీ ఫ్రాన్స్‌తో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), బహ్రెయిన్ దేశాల్లో అయిదు రోజుల పాటు ఈ నెల 26 వరకు పర్యటించనున్నారు. శనివారం బహ్రెయిన్ వెళతారు. ఆ దేశానికి వెళుతున్న తొలి భారత ప్రధాని మోదీయే కావడం విశేషం. 25న తిరిగి ఫ్రాన్స్ వచ్చి జీ-7 సదస్సులో పాల్గొంటారు. 26న భారత్ తిరిగి వస్తారు.

# రోదసిలోకి హ్యూమనాయిడ్ రోబో

- రష్యా తొలిసారి ప్రయోగం
- వ్యోమగాములకు తోడుగానే..
- రేపు ఐఎస్ఎస్‌లోకి ప్రవేశం

భూకక్ష్యలో తిరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో వ్యోమగాములకు తోడుగా ఒక హ్యూమనాయిడ్ రోబో కూడా జత చేరనుంది. మానవుడి పరిమాణంలో ఉన్న ఒక 'యంత్రుడి'ని రష్యా గురువారం సోయజ్ ఎంఎస్-14 వ్యోమనౌక ద్వారా రోదసిలోకి పంపింది. అది శనివారం ఐఎస్ఎస్‌ను చేరుతుంది. అక్కడే 10 రోజుల పాటు గడిపి, వ్యోమగాములకు సాయం చేయడంపై శిక్షణ పొందుతుంది. రష్యా ఇలా రోబోను పంపడం ఇదే తొలిసారి. అత్యవసర సహాయ వ్యవస్థను పరీక్షిస్తున్న నేపథ్యంలో ఈసారి సోయజ్ వ్యోమనౌకలో మానవులను పంపలేదు.





**పేరు:** ఫెడోర్ (ఫైనల్ ఎక్స్‌పెరిమెంటల్ డిమోన్‌స్ట్రేషన్ ఆబ్జెక్ట్ రీసర్చ్)

**పొడవు:** 1.8 మీటర్లు **బరువు:** 160 కిలోలు

**ప్రత్యేకతలు:** ఈ రోబోకు ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ ఖాతాలున్నాయి. నీళ్ల సీసా మూత తెరవడం వంటివి నేర్చుకుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేని వాతావరణంలో ఈ నైపుణ్యాలను పరీక్షించనుంది.

**నైపుణ్యాలు:** మానవ కదలికలను అనుకరిస్తుంది. స్పేస్‌వాక్ వంటివి చేపట్టగలుగుతుంది. భూమిపై రేడియో ధార్మిక వాతావరణాల్లోను, మందుపాతరల తొలగింపు వంటి చర్యల్లోనూ ఉపయోగపడుతుంది.

**శిక్షణ:** విద్యుత్ వైర్లను సంధానించడం, తొలగించడం, స్క్రూ డ్రైవర్, మంటలను ఆర్పే సాధనం వంటివాటిని ఉపయోగించడంపైనా తర్ఫీదు పొందనుంది.

**లెట్స్ గో..** ప్రత్యేకంగా రూపొందించిన పైలట్ సీట్‌లో 'ఫెడోర్'ను కూర్చోబెట్టారు. దాని చేతిలో రష్యా జెండాను ఉంచారు. ప్రయోగ సమయంలో ఈ రోబో.. 'లెట్స్ గో.. లెట్స్ గో' అని అరవడం వినిపించింది. అంతరిక్షంలోకి వెళ్లిన మొట్టమొదటి మానవుడు యూరి గగారిన్ కూడా అప్పట్లో ఇవే వ్యాఖ్యలు చేశారు.

**అప్పట్లో అమెరికా..**

2011లో అమెరికా తొలిసారిగా 'రోబోనాట్-2' అనే హ్యూమనాయిడ్ రోబోను రోదసిలోకి పంపింది. కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దాన్ని గత ఏడాది తిరిగి భూమికి తెచ్చారు. 2013లో కిరోబో అనే ఒక చిన్న రోబోను ఐఎస్ఎస్‌కు పంపింది. ఇది జపాన్ భాషలో సంభాషించగలదు.

## నడక వెనక్కి.. ఆలోచన ముందుకు!



ఈయన పేరు మేడీ బస్తోని. ఇండోనేసియా వాసి. పర్యావరణ ప్రేమికుడు. తమ దేశంలో చెట్లను విపరీతంగా నరికేస్తుండటంతో కలత చెందిన బస్తోని.. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని బలంగా నిర్ణయించుకున్నారు. అందుకు వినూత్న పంథా ఎంచుకున్నారు. తూర్పు జావాలోని తన స్వగ్రామం నుంచి 700 కిలోమీటర్లకుపైగా వెనక్కి నడిచారు. బస్తోని శుక్రవారం దేశ రాజధాని జకార్తా చేరుకోనున్నారు. అక్కడ దేశాధ్యక్షుడు జోకో విడిడోను కలిసి, ఆయనతో మొక్కలు నాటించాలని బస్తోని భావిస్తున్నారు.

# జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు!

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి
- లక్షల కుటుంబాల్లో ఆందోళన

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఆ దేశానికి వలస వచ్చిన వారికి వ్యతిరేకంగా తన అక్కసును వెళ్లగక్కారు. అమెరికా గడ్డపై పుట్టిన ఇతర దేశాలకు చెందిన వారి సంతానంపై ఇప్పుడు ఆయన కన్ను పడింది. వారికి జన్మతః లభించే అమెరికా పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. అక్రమ వలసలను అరికట్టే పేరుతో అమెరికాకు వలస వచ్చిన వారికి ట్రంప్ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విషయం తెలిసిందే. పౌరసత్వంపై ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు కూడా లక్షల కుటుంబాలకు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు కార్యరూపం దాలిస్తే అమెరికాలో పుట్టిన అనేక దేశాల చిన్నారులకు ఆ దేశ పౌరసత్వం లభించడం ప్రశ్నార్థకమయ్యే అవకాశం ఉంది. ట్రంప్ బుధవారం శ్వేత సౌధం వెలుపల మాట్లాడుతూ "సరిహద్దులు దాటి వస్తున్నారు. బిడ్డలకు జన్మనిస్తున్నారు. ఆ పిల్లలకు ఇక్కడ పౌరసత్వం లభిస్తోంది. ఇది హాస్యాస్పదం. జన్మతః పౌరసత్వం రద్దు చేసే విషయంపై మేము తీవ్రంగా ఆలోచిస్తున్నాం" అని ప్రకటించారు.

### రాజ్యాంగం కల్పించిన పౌరసత్వం

అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ఆ గడ్డపై జన్మించిన వారందరికీ పౌరసత్వం కల్పిస్తుంది. అమెరికాకు వలస వచ్చిన వారి సంతానానికీ ఇది వర్తిస్తుంది. ఈ సవరణను ఉపయోగించుకొనే వలసదారులు దొడ్డిదారిన తమ దేశ పౌరసత్వాన్ని పొందుతున్నారన్నది ట్రంప్ వాదన. జన్మతః లభించే పౌరసత్వాన్ని అమెరికా రద్దు చేస్తే ఆ ప్రభావం భారత్ నుంచి వెళ్లిన అనేక కుటుంబాలపై కూడా పడుతుంది. ప్రత్యేకించి 2010 తరవాత దాదాపు 8లక్షల మంది భారతీయులు అమెరికాకు వెళ్లారు. నిబంధనలు కఠినతరం చేయడంతో వీరిలో అత్యధికులకు గ్రీన్ కార్డులు లభించలేదు. అందువల్ల ట్రంప్ తాజా ప్రకటన ఈ కుటుంబాలకు ఆందోళన కలిగిస్తుంది.



అలాగే అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను ఎంత కాలం నిర్బంధంలో ఉంచాలన్న ఆంక్షలను కూడా ఎత్తివేయనున్నట్లు అమెరికా అధికార యంత్రాంగం పేర్కొంటోంది. 1997లో జరిగిన ఫ్లోర్స్ సెటిల్‌మెంట్ అగ్రిమెంట్ మేరకు వలస పిల్లలను 20 రోజులకు మించి నిర్బంధంలో ఉంచరాదు. ట్రంప్ ప్రకటనను భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ సెనేటర్ కమలా హారిస్ ఎద్దేవా చేశారు. 'అమెరికా రాజ్యాంగాన్ని చదివే అంశాన్ని ట్రంప్ తీవ్రంగా పరిశీలించాలి' అని ఆమె ట్వీట్ చేశారు.

**అఫ్గాన్‌లో తాలిబన్లపై పోరుకు భారత్ రావాలి**

అఫ్గాన్‌కు 7 వేల మైళ్ల దూరంలో ఉంటున్న అమెరికా.. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతుండగా, పక్కనే ఉండే భారత్ పోరాడటం లేదు. పాకిస్థాన్ చాలా కొద్దిమేర కృషి చేస్తోంది. ఇది సమంజసం కాదు. ఈ పోరాటానికి భారత్, ఇరాన్, ఇరాక్, రష్యా, టర్కీ వంటి దేశాలు కలిసి రావాలి. – ట్రంప్

## కర్బన ఉద్గారాల్ని తగ్గించే మొక్కలు

మొక్కల్ని పరిరక్షిస్తే మానవ జాతికి ఎంతో మేలని మరో పరిశోధన స్పష్టం చేస్తోంది. ఇకపై ఏ మాత్రం అటవీ నష్టం లేకుండా ఉంటే.. గత ఆరేళ్ల వ్యవధిలో విడుదలైన ఉద్గారాల్ని మొక్కలు, చెట్లు 2100 నాటికి తొలగిస్తాయని స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, బార్సిలోనా వర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లకు చెందిన పరిశోధకులు తేల్చారు. మొక్కలు గాలిలో నుంచి కార్బన్ డైఆక్సైడ్(సీవో2)ను తీసుకుంటూ ఎదుగుతుంటాయి. 13 దేశాలకు చెందిన 32 మంది శాస్త్రవేత్తలు గతంలో చేపట్టిన అధ్యయనాలను పరిశీలించి.. మొక్కలు సీవో2ను తీసుకునే సామర్థ్యంపై ప్రపంచస్థాయి అంచనాలను తాజాగా రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా మొక్కలు సీవో2 గాఢత ప్రభావంతో 2100 నాటికి తమ బయోమాస్‌ను 12శాతం మేర పెంచుకుంటాయని గుర్తించారు. ప్రస్తుత మానవ చర్యల కారణంగా వాతావరణంలోకి విడుదలయ్యే సీవో2 ఉద్గారాల్ని ఆరేళ్లలో తొలగించేందుకు ఈ అదనపు వృద్ధి సరిపోతుందని, అడవుల పరిస్థితి మాత్రం ప్రస్తుత స్థాయిలో కొనసాగాలని, ఇకపై నష్టం తలెత్తకూడదని తేల్చారు.

## మనమూ కావచ్చు.. ఊసరవెల్లి!



ఊసరవెల్లిలా మనం కూడా పరిస్థితులకు తగ్గట్టు రంగులు మార్చుకోవచ్చట! తాము సృష్టించిన కృత్రిమ చర్మంతో ఇది సాధ్యమేనంటున్నారు... బ్రిటన్‌కు చెందిన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు. పసిడిపూతతో కూడిన సూక్ష్మ అణు రాశులను నీటి బుడగల్లోకి ప్రవేశపెట్టి, వాటిని చర్మానికి రాసుకునే లేపనంలో కలపడం ద్వారా ఈ సరికొత్త పదార్థాన్ని తయారుచేశారు. సాధారణంగా ఈ అణు రాశులు వేటికవే విడిపోయి ఉంటాయి. వేడి లేదా కాంతి తగలగానే ఇవన్నీ ఒకదానితో మరొకటి కలిసిపోతాయి. చల్లదనం తగలగానే మళ్లీ క్షణాల్లో వేటికవి వేరైపోతాయి. ఇలా కలిసిపోయేటప్పుడు, విడిపోయేటప్పుడు వాటి రంగు మారుతుందని పరిశోధకుడు ఆండ్రూ సాల్మన్ వివరించారు.

## నిద్రలేమితో గుండె జబ్బుల ముప్పు

జన్యుపరమైన నిద్రలేమి సమస్యతో బాధపడే వారిలో గుండె సంబంధ జబ్బులు, పక్షవాతం ముప్పు ఎక్కువని తాజా పరిశోధనలో వెల్లడైంది. పది లక్షల మందిపై చేపట్టిన పరిశీలన ద్వారా ఈ అంశాన్ని నిర్ధరించారు. గతంలో చేపట్టిన అధ్యయనాల్లో నిద్రలేమి ప్రభావంతో సాధారణ ప్రజానీకంలో 30 శాతం మందికి ముప్పు ఉంటుందని గుర్తించారు. స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధకులు సుసానా లార్సన్ తాజాగా ప్రత్యేక అధ్యయనం చేపట్టారు. ఇందులో నిద్రలేమి ముప్పు కారకాలకు జన్యు రకాలపై దృష్టిపెట్టి, మెండెలియన్ ర్యాండమైజేషన్ అనే పద్ధతిని ఉపయోగించారు.

## చైనా మానవరహిత యుద్ధనౌక

బీజింగ్: మానవ రహిత విమానాల (డ్రోన్లు) తరహాలో మనుషుల అవసరం లేని ఓ యుద్ధ నౌకను చైనా ప్రారంభించింది. ఇది పోరాటానికి సన్నద్ధంగా ఉందని పేర్కొంది. ఒక రహస్య ప్రదేశంలో దీనికి ప్రారంభోత్సవం చేసినట్లు చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' పేర్కొంది. ప్రభుత్వ రంగంలోని చైనా నౌకా నిర్మాణ కార్పొరేషన్ దీన్ని తయారు చేసింది. పూర్తిస్థాయి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు దీనికి మరిన్ని పరీక్షలు నిర్వహించనున్నారు.



**విశేషాలు..**

**పేరు:** జరీ

**పొడవు:** 15 మీటర్లు

**బరువు:** 20 టన్నులు.

**శక్తి సామర్థ్యాలు..**

శత్రు నౌకలు, జలాంతర్గాములను విధ్వంసం చేస్తుంది. క్షిపణులు, టోర్పిడోలను ప్రయోగిస్తుంది. కృత్రిమ మేధస్సును ఉపయోగించుకొని స్వతంత్రంగా తన మార్గాన్ని గుర్తించగలదు. దీన్ని రిమోట్ కంట్రోల్ సాయంతో నియంత్రిస్తారు.

## డైటింగ్ చేస్తున్నాం.. బాగున్నామా?







కొస్త సిగ్గు ఒలకబోస్తూ ఎత్తు చూసుకుంటున్న సివంగి.. ఏం చేస్తున్నా సరే తినడం మాత్రం ఆపబోనంటున్నట్లున్న పెంగ్విన్.. దర్జాగా నిలబడి బరువు చూసుకుంటున్న ఓ ముంగిస.. ఎక్కడివీ చిత్రాలు అనుకుంటున్నారా? బ్రిటన్‌లోని జడ్ఎస్ఎల్ లండన్ జంతు ప్రదర్శనశాలలో తీసినవి. ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకునేందుకుగాను అక్కడ తరచుగా జంతువుల ఎత్తు, బరువులను కొలుస్తుంటారు నిర్వాహకులు. అందులో భాగంగానే గురువారం పలు జంతువుల శరీర కొలతలను నమోదు చేశారు.

## పార్టీ కార్యాలయాలు వెలవెల..



జమ్మూ-కశ్మీర్: రాజకీయ నాయకులను నిర్బంధంలో ఉంచడంతో శ్రీనగర్‌లోని ప్రధాన పార్టీల కార్యాలయాలు బోసిపోతున్నాయి. కాపలాదారులు తప్ప నేతలు, కార్యకర్తలు, సందర్శకులెవరూ కనిపించడం లేదు. నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, పీపుల్స్ కాన్ఫరెన్స్, జేకే పీపుల్స్ మూమెంట్.. అన్ని పార్టీల కార్యాలయాల వద్ద ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 370 అధికరణాన్ని తొలగించిన తర్వాత ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, వహీద్ ఉర్ రెహమాన్ పారా, సాజద్ లోన్ వంటి ప్రధాన నేతలను నిర్బంధంలో ఉంచారు. మరికొన్ని రోజులు ఈ నిర్బంధం కొనసాగించనున్నట్లు సమాచారం.

సమాచార వ్యవస్థపై కూడా నిషేధం విధించడంతో 18 రోజులుగా కశ్మీర్ లోయ ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాల్లేవు. ఇంకా సాధారణ పరిస్థితి నెలకొనాల్సి ఉంది. తమ బంధువులతో మాట్లాడేందుకు కూడా వీలుకాక ఉత్తరాలు పంపుతున్నట్లు శ్రీనగర్ వాసులు 'ఈటీవీ భారత్'కు తెలిపారు. తపాలా కార్యాలయాలపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం ఆంక్షలను సడలించారు. కొన్ని రహదారుల్లో అక్కడక్కడా జన సంచారం కనిపించింది. మార్కెట్లు మాత్రం ఇంకా తెరుచుకోలేదు. మొబైల్, ఇంటర్నెట్ సేవలపై నిషేధం తొలగిపోలేదు.

## నిండు గర్భిణిని 12 కి.మీ.లు మోసుకెళ్లారు..

ఒడిశా: నెలలు నిండిన గర్భిణి నొప్పులు పడుతోంది. అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి.. ఆ ఊరికి సరైన రోడ్డు లేదు. . వాహనమూ రాదు. చేసేదిలేక గ్రామస్థులు సాహసమే చేశారు. ఆమెను మంచంపై పడుకోబెట్టి భుజాన మోసుకుని 12 కిలో మీటర్లు తీసుకెళ్లారు. మధ్యలో ఓ నదిని కూడా దాటుకుంటూ అంబులెన్స్ వరకూ వెళ్లారు. కలహండి జిల్లా తౌమాల్ రాంపుర్‌లో సైబనీ గౌడ్ (23) అనే మహిళకు అకస్మాత్తుగా ప్రసవం నొప్పులు ఎక్కువయ్యాయి. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో స్థానిక ఆశా కార్యకర్త అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అది కాస్తా 12 కి.మీ.ల దూరంలోని నీలా గ్రామం వరకు మాత్రమే రాగలిగింది.



మధ్యలోని జలింగాదారో నదిపై వంతెన లేకపోవడంతో తౌమాల్ రాంపుర్‌ను చేరుకోలేకపోయింది. చివరకు గ్రామస్థులంతా కూడబలుక్కుని గంటల సమయం నడుచుకుంటూ తీసుకెళ్లి ఆమెను అంబులెన్సులోకి ఎక్కించారు. ఆమెను కాపాడగలిగినా.. ప్రతిసారీ అత్యవసర పరిస్థితుల్లో తాము ఇలాంటి ఇబ్బందులే పడాల్సి వస్తోందని వారు ఆవేదనగా చెప్పారు.

## ఈ ఎమ్మెల్యే జీతం తీసుకోరు



ఈటీవీ భారత్ యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

ఉత్తర్‌ప్రదేశ్: తాజాగా యూపీ మంత్రివర్గంలో కొలువుదీరిన రవీంద్ర జైస్వాల్‌కు ఓ ప్రత్యేకత ఉంది. వారణాసి (ఉత్తర) అసెంబ్లీ స్థానం నుంచి 2012, 2017ల్లో గెలుపొందిన ఈ భాజపా ఎమ్మెల్యే ఇంత వరకు జీతం తీసుకోలేదు. సంపన్న కుటుంబానికి చెందిన ఆయనకు సచ్ఛీలుడుగా కూడా పేరుంది. అభివృద్ధికి తన సొంత నిధులను కూడా వినియోగిస్తుంటారు. తన నియోజకవర్గంలో విద్యుత్తు స్తంభాలను, సౌరశక్తి లైట్లను ఏర్పాటు చేయించారు.

## సాయం చేయడానికి చదరంగం ఆడారు



కేరళ: వరద బాధితులకు ఎవరికి తోచిన రీతిలో వారు సాయం అందిస్తూనే ఉన్నారు. విరాళాల సేకరణకు తిరువనంతపురంలో కార్మెల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. అంతర్జాతీయ చదరంగం పోటీల్లో పాల్గొన్న అనుపమ్ శ్రీకుమార్ ఒకేసారి 30 మంది విద్యార్థులతో చదరంగం ఆడారు. దీనికి రుసుమును నిర్ణయించారు. పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థులు రుసుము చెల్లించి ఆడారు. ఈ నిధులను సహాయ నిధికి అందిస్తారు.

## టైమ్ మేగజీన్ జాబితాలో ఐక్యతా ప్రతిమ, సోహో హౌస్‌లు

న్యూయార్క్: టైమ్ మేగజీన్ తాజాగా విడుదలచేసిన ప్రపంచంలోని వంద అత్యంత గొప్ప స్థలాల జాబితా (2019)లో గుజరాత్‌లోని ఐక్యతా ప్రతిమ, ముంబయిలోని సోహో హౌస్‌లు చోటు దక్కించుకున్నాయి. ఉక్కు మనిషిగా పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ స్మృత్యర్థం... నర్మదా తీరాన 'ఐక్యతా ప్రతిమ' పేరున 597 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆసియాలోని తొలి సోహో హౌస్‌గా పేరుగాంచిన ముంబయిలోని 11 అంతస్తుల భవంతి కూడా టైమ్స్‌జాబితాలో చోటు సంపాదించుకోవడం విశేషం.

## కశ్మీర్‌లో 'బిజ్నౌర్ కటింగ్'లు మాయం

శ్రీనగర్, దిల్లీ: కశ్మీర్ నెమ్మదిగా కోలుకుంటున్నా... తమకు ఇష్టమైన 'బిజ్నౌర్ కటింగ్'లను మాత్రం యువకులు మళ్లీ చూస్తారో లేదో! ఈ పనిలో నైపుణ్యమున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని బిజ్నౌర్ ప్రాంతానికి చెందినవారు కశ్మీర్‌కు వలసొచ్చి సెలూన్‌లు తెరుస్తుంటారు. వీరు రూపుదిద్దే హెయిర్ స్టైళ్లు, గడ్డాలకు కశ్మీరీ కుర్రాళ్లు ఫిదా అయిపోతుంటారు. ఇటీవలి పరిణామాలతో బిజ్నౌర్ వాసులంతా స్వస్థలాలకు వెళ్లిపోయారు. 20,000కుపైగా సెలూన్‌లు మూతపడ్డాయి. దీంతో యువకులు యూట్యూబ్‌లో 'డూ-ఇట్-యువర్‌సెల్ఫ్' వీడియోలను చూస్తూ... ట్రిమ్మర్లు, కత్తెరలను చేతపట్టి ఒకరికొకరు పెరిగిన గడ్డాలను షేప్ చేసుకుంటుండటం కనిపిస్తోంది.

## తుపాకులు 'లాంఛనం'గా పేలలేదు!

### జగన్నాథ్ మిశ్ర అంత్యక్రియల్లో ఘటన

పట్నా: తుపాకుల రాజ్యంగా పేరున్న బిహార్‌లో ఒక్కటంటే ఒక్క తుపాకీ పేలలేదు. ఆశ్చర్యకరంగా ఉన్నా ఇది నిజం. కాకపోతే.. ఈ సంఘటన జరిగింది బిహార్ మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్ర అంత్యక్రియల్లో. ఈ నెల 19న మరణించిన జగన్నాథ్ అంత్యక్రియలు ఆయన సొంత గ్రామమైన సుపౌల్ జిల్లాలోని బలువా బజార్‌లో బుధవారం జరిగాయి. ఆ సమయంలో ప్రభుత్వ లాంఛనాల్లో భాగంగా.. సుమారు 21 మంది పోలీసులు ఒకేసారి గాల్లో కాల్పులు జరపడానికి ప్రయత్నించగా.. ఒక్కటంటే ఒక్క తుపాకీ పేలలేదు.




# ఛాంపియన్

ప్రతిష్ఠాత్మక ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు కుర్రాడు భమిడిపాటి సాయిప్రణీత్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ 8వ ర్యాంకర్.. ఆరో సీడ్ ఆంథోనీ జింటింగ్ (ఇండోనేసియా)కు షాకిచ్చి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సాయి 21-19, 21-13తో జింగింట్‌పై విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో పతకం దిశగా పి.వి.సింధు మరో అడుగు ముందుకేసింది. ఆమె అలవోకగా ప్రిక్వార్టర్స్ దాటింది. సైనా నెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్, ప్రణయ్‌లకు మాత్రం నిరాశ తప్పలేదు. ఈ ముగ్గురూ క్వార్టర్స్ చేరకుండానే నిష్క్రమించారు.





ప్రపంచ బ్యాడ్మింటన్

# సాయి సంచలనం

- ప్రపంచ 8వ ర్యాంకర్‌పై నెగ్గి క్వార్టర్స్‌కు
- సింధు కూడా ముందంజ
- శ్రీకాంత్, ప్రణయ్ నిష్క్రమణ

బాసెల్ (స్విట్జర్లాండ్)

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటికే నాలుగు పతకాలు కొల్లగొట్టిన భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు.. ఐదో పతకానికి అడుగు దూరంలో నిలిచింది. మహిళల సింగిల్స్‌లో ఆమె క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. గురువారం ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-14, 21-6తో తొమ్మిదో సీడ్, అమెరికా క్రీడాకారిణి బీవెన్ జాంగ్‌ను అలవోకగా ఓడించింది. 34 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి సింధుకు తొలి గేమ్‌లో సగం వరకు మాత్రమే పోటీ ఇచ్చింది. విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలో ఉన్న సింధు.. ఆ తర్వాత జోరు పెంచింది. ఒక దశలో 19-10తో పైచేయి సాధించింది. దీంతో సులువుగానే గేమ్ ఆమె సొంతమైంది. రెండో గేమ్‌లో సింధుకు ఎదురే లేదు. జాంగ్‌ను 3 పాయింట్లలోనే ఆపి, 14 పాయింట్లకు వెళ్లిన సింధు.. అదే జోరులో గేమ్‌ను, మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. క్వార్టర్స్‌లో రెండో సీడ్, చైనీస్ తైపీ క్రీడాకారిణి తై జు యింగ్‌ను సింధు ఢీకొంటుంది. మహిళల సింగిల్స్ మరో ప్రిక్వార్టర్స్‌లో సైనా 21-15, 25-27, 12-21తో డెన్మార్క్ క్రీడాకారిణి మియా బ్లిచ్‌ఫెల్ట్ చేతిలో పరాజయం చవిచూసింది.

మరోవైపు కిదాంబి శ్రీకాంత్ జోరుకు ప్రిక్వార్టర్స్‌లో బ్రేక్ పడింది. ఏడో సీడ్ శ్రీకాంత్ 14-21, 13-21తో థాయ్‌లాండ్ క్రీడాకారుడు, 12వ సీడ్ వాంగ్‌చెరోయిన్ చేతిలో పరాజయం చవిచూశాడు. రెండో రౌండ్లో దిగ్గజ ఆటగాడు లిన్ డాన్‌ను ఓడించిన సంచలనం సృష్టించిన ప్రణయ్‌కి టాప్ సీడ్ కెంటో మొమొటా చెక్ పెట్టాడు. ప్రిక్వార్టర్స్‌లో ప్రణయ్ 19-21, 12-21తో పోరాడి ఓడాడు.

ఇటీవలే జపాన్ ఓపెన్‌లో సెమీస్ చేరుకున్న సాయిప్రణీత్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనూ జోరు కొనసాగిస్తున్నాడు. ప్రిక్వార్టర్స్ పోరులో తొలి గేమ్‌లో సాయిప్రణీత్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. తొలి గేమ్‌ను దాదాపుగా కోల్పోయిన సాయి అద్భుతంగా పుంజుకుని ప్రత్యర్థిని బోల్తాకొట్టించాడు. 15 పాయింట్ల వరకు సాయి, జింటింగ్ నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. జింటింగ్ వరుసగా 3 పాయింట్లు నెగ్గడంతో 18-15తో గేమ్ అతని వైపు మొగ్గింది. ఈ సమయంలో సాయి 2 పాయింట్లు గెలిచి ప్రత్యర్థి ఆధిక్యాన్ని 18-17కు తగ్గించాడు. జింటింగ్ మరో పాయింటు సాధించడంతో ఉత్కంఠ పెరిగిపోయింది. మరో రెండు పాయింట్లు గెలిస్తే జింటింగ్‌దే తొలి గేమ్. ఐతే ఒక్కసారిగా చెలరేగిన సాయి వరుసగా 4 పాయింట్లు నెగ్గి 21-19తో తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. మ్యాచ్‌లో ఇదే మలుపు. రెండో గేమ్‌లో మరింత దూకుడుగా ఆడిన సాయి 6-2తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఐతే అనవసర తప్పిదాలు సాయిని వెనక్కి నెట్టాయి. జింటింగ్ ఒక్కో పాయింటు రాబడుతూ 8-6తో ఆధిక్యం సంపాదించాడు. వెంటనే అప్రమత్తమైన సాయి ఒక్కసారిగా గేరు మార్చాడు. వరుసగా 6 పాయింట్లు సాధించి 14-11తో ముందంజ వేశాడు. సాయి జోరు పెంచడంతో ప్రత్యర్థి ఆత్మరక్షణలో పడిపోయాడు. సాయి స్ట్రోక్‌లకు బదులివ్వలేక చతికిలపడ్డాడు. జింటింగ్ ఒక పాయింటు సాధించినా అప్పటికే అతను బాగా అలసిపోయాడు.

ఇదే అదనుగా సాయి మరింత రెచ్చిపోయాడు. కళ్లు చెదిరే స్మాష్‌లతో విరుచుకుపడ్డాడు. వరుసగా 6 పాయింట్లు నెగ్గి 20-12తో మ్యాచ్‌కు చేరువయ్యాడు. ఈ సమయంలో జింటింగ్ సాధించిన పాయింటు ఆధిక్యాన్ని తగ్గించిందే తప్ప సాయి విజయాన్ని ఆపలేకపోయింది. అద్భుతమైన డ్రాప్ షాట్‌తో పాయింటు రాబట్టిన సాయి 21-13తో రెండో గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇప్పటి వరకు వీరిద్దరు ఐదు సార్లు తలపడగా.. మూడింట్లో సాయి, రెండింట్లో జింటింగ్ పైచేయి సాధించారు.

---

వన్డేలు, టీ20ల్లో తిరుగులేని ప్రదర్శన చేసింది. కానీ కరీబియన్ గడ్డపై టెస్ట్ సిరీస్‌తో పాటే టీమ్ ఇండియాకు పరీక్షా మొదలైంది. తొలి టెస్టులో కోహ్లీసేన తడబడింది. మొదటి రోజు, గురువారం కడపటి వార్తలందేసరికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 51 ఓవర్లలో 4 వికెట్లకు 161 పరుగులు చేసింది. 25 పరుగులకే టాప్ లేచినా రాహుల్, రహానె నిలబడడంతో కాస్త కోలుకుంది. కీలక సమయంలో రాహుల్ ఔటైనా విహారి అండతో రహానె పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు.

వెస్టిండీస్‌తో తొలి టెస్టు

# పోరాడుతున్న రహానె

## భారత్ 161/4

అంటిగ్వా

వెస్టిండీస్‌తో తొలి టెస్టులో భారత్‌కు గట్టి సవాలే ఎదురవుతోంది. కీలక బ్యాట్స్‌మెన్ పుజారా (2), కోహ్లి (9) తక్కువ స్కోరుకే ఔట్ కావడంతో భారత్ చిక్కుల్లో పడింది. కేఎల్ రాహుల్ (44; 97 బంతుల్లో 5×4) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడితో కలిసి విలువైన భాగస్వామ్యం నమోదు చేసిన అజింక్య రహానె (67 బ్యాటింగ్).. విహారి (28 బ్యాటింగ్)తో కలిసి జట్టును నడిపిస్తున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా భారత్ ఆడుతున్న తొలి టెస్టు ఇదే అన్న సంగతి తెలిసిందే.



రహానె

**టాప్ లేచింది..:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ అనూహ్యంగా తడబడింది. విండీస్ ఫాస్ట్‌బౌలర్లు రోచ్, గాబ్రియెల్ ధాటికి 25 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకుంది. మొదట వెనుదిరిగింది మయాంక్ అగర్వాల్. రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన మయాంక్ (5) ఐదో ఓవర్లో రోచ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అతడు ఔట్‌సైడ్ ఎడ్జ్‌తో వికెట్‌కీపర్ హోప్ చేతికి చిక్కాడు. మొదట అంపైర్ ఇవ్వలేదు. కానీ విండీస్ సమీక్షలో విజయవంతమైంది. అదే ఓవర్లో పుజారాను కూడా ఔట్ చేయడం ద్వారా భారత్‌ను రోచ్ గట్టి దెబ్బతీశాడు. ఆఫ్‌స్టంప్ అవల పడ్డ బంతిని ఆడిన పుజారా కూడా హోప్‌కే క్యాచ్ ఇచ్చాడు. అప్పటికి స్కోరు 7 మాత్రమే. క్లిష్ట పరిస్థితుల్లో కెప్టెన్ కోహ్లి కూడా నిలవలేకపోయాడు. బాగానే ఆరంభించినా.. గాబ్రియెల్ బౌలింగ్‌లో గల్లీలో బ్రూక్స్‌కు చిక్కాడు. వెంటనే మరో వికెట్ పడుంటే భారత్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారేదే. కానీ పట్టుదలతో ఆడిన రాహుల్ జట్టును ఆదుకున్నాడు. ఆఫ్‌స్టంప్ అవల పడ్డ బంతులను వదిలేస్తూ జాగ్రత్తగా ఇన్నింగ్స్‌ను నడిపించాడు. పేసర్ కమిన్స్ బౌలింగ్‌లో రాహుల్ మూడు బౌండరీలు బాదాడు. లంచ్ సమయానికి భారత్ 68/3తో నిలిచింది. ఆ తర్వాత రాహుల్, రహానె ఇద్దరూ పట్టుదలను కొనసాగించడంతో భారత్ ఓ దశలో 93/3తో నిలిచింది. అయితే ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న దశలో చేజ్ బౌలింగ్‌లో రాహుల్ ఔట్ కావడంతో 68 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కానీ రహానె చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించాడు. విహారితో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపిస్తూ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మకు చోటు దక్కలేదు.

---



ఆర్చర్ (6/45)

## ఆర్చర్ 6/45.. ఆసీస్ 179

**లీడ్స్:** జోఫ్రా ఆర్చర్ (6/45) విజృంభించడంతో యాషెస్ మూడో టెస్టు తొలి రోజు, గురువారం తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 52.1 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటైంది. వార్నర్ (61; 94 బంతుల్లో 7×4), లబుషేన్ (74; 129 బంతుల్లో 10×4) మినహా బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. వర్షం కారణంగా ఒక సెషన్ దాకా ఆట తుడిచిపెట్టుకుపోయింది. 25 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఆసీస్‌ను వార్నర్, లబుషేన్ జోడీ ఆదుకుని.. 136/2కు చేర్చింది. కానీ ఈ భాగస్వామ్యం విడిపోయాక పరిస్థితి మారిపోయింది. హెడ్ (0), వేడ్ (0), పైన్ (11) పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆర్చర్‌తో పాటు బ్రాడ్ (2/32) కూడా సత్తా చాటాడు. అయిదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## శ్రీలంక 85/2

**కొలంబో:** శ్రీలంక-న్యూజిలాండ్ రెండో టెస్టు తొలి రోజు ఆటకు వర్షం దెబ్బ పడింది. రోజు మొత్తంలో 36.3 ఓవర్లే సాధ్యపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లంక.. ఆట ఆఖరుకు 2 వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేసింది. కరుణరత్నె 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడికి తోడుగా మాథ్యూస్ (0) ఉన్నాడు.

ADMISSION GUIDANCE
MBBS / BDS
97006 09135

---

# బ్యాటింగ్ కోచ్ రాథోడ్

**బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లుగా భరత్ అరుణ్, శ్రీధర్ కొనసాగింపు**

ముంబయి



విక్రమ్ రాథోడ్

భారత జట్టుతో సంజయ్ బంగర్ ఇన్నింగ్స్ ముగిసింది. ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతడి స్థానంలో టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా మాజీ ఓపెనర్ విక్రమ్ రాథోడ్‌ను ఎంపిక చేసింది. ఊహించినట్లే బౌలింగ్ కోచ్‌గా భరత్ అరుణ్, ఫీల్డింగ్ కోచ్‌గా ఆర్.శ్రీధర్‌లను కొనసాగించింది. సెలక్షన్ కమిటీ ప్రతి హోదాకు ముగ్గురు పేర్లను సూచించింది. విరుద్ధ ప్రయోజనాల డిక్లరేషన్‌కు సంబంధించి లాంఛనాలు పూర్తయ్యాక ప్రతి విభాగంలో అగ్రస్థానం (రాథోడ్, భరత్, శ్రీధర్)లో ఉన్న వారిని బీసీసీఐ అధికారికంగా నియమిస్తుంది.

విక్రమ్ రాథోడ్ 1996లో భారత జట్టు తరపున ఆరు టెస్టులు, ఏడు వన్డేలు ఆడాడు. కానీ పెద్దగా విజయవంతం కాలేకపోయాడు. కానీ 50 ఏళ్ల రాథోడ్ దేశవాళీ క్రికెట్లో పంజాబ్ తరపున విశేషంగా రాణించాడు. 146 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 49.66 సగటుతో 11473 పరుగులు చేశాడు. ఇందులో 33 శతకాలు, 49 అర్ధశతకాలు ఉన్నాయి. రాథోడ్ ఇంతకుముందు అండర్-19 బ్యాటింగ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కానీ రాథోడ్ బావ/బావమరిది ఆశిష్ కపూర్ అండర్-19 సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఉండడంతో అతడి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచారు. సెలక్షన్ కమిటీ సూచనల ప్రకారం బ్యాటింగ్ కోచ్ పదవి రేసులో బంగర్, ఇంగ్లాండ్ మాజీ బ్యాట్స్‌మన్ మార్క్ రాంప్రకాశ్ వరుసగా రెండు, మూడో స్థానాల్లో ఉన్నారు. ఇక టీమ్ఇండియా కొత్త ఫిజియోగా నితిన్ పటేల్ నియమితుడయ్యాడు. అతడు గతంలో కూడా భారత జట్టుతో పనిచేశాడు. ఇంగ్లాండ్‌కు చెందిన ల్యూక్ వుడ్‌హౌస్ స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా నియమితుడయ్యాడు. హైదరాబాద్‌కు చెందిన గిరీష్ దోంగ్రె భారత జట్టు పరిపాలన మేనేజర్‌గా నియమితుడయ్యాడు. వెస్టిండీస్‌లో భారత దౌత్యవేత్తలతో దరుసుగా ప్రవర్తించినందుకు సునీల్ సుబ్రమణ్యం మేనేజర్ పదవిని కోల్పోయాడు.

# మణిందర్ మాయ

**చెన్నై:** ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్‌లో బంగాల్ వారియర్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. రైడింగ్‌లో మణిందర్ సింగ్ (10) మాయ చేయడంతో.. గురువారం జరిగిన మ్యాచ్‌లో బంగాల్ 35-26 తేడాతో పట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది. రింకు నర్వాల్ (5) ట్యాక్లింగ్‌లో సత్తాచాటాడు. మ్యాచ్ ఆరంభంలో పైరేట్స్ ఆధిపత్యం ప్రదర్శించింది. పర్దీప్ నర్వాల్ (12) రైడింగ్‌లో మెరవడంతో ఆ జట్టు తొలి ఐదు నిమిషాలు ముగిసే సరికి 8-4తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ప్రపంజన్ (6) రాణించడంతో తిరిగి పుంజుకొన్న బంగాల్ ఓ దశలో 11-11తో స్కోరు సమం చేసింది. తొలి అర్ధభాగాన్ని ఆ జట్టు 15-14తో ముగించింది. విరామం తర్వాత మణిందర్ చెలరేగడంతో ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన బంగాల్ 19-14తో ఆధిక్యం సాధించింది. అక్కడి నుంచి పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన ఆ జట్టు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

**ప్రొ కబడ్డీలో ఈనాడు**

గుజరాత్ × పట్నా (రా.7:30 నుంచి)

తలైవాస్ × ముంబా (రా.8:30 నుంచి)

A TATA PRODUCT



మీ పాత బంగారు ఇప్పుడు చాలా విలువైనది

100% మార్పిడి విలువ పొందండి*
పాత బంగారుపై

తనిష్క్ ఆభరణాలను, వజ్రాల ఆభరణాలకై మార్పిడి చేసుకున్నప్పుడు 1క్యారట్ అదనంగా పొందండి.

TANISHQ

20% వరకు తగ్గింపు* అన్ని వజ్రాల ఆభరణాలపై.

HDFC BANK We understand your world | Up to ₹10,000 Additional Instant Discount* on HDFC Bank Debit & Credit Cards | Offer valid from 1st Aug to 31st Aug 2019. Not valid on Gold Coins. *T&Cs apply. Tanishq reserves the right to amend the T&Cs without any prior notice.

Buy online at tanishq.co.in

Follow us on: • To know more, log on to tanishq.co.in or give a missed call on 1800 3010 5002.
*నిబంధనలు వర్తించును. ఆఫర్ 10 ఆగస్టు నుంచి 10 సెప్టెంబర్ 2019 వరకు మాత్రమే వర్తించును.
• మరిన్ని వివరాలకు tanishq.co.in/offers ని సందర్శించండి

వరంగల్ - శ్రీ ప్రకాశ్ ఆర్కేడ్, ములుగు క్రాస్ రోడ్స్. ఫోన్: 0870-2956913, 9030668844; కరీంనగర్ - సిటీ సెంటర్ మాల్, ఐ.బి. గెస్ట్ హౌస్ సర్కిల్, సి.ఐ.ఆర్.ఎన్. రోడ్. ఫోన్: 0878-2245670; ఖమ్మం - వివిసి కాంప్లెక్స్, వైరా రోడ్. ఫోన్: 8742223111. ఇంకా ఇక్కడ: హైదరాబాద్ • విశాఖపట్టణం • విజయవాడ • గుంటూర్ • నెల్లూరు • కాకినాడ • రాజమండ్రి • తిరుపతి • కర్నూల్ • ఒంగోలు • అనంతపురం. స్టోర్ ప్రదేశం సంబంధిత సమాచారం కోసం tanishq.co.in/stores దర్శించండి | సంప్రదించండి: 1800 258 2598

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00